ఈనాడు విజయనగరం

శుక్రవారం 5 జనవరి 2018 | 16 పేజీలు



గిరిజన విశ్వవిద్యాలయం

గిరిజన విశ్వవిద్యాలయం కోసం కొత్తవలస మండలం రెల్లి రెవెన్యూ గ్రామంలో 526 ఎకరాల భూమి సేకరించారు. సదరు స్థలం చుట్టూ ప్రహరీ నిర్మాణం జరుగుతోంది. 179.13 ఎకరాల్లో ఆక్రమణదారులున్నట్లుగా గుర్తించి వారికి ప్రత్యామ్నాయంగా భూమి కేటాయించారు. దాన్ని చదును చేసి పట్టాలు మంజూరు చేయాల్సి ఉంది. అది కాకుండా 146 మందికి 2.5 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాల నిమిత్తం పట్టాలు సైతం ఇచ్చారు. పార్లమెంటులో చట్టం జరిగితే తప్పా... తాత్కాలికంగానైనా తరగతులు నిర్వహించుకునే అవకాశం కనిపించడం లేదు. ముఖ్యమంత్రి కలగజేసుకుని కేంద్రంతో మాట్లాడితేనే సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

అధినేత చూపు పడాలి
అభివృద్ధి పరుగులెట్టాలి

- జిల్లాలో ముందుకు కదలని అభివృద్ధి పనులు
- ఎక్కడివక్కడే అన్న చందంగా ప్రగతి
- ముఖ్యమంత్రి దృష్టిసారిస్తేనే జిల్లా ముందడుగు

ఈనాడు, విజయనగరం

అసలే విజయనగరం వెనకబడిపోయింది. ఆపై రాష్ట్ర విభజన పుండు మీద కారం చల్లింది. ఇప్పటికైనా జిల్లా వెనకబాటు ముద్రను రూపుమాసిపోవాలని సగటు జిల్లా వాసులంతా చేతులెత్తి మొక్కుతున్నారు. ఈ నేపథ్యంలో వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అభివృద్ధి ప్రకటనలన్నీ ప్రజలందరిలో ఆశలు రేకెత్తించాయి. ప్రధానంగా విజయనగరం స్మార్ట్ సిటీ, పారిశ్రామిక పార్కు, ఎలక్ట్రానిక్స్ అండ్ సాఫ్ట్‌వేర్ పార్కులు లాంటివేమీ కార్యరూపం దాల్చలేదు. కనీసం విజయనగరం అభివృద్ధికి కొండంత మేలు చేసేవిగా చెబుతున్న భోగాపురం విమానాశ్రయం, గిరిజన విశ్వవిద్యాలయం, సంగీత-లలిత కళల అకాడమీ, ఫుడ్ పార్కు, (మిగతా 15వ పేజీలో)

ఫుడ్‌పార్కు

జిల్లాలో 44,673 ఎకరాల్లో ఏటా 4.40 లక్షల టన్నుల మామిడిని పండిస్తున్నారు. అయితే కోల్‌కతా, దిల్లీకి చెందిన వ్యాపారులు స్థానిక రైతులకు కేజీకి రూ.10 నుంచి రూ.20 ధర ఇచ్చి పంటనంతా తీసుకెళ్లిపోతున్నారు. వాస్తవానికి ఇదే మామిడిని వేడి నీటితో శుద్ధి(హీట్ వాటర్ ట్రీట్‌మెంట్), గ్రేడింగ్ చేస్తే విదేశాలకు తీసుకెళ్లడానికి అనేక దేశాలు సిద్ధంగా ఉన్నాయి. అలా అక్కడకు ఎగుమతి చేస్తున్న వ్యాపారులకు కేజీకి రూ.600 వరకూ ధర వస్తున్నట్లుగా కొందరు రాష్ట్ర అధికారులే చెబుతున్నారు. మరోవైపు జిల్లావ్యాప్తంగా 5,900 ఎకరాల్లో సాగవుతున్న బెండ, కాకర, మిర్చి, బీర, బీట్‌రూట్, క్యారెట్ లాంటి కూరగాయలన్నీ దళారుల పాలవుతున్నాయే తప్ప రైతులకు మద్దతు ధర లభించడం లేదు. జిల్లాలో శీతలీకరణ నిల్వకేంద్రాలు(కోల్డ్ స్టోరేజ్‌లు) లేకపోవడం, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిపై అవగాహన లేకపోవడం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల లేమి వెరసి అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. అందుకే అన్నదాతల మేలు కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించేలా ప్రభుత్వం ఫుడ్ పార్కు ఏర్పాటు చేస్తుందని రైతులంతా ఆశగా ఎదురుచూస్తున్నారు.



భోగాపురం విమానాశ్రయం



భోగాపురం విమానాశ్రయం కోసం 1830 ఎకరాలు, అక్కడి రహదారులకు 171 ఎకరాలు, వాణిజ్య అభివృద్ధి కోసం 473 ఎకరాలు, అవుట్‌సైడ్ అలైన్‌మెంట్‌కు 198 ఎకరాల సేకరణ చేపట్టారు. మొత్తంగా 2,726 ఎకరాలకు గాను 2,500 ఎకరాల వరకూ సేకరణ పూర్తయ్యింది. మిగిలిన భూమి విషయంలోనే కాసింత ఇబ్బందులు నెలకొన్నాయి. ఇప్పటికే 95 శాతం భూసేకరణ పూర్తయిపోయింది. కానీ బిడ్డర్ల నియామకం దగ్గర ఏదో అడ్డుపుల్ల పడినట్లుగా వార్తలొస్తున్నాయి. పైగా భోగాపురంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం నిర్మించనున్నట్లుగా ప్రకటించి ఇప్పటికే రెండున్నరేళ్లు దాటిపోయింది. నేటికీ శంకుస్థాపన కార్యక్రమమే జరగలేదు. విమానాశ్రయం నిర్మాణం ఎంత త్వరగా పూర్తవుతుందోనని ప్రజలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



- నేడు ముఖ్యమంత్రి రాక
- పూర్తయిన ఏర్పాట్లు
- భారీ జన సమీకరణకు నేతల సన్నాహాలు

రెండున్నర గంటలు జిల్లాలో..

బొబ్బిలి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు గురువారం సాయంత్రానికి తుది దశకు చేరాయి. మంత్రులు గంటా శ్రీనివాసరావు, సుజయ్‌కృష్ణరంగారావులు దగ్గరుండి వీటిని పర్యవేక్షించారు. కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎస్పీ పాలరాజుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు సాగుతున్నాయి. పారిశ్రామికవాడలో హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు. దీనికి అప్రోచ్ రోడ్డును కూడా పూర్తిచేశారు. చుట్టూ ఉన్న పనికిరాని మొక్కలు తొలగించారు. మంత్రులు సాయంత్రం హెలిప్యాడ్ ప్రదేశాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. రాజా కళాశాల మైదానంలో బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తిచేశారు. సుమారు 30 వేల మంది సరిపడా పందిళ్లు వేశారు. 25 వేల మందిని తీసుకురావాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ 30 వేల మంది వస్తారని అంచనా వేస్తున్నారు. వివిధ విభాగాలకు చెందిన అధికారులు స్టాల్స్‌ను కూడా (మిగతా 15వ పేజీలో)

పర్యటన ఇలా..

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం బొబ్బిలిలో జరిగే జన్మభూమి-మాఊరు గ్రామసభలో పాల్గొంటారు. బొబ్బిలిలో నిర్మించనున్న మినీ స్టేడియానికి శంకుస్థాపన చేస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలను, సంక్రాంతి సంబరాలను తిలకిస్తారు.

- ◆ సీఎం మధ్యాహ్నం 1.50 నిమిషాలకు గ్రోత్‌సెంటర్‌లోని హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు.
- ◆ 2 గంటలకు ఆర్ఎస్ఆర్కే మైదానానికి వస్తారు.
- ◆ 2 నుంచి సాయంత్రం 4.30 వరకు జన్మభూమి సభలో పాల్గొంటారు.
- ◆ 4.30 నిమిషాలకు సభ నుంచి బయల్దేరి 4.45కు హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు.
- ◆ అక్కడ నుంచి విశాఖపట్నం పయనమవుతారు.



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

అధికారులతో సమీక్ష

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం బొబ్బిలిలో నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి హాజరవుతున్నందున అందుకు సంబంధించిన ఏర్పాట్లపై కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధికార మిత్రలు మహిళా సంఘాల బలోపేతం, ఆర్థిక పరిపుష్టిపై మాట్లాడాలని సూచించారు. అందుకు ఏవిధంగా చెప్పాలో సమావేశంలో (మిగతా 15వ పేజీలో)



సొమ్ములే సొమ్ములు...!!

- పురపాలికలకు అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణతో డబ్బులు
- జిల్లాలో ఐదింటి ద్వారా రూ.12.83 కోట్ల ఆదాయం
- జిల్లా కేంద్రం విజయనగరం పురపాలక సంఘానిదే సింహభాగం
- మరో మూడు నెలల గడువు పెంపుతో పూర్తిస్థాయి పరిష్కారంపై ఆశలు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, నెల్లిమర్ల నగర పంచాయతీలో బీపీఎస్(బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం) ద్వారా అపరాధ రుసుం కింద గతేడాది డిసెంబరు 31 వరకు రూ.12.83 కోట్లు ఆదాయం లభించింది. ఇందులో సింహభాగం జిల్లా కేంద్రం విజయనగరం పురపాలక సంఘానిదే. ఇక్కడ (మిగతా 15వ పేజీలో)



వడ్డీ వెతలు ఉండవిక

విజయనగరం మయూరికూడలి న్యూస్‌టుడే

మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ ఆసరాగా నిలుస్తోంది. ప్రభుత్వం కల్పిస్తున్న ఉన్నతి, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ పథకాల రుణసాయం ద్వారా రాయితీలను సద్వినియోగం చేసుకుంటున్నారు. రుణాలను వారంతా సకాలంలో చెల్లించడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డీని వారి ఖాతాలకు జమ చేయడం జరుగుతోంది. ప్రభుత్వం అందజేస్తున్న ఆయా రుణాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుని నెలనెలా చెల్లించడం వల్ల రికవరీలో రాష్ట్రంలో మొదటి స్థానంలో జిల్లా ఉంది.

- పథకాలను సద్వినియోగం చేసుకుంటున్న స్వయం సహాయక సంఘాలు
- బయట అధిక వడ్డీల నుంచి ఉపశమనం
- 2014-17 మార్చి వరకు రూ.70.10 కోట్ల వడ్డీ నిధుల విడుదల
- జిల్లాలో 32 వేల సంఘాలకు లబ్ధి

జిల్లాలో మొత్తం 39,550 సంఘాలు ఉన్నాయి. వీటిలో 4.90 లక్షల మహిళలు సభ్యులుగా ఉన్నారు. సంఘాలలో ప్రతి ఏటా 90 శాతం మంది బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి పథకాల్లో రుణాలను పొందుతున్నారు. 2014 నుంచి ఇప్పటివరకు బ్యాంకు లింకేజీల రూపంలో 32 వేల సంఘాలు రూ.70.10 కోట్లు వడ్డీ రూపేణా సాయం పొందాయి. వెనుకబడిన జిల్లా కావడంతో కేంద్ర ప్రభుత్వం, ఎన్ఆర్ఎల్ఎం (జాతీయ గ్రామీణ జీవనోపాధి సంస్థ) ద్వారా జిల్లాలో మూడు లక్షలు రుణాల లోపు తీసుకున్న సంఘాలకు ఏడు శాతం వడ్డీ ఇస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం 5.5 శాతం చెల్లిస్తుంది. ఇలా రూ.5 లక్షల రుణం వరకు వర్తింపజేస్తారు. అయిదు లక్షలకు పైగా తీసుకున్న వారు అదనపు మొత్తానికి రుణాలను చెల్లించుకోవాలి. జిల్లాలో ఇలాంటి సంఘాలు 7800 వరకు ఉన్నాయి. సంఘం తీసుకున్నవి సక్రమంగా చెల్లిస్తే అదనంగా మరో 3 శాతం వడ్డీని కూడా కేంద్ర ప్రభుత్వం అందజేస్తోంది. పెద్ద మొత్తంలో తీసుకున్న వారు ప్రయోజనం పొందేందుకు అవకాశం కలుగుతోంది.

గిరిజనులకు 'ఉన్నత'ం: ఉన్నతి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ స్వయం సంఘాల మహిళా సభ్యులు వడ్డీ లేని రుణాలు పొందవచ్చు. ఈ ఏడాదిలో 290 మందికి రెండు కోట్లు రుణ సాయంగా అందజేశారు. 20 వేల నుంచి లక్ష వరకు రుణాలను ప్రభుత్వం మంజూరు చేస్తోంది. రుణం మాత్రమే ప్రతి నెలా ఆయా ఖాతాలకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ రుణాలు గిరిజన మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేసుకోవడానికి ఎంతోగానో ఉపయోగపడుతున్నాయి. స్త్రీనిధి మహిళలకు ఆర్థికంగా ఉపయోగపడుతోంది. ఎటువంటి హామీ పత్రం లేకుండా రుణాలను 24 గంటల్లోనే మంజూరు చేస్తున్నారు. ఈ ఏడాదిలో 22,167 రూ.44.16 కోట్లు మంజూరు చేశారు. మహిళలు సొంతంగా వ్యాపారాలు చేయడానికి వ్యాపారస్తులు వద్ద, బ్యాంకులలో వస్తువులు తాకట్టు పెట్టి అధిక వడ్డీలకు రుణాలు తీసుకొని ఇబ్బందుల బారిన పడకుండా దోహద పడుతోంది. రుణాలు గతంలో వీవో ఖాతాలో జమ చేయడం జరిగేది. ప్రస్తుతం ఆయా సంఘ ఖాతా నుంచి సభ్యులు రుణం లేదా పొదుపు ఖాతాకు ప్రధాన కార్యాలయం నుంచి జమ చేయడం జరుగుతోంది.



బ్యాంకు లింకేజీ (కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించిన వడ్డీ వివరాలు ఇలా ఉన్నాయి.)

వివరాలు	2014–15	2015–16	2016–17	2017–18 (డిసెంబరునెలకు)
సంఘాలు సంఖ్య	8397	16579	17,441	16,500
రుణాలు (కోట్లు)	219	406	586	400
రికవరి శాతం	100	98.50	98.00	99.80
వడ్డి వచ్చినది (కోట్లు)	18	25	27.10	రావాల్సి ఉంది

స్త్రీనిధి పథకం(12.5 శాతం వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థతో) ఆయా సంఘ ఖాతాలో (వీయల్ఏ)పేరుతో ఏడాది మూడు సార్లు ప్రధాన కార్యాలయంలో నుంచి జమ చేయడం జరుగుతుంది.

సంఘాలు సంఖ్య	1,427	3,254	10,579	22,167
రుణాలు(కోట్లు)	11.21	30.87	74.40	44.16
రికవరి శాతం	98	99	100	96

ఉన్నతి పథకంలో లబ్ధిపొందిన వివరాలు, రికవరీ ఇలా ఉంది

సభ్యులు సంఖ్య	720	196	1277	813
రుణాలు	2.19 కోట్ల	63.43లక్షలు	3.49 కోట్లు	2.43కోట్లు
రికవరి శాతం	78	80	82	82

వడ్డీ లేని రుణాల మేలు: స్వయం సహాయక మహిళా సభ్యులు తీసుకున్న బ్యాంకు లింకేజీ రుణాలకు 2014 నుంచి 2017 మార్చి నాటికి 75.29 కోట్లు వడ్డీ వచ్చింది. 2016-17 సంబంధించిన రూ.13 కోట్లను ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసినట్లు ఉన్నతాధికారులను నుంచి ఉత్తర్వులు వచ్చాయి. త్వరలో ఆయా ఖాతాలకు జమ చేస్తారు. రుణాలను ఉపయోగించుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవడానికి ఆర్థికంగా ఉపయోగపడతాయి.

కె.సుబ్బారావు, డీఆర్‌డీఏ పథక సంచాలకులు.





సక్రమంగా చెల్లించాం: మాది ఝాన్సీ భాయి స్వయం సహాయక సంఘం మేము బృందంగా ఏర్పడి నేటికి 7 సంవత్సరాలు అవుతోంది. మేము బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను 12.5 శాతం వడ్డీకి పొందాం. ఈ ఏడాదిలో సంఘం తరపున మొత్తం రూ.7.50 లక్షలు రుణం తీసుకున్నాం. ప్రతి నెల రుణం ఆయా బ్యాంకు ఖాతాకు 12వ తేదీలోపు చెల్లిస్తున్నాం. గతంలో తీసుకున్న రుణాలకు వడ్డీ పొదుపు ఖాతాలో జమచేయడం జరుగుతోంది. ఈ ఏడాదిలో రావాల్సి ఉంది.

– ఎస్.రామలక్ష్మి, ఝాన్సీ భాయి స్వయం సహాయక సంఘం, గరివిడి



వడ్డీ భారం లేదు: బయట నుంచి వేలాది రూపాయల్ని అప్పులు తీసుకుని వడ్డీ చెల్లించ లేక నానా అవస్థలు పడ్డాను. బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 60,000 తీసుకుని ఫ్యాన్సీ దుకాణం పెట్టుకున్నాను. వ్యాపారంలో వచ్చిన డబ్బులతో ప్రతి నెలా క్రమం తప్పకుండా బ్యాంకుకు అసలు వడ్డీ చెల్లిస్తున్నాం. వడ్డీ సంఘం ఖాతాలో జమ అవ్వడం ద్వారా మేము తీసుకున్న రుణంలో కొంత తగ్గుతోంది.

ఎ.సారున్, మదర్ థెరెసా సేవా సంఘం, చీపురుపల్లి



పచ్చళ్ల వ్యాపారం: స్త్రీనిధి నుంచి రూ. 1,00,000లు రుణం పొందాను. ఈ రుణంతో పచ్చళ్ల వ్యాపారం చేస్తున్నాను. ప్రతి నెల సక్రమంగా చెల్లించాను. రాష్ట్ర ప్రభుత్వం మా సంఘ పొదుపు ఖాతాలో వడ్డీని జమ చేసింది. ప్రభుత్వం ఇటువంటి రుణాలు అందజేసి అధిక వడ్డీల నుంచి విముక్తి కల్గించింది.

టి.బంగారమ్మ, మరియమ్మ సంఘం, రెల్లివలస, పూసపాటిరేగ మండలం,



ఆటో కొనుగోలు: ప్రగతి స్వయం సహాయక సంఘం బృందంగా ఏర్పడి ఉన్నతి పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ రుణాలను తీసుకున్నాం. రుణాల్లో సక్రమంగా ప్రతి నెలా అసలు మాత్రమే చెల్లిస్తున్నాం. ఉన్నతి రుణాలను ఉపయోగించుకుని ఆటోను కొనుగోలు చేశాం. దీని ద్వారా వచ్చిన నగదు నుంచి ప్రతి నెల ఆయా బ్యాంకు ఖాతాలో చెల్లించడం జరుగుతుంది.

– కండిపిల్లి రత్నం, బర్మాకాలనీ, ఎస్.కోట

స్త్రీనిధి రుణాలను ప్రభుత్వమే భర్తీ చేస్తుంది



లబ్ధిదారులు తీసుకున్న రుణాలతో పాటు వడ్డీని ప్రతి నెలా సక్రమంగా చెల్లిస్తే ఏడాదిలో మూడు నుంచి నాలుగు సార్లు వడ్డీ 12.5 శాతం తిరిగి ఆయా పొదుపు ఖాతాలకు ప్రధాన కార్యాలయం నుంచి జమ చేస్తారు. రుణం చెల్లిస్తున్న సంఘాలకు ఆయా రుణం ఖాతాలో, అప్పు మొత్తం చెల్లించిన సంఘాలకు ఆయా పొదుపు ఖాతాలకు వడ్డీని బదలాయించడం జరుగుతుంది. 2016 మార్చి వరకు జిల్లాలో 98 శాతం వడ్డీలు ఆయా ఖాతాలకు జమ చేశాం.

వి.సత్యనారాయణ, స్త్రీనిధి ఏజీఎం, విజయనగరం.

యువ నాయకత్వంతో పార్టీకి పూర్వ వైభవం

విజయనగరం మయూరికూడలి న్యూస్‌టుడే: యువ నాయకత్వంతో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తీసుకొస్తామని ఆ పార్టీ యువజన విభాగం జాతీయ కార్యదర్శి వి.వరప్రసాద్ తెలిపారు. గురువారం డీసీసీ కార్యాలయంలో యువజన విభాగం సంస్థాగత ఎన్నికలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ నాయకత్వంతో యువత ఉద్యోగ, ఉపాధి కల్పనలపై పెద్దఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. యువజన విభాగ సభ్యత్వ నమోదు పత్రాలను విడుదల చేశారు. అర్హతలు కలిగిన యువత సభ్యులుగా నమోదు చేసుకోవాలన్నారు. డీసీసీ అధ్యక్షులు యడ్ల ఆదిరాజు మాట్లాడుతూ యువత ఆశయాలకు అనుగుణంగా పార్టీ పోరాటం చేస్తుందన్నారు. జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సుంకరి సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంగ భానుమూర్తి, నాయకులు రామారావు, విజయ్ చంద్రని తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో నమోదు పత్రాలను చూపుతున్న పార్టీ నాయకులు

11న రైతు రుణమాఫీపై ఫిర్యాదుల స్వీకరణ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: రైతు రుణమాఫీపై ఫిర్యాదులను ఈ నెల 11న విజయనగరం వ్యవసాయశాఖ కార్యాలయంలో ఓఎస్‌డీకి సంబంధిత రైతులు అందజేయాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ కోరారు. గన్నవరం రైతు సాధికార సంస్థ నుంచి ఎస్.సంజీవుడును జిల్లాకు ఓఎస్‌డీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని గురువారం తెలిపారు. ఆ రోజున ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆయన అందుబాటులో ఉంటారని చెప్పారు. జిల్లాలోని రైతులు రుణమాఫీకి సంబంధించిన ఫిర్యాదులను, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు పుస్తకం తదితర ఆధారాలతో ఓఎస్‌డీకి అందజేయాలని సూచించారు.

'గత జన్మభూమిలో ఇచ్చిన హామీల మాటేమిటి'

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత జన్మభూమిలో జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బొబ్బిలిలో మరో గ్రామసభకు విచ్చేయడం ప్రజలకు మోసం చేయడమేనని వైకాపా రాజకీయ వ్యవహారాల జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నాలుగేళ్ల పాలనలో జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటనేది సభలో ప్రజలకు వివరించాలన్నారు. గతంలో గుర్లలో జరిగిన జన్మభూమిలో 30 పడకల ఆసుపత్రి, జూనియర్ కళాశాలను డిగ్రీ కళాశాలగా మార్చుతానని ప్రకటించిన హామీలు ఇప్పటికీ అమలు జరగలేదన్నారు. సమావేశంలో డీసీసీబీ వైస్ ఛైర్మన్ చనమల వెంకటరమణ, డైరెక్టర్లు అంబళ్ల శ్రీరాములు నాయుడు, జిల్లా నాయకులు పిల్లా విజయకుమార్, అవనాపు విక్రమ్, బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ పోల అజయ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం, రీజనల్ స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎన్ఎంయూ రీజనల్ కార్యదర్శి బి.ఎస్.రాములు ఆరోపించారు. ఇందుకు నిరసనంగా గురువారం విజయనగరం డిపో ఎదుట రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఓటీ డ్యూటీలు తగ్గించి చట్ట ప్రకారం 8 గంటల డ్యూటీ వేయాలన్నారు. రెండు గంటల ఓటీపైబడిన షెడ్యూల్స్‌ను రద్దు చేయాలని, అన్ని డిపోలలో కొత్త టీం మిషన్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. మహిళా కండక్టర్లకు ప్రత్యేక డ్యూటీ చార్టులు వేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికునికి నెలకు మూడు రోజులు సెలవు మంజూరు చేయాలన్నారు. ఈ నెల 9న చలో ఆర్ఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు, అప్పుడే సమ్మె నోటీసు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రీజనల్ ఉపాధ్యక్షులు పి.ఎస్.రాజు, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ టి.బాలకృష్ణ, ప్రాంతీయ కోశాధికారి బి.ఎస్.రావు, డిపో కార్యదర్శి ఈశ్వర్రావు, డిపో అధ్యక్షులు డి.ఎన్.రాజు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న ఎన్ఎంయూ రీజనల్, డిపో కమిటీ నాయకులు, సంస్థ కార్మికులు

'మోసం చేస్తున్న గుర్తింపు యూనియన్లు'

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఆర్టీసీ గుర్తింపు యూనియన్లఅని చెప్పుకుంటున్న ఈయూ, ఎన్ఎంయూ నాయకులు, అధికారుల మధ్య సమన్వయం లేక సొంత నిర్ణయాలతో సమ్మె నోటీసులు ఇవ్వడం, తిరిగి వెనక్కి తీసుకోవడం పరిపాటిగా మారిందని, ఇది కార్మికులను మోసగించడమేనని కార్మిక పరిషత్తు నెక్ రీజియన్ కార్యదర్శి సీహెచ్.దుర్గారాజు విమర్శించారు. గురువారం విజయనగరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారులను భయపెడితే, బెదిరిస్తే సమస్యలు పరిష్కారం కావని, కార్మిక సమస్యల విషయంలో వాస్తవికతను యాజమాన్యానికి తెలియజేసి చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. కార్మికులకు తాము అండగా ఉంటామని చెప్పారు.

ఆనాటి భవనాలే ఈనాటికీ...

- సొంతవిలేక రిజిస్ట్రేషన్‌శాఖ సిబ్బందికి తిప్పలు
- బ్రిటిష్ కాలం నాటి నిర్మాణాల్లోనే కార్యాలయాలు



జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ ఏటేటా రూ.కోట్లలో ఆదాయం తీసుకొస్తున్నా, వాటికి సొంత గూడు కరవైంది. బ్రిటీష్ కాలం నాడు కట్టిన కార్యాలయాలే ఇప్పుడు వాటికి సొంత భవనాలుగా ఉన్నాయి. ఆ తర్వాత నుంచి జిల్లాలో ఎక్కడా కూడా సొంత భవనాల నిర్మాణానికి నోచుకోలేదు. జిల్లా వ్యాప్తంగా 13 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో ఏడింటికి సొంత భవనాలు లేక అద్దె గృహాల్లో నడుస్తుడటం గమనార్హం. – విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే

భవన యజమానులు ఖాళీ చేయాలని చెప్పినప్పుడల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్ని మార్చాల్సి వస్తోంది. ప్రస్తుతం పశ్చిమ కార్యాలయం కలెక్టరేట్ వద్ద ఒక ప్రైవేటు భవనంలో నిర్వహిస్తున్నారు. అక్కడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఆనుకొని పక్కనే ప్రైవేటు డాక్యుమెంట్ తయారీ కార్యాలయం నిర్మిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఆ విధంగా కార్యాలయం ఏర్పాటు చేస్తే పశ్చిమ కార్యాలయానికి ఇబ్బంది కరమైన పరిస్థితి వచ్చే ప్రమాదం ఉందని సిబ్బంది నుంచే వినిపిస్తోంది. ఇక్కడికి నాలుగు నెలల కిందటే మారారు. అక్కడ డాక్యుమెంట్ సెంటర్‌నకు అద్దెకు ఇస్తే ఇక్కడ ఉండే కార్యాలయాన్ని మార్పు చేస్తామని ఉన్నతాధికారులు చెబుతున్నారు. గతంలో కూడా ఓబీ కార్యాలయం మార్పు చేసినప్పుడు ఇదే సమస్య ఎదురైంది. పాత తహసిల్దారు కార్యాలయం వద్ద ఓబీ నిర్వహించేటప్పుడు వందేళ్ల దాటిన భవనం కావడంతో వర్షానికి కారిపోవడం జరిగేది. కంప్యూటర్ పరికరాలు కూడా పాడవ్వడం... ఎప్పుడు కూలుతుందోనన్న ఆందోళనతో ఉద్యోగులు విధులను నిర్వహించాల్సి వచ్చేది. అప్పట్లో ఈ పరిస్థితుల వల్ల కార్యాలయాన్ని వినాయకనగర్‌నకు మార్పు చేశారు. అక్కడ రెండో అంతస్తులో భవనం మార్పు చేయడం పార్కింగ్ స్థలం లేక పోవడంతో ఉద్యోగుల, క్రయ, విక్రయదారులు ఇబ్బందులు పడ్డారు. స్థానికులు ఈ కార్యాలయం ఇక్కడ ఉండటం వల్ల సమస్యలు వస్తున్నాయని కలెక్టర్ ఫిర్యాదుల విభాగానికి సైతం ఫిర్యాదు చేసే వరకు సమస్య వెళ్లింది. దీంతో అప్పట్లో ఆరు నెలల వ్యవధిలోపే దాసన్నపేట విద్యుత్ యూనియన్ భవనానికి మార్పు చేశారు. అక్కడ కూడా ప్రధాన దారి వెంబడి ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. ఈ విధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అధికారులు, సిబ్బందితో పాటు క్రయ, విక్రయదారులకు అవస్థలు తప్పడం లేదు. సొంత భవనాలు లేకే ఈ సమస్యలు వస్తున్నాయి. అద్దె భవనాలకు రూ. వేలల్లోనే అద్దెలు చెల్లించాల్సి వస్తోంది. ఎస్ఎఫ్‌టీకి పట్టణాల్లో రూ. 8, పంచాయతీల్లో రూ. 5.30 అద్దె కింద చెల్లిస్తున్నారు. ఈ కార్యాలయాలకు సొంత భవనాలు లేవు. 2017-18 ఏడాదికి జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ లక్ష్యం చూస్తే రూ. 203 కోట్లు ఇచ్చారు. ఇంత వరకు రూ. 140 కోట్లు వసూళ్లు జరిగింది. ఇలా రూ. కోట్లలో ఆదాయం వస్తున్నా, సొంత భవనాలకు నోచుకోవడం లేదు. జిల్లాలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించిన డీఐజీ కార్యాలయానికి, ఓబీ కార్యాలయం, పశ్చిమ కార్యాలయం, భోగాపురం, కొత్తవలస, నెల్లిమర్ల, కురుపాం, తెర్లాం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు సొంతభవనాలు లేవు.



పశ్చిమ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్వహణ

గతంలో నిధులొచ్చి వెనక్కి..: జిల్లా కేంద్రంలో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, డీఐజీ కార్యాలయం, ఓబీ, పశ్చిమ కార్యాలయాల నిర్మాణానికి గత ప్రభుత్వం హయాంలో రూ. 75లక్షల నిధులు వచ్చాయి. అయితే అప్పట్లో ఈ కార్యాలయాల నిర్మాణానికి ఎండీఓ కార్యాలయం వద్ద ఇచ్చిన స్థలం విషయంలో వివాదం తలెత్తింది. దీంతో అప్పట్లో అక్కడ ఇచ్చిన స్థలం తహసీల్దార్ కార్యాలయం వెనక్కి తీసుకుంది. దీంతో వచ్చిన నిధులు కూడా వెనక్కి మళ్లాయి. అప్పటి నుంచి వీటికి సొంత భవనాలు లేని పరిస్థితి ఎదురైంది.

ఇప్పుడు స్థలం కేటాయించారు..: జిల్లా కేంద్రంలో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, డీఐజీ కార్యాలయం, ఓబీ, పశ్చిమ కార్యాలయాలకు స్థలం కేటాయించారు. ఈ విధంగా వాటికి పాత తహసిల్దార్ కార్యాలయం, పాత ఓబీ కార్యాలయం నిర్వహించిన చోట శిథిలావస్థలకు చేరిన భవనం వద్దనే కేటాయించారు. ఈ విధంగా టౌన్ సర్వే నెం. 167/1, సంతపేట సౌత్ వార్డులో 15 సెంట్లు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి, ఓబీ, పశ్చిమ కార్యాలయాలకు 11 సెంట్లు చొప్పున, డిఐజీ కార్యాలయానికి 12 సెంట్లు చొప్పున ఇచ్చారు. అయితే ప్రభుత్వం నుంచి వాటి నిర్మాణానికి ఎటువంటి నిధులు మంజూరు కాలేదు.

స్థలం కేటాయించారు..: జిల్లా కేంద్రం విజయనగరం పట్టణంలో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, డీఐజీ, ఓబీ, పశ్చిమ కార్యాలయాలకు స్థల కేటాయింపు జరిగింది. ప్రభుత్వం నుంచి భవన నిర్మాణాలకు గ్రాంటు రాలేదు.

- ఎం.శ్రీనివాసమూర్తి, జిల్లా రిజిస్ట్రార్





ప్రారంభవేదికపై మాట్లాడుతున్న పీవో లక్ష్మీశ

అద్భుత అవకాశం అందిపుచ్చుకుందాం

ఐటీడీఏ పీవో లక్ష్మీశ

పార్వతీపురం, న్యూస్‌టుడే: ఏకలవ్య పాఠశాలలు అద్భుత విద్యావకాశాలను గిరిజనుల ముందుకు తీసుకొస్తున్నాయని, వీటిని అందిపుచ్చుకొని వెలుగుదారిలో నడవాలని ఐటీడీఏ పీవో లక్ష్మీశ గిరిజన విద్యార్థులకు ఉద్బోధించారు. గురువారం పార్వతీపురం పట్టణంలోని బెలగాంలో ఉన్న గురుకుల పాఠశాలల సముదాయంలో కురుపాంలో ఏర్పాటు చేయాల్సిన ఏకలవ్య పాఠశాలను ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు, పార్వతీపురం ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులుతో కలిసి పీవో ప్రారంభించారు. ఈసందర్భంగా పీవో మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలో మూడు ఏకలవ్య పాఠశాలలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈపాఠశాలలు ద్వారా అత్యుత్తమ విద్యాప్రమాణాలు అందించేందు అవకాశం ఉందన్నారు. వీటిని అందిపుచ్చుకోవడంలోనే అసలైన అభివృద్ధి ఉందని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనులకు మెరుగైన, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషిచేస్తోందన్నారు. అందులో భాగంగానే ఇప్పుడు వీటిని ప్రారంభిస్తున్నామన్నారు. పార్వతీపురం ఎమ్మెల్యే చిరంజీవులు మాట్లాడుతూ గొప్పగొప్ప అవకాశాలను ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు కల్పిస్తుందని, ఇందుకు నిదర్శనంగా ఏకలవ్య పాఠశాలలను చెప్పుకోవచ్చునన్నారు. ఒక్క పార్వతీపురం ఐటీడీఏలోనే మూడు పాఠశాలలు ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దొగ్గ మోహనరావు, జి.వి.నాయుడు, గురుకులం ఓఎస్డీ భరత్‌కుమార్, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు. వసతులను ప్రజాప్రతినిధులు పరిశీలించారు.

సంచుల కట్ట పడి కళాసీ మృతి



మృతుడు వేణు

సీతానగరం/పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: సీతానగరం మండలం మరిపివలస పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గన్నీ సంచుల కట్ట పడి కళాసీ మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు అందించిన వివరాల ప్రకారం. . ధాన్యం కొనుగోలు కేంద్రానికి లారీలో గన్నీ సంచులు బుధవారం సాయంత్రం చేరుకున్నాయి. లారీ నుంచి కేంద్రం వద్ద దించుతుండగా కళాసీగా పనిచేస్తున్న కలమటి వేణు(44)పై కట్ట పడింది. తోటి కళాసీలు పార్వతీపురం ఆసుపత్రికి తరలించారు. శరీరంపై పడటంతో అస్వస్థతకు గురైనట్లు గుర్తించి వైద్య సేవలు అందించి రాత్రి ఇంటికి పంపించివేశారు. అర్ధరాత్రి మళ్లీ అస్వస్థతకు గురికావడంతో పార్వతీపురం ప్రాంతీయ ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. వైద్యులు క్షతగాత్రుడిని పరిశీలించగా తలకు తీవ్రమైన గాయమైంది. మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం తరలించాలని వైద్యులు సూచించడంతో ప్రత్యేక వాహనంలో తరలించేందుకు సిద్ధమవుతుండగా ఆసుపత్రి వద్దనే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సీతానగరం ఎస్ఐ సాయి కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయుడి సస్పెన్షన్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: గుర్ల మండలం పాలవలస జెడ్పీ పాఠశాల భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడు ఎన్.ఎ.నర్సింహాంను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. పాఠశాలలో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని జన్మభూమి మా ఊరు గ్రామసభలో స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు చర్యలు తీసుకున్నట్లు డీఈఓ జి.నాగమణి వెల్లడించారు.

గాయపడిన యువకుడు మృతి



ఈశ్వరరావు(పాత చిత్రం)

దత్తిరాజేరు/ గజపతినగరం న్యూస్‌టుడే: మండలంలోని వింధ్యవాసి సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గెద్ద ఈశ్వరరావు(25) విజయనగరంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందినట్లు పెదమానాపురం ఎస్.ఐ. కె.నాయుడు తెలిపారు. ఈశ్వరరావు స్వస్థలం గజపతినగరం మండలం మరుపల్లి గ్రామం. తన తల్లి సరస్వతిని తాతగారి స్వగ్రామమైన గరివిడి మండలం వెదుళ్లవలసలో దింపి తిరిగి స్వగ్రామం వస్తుండగా వింధ్యవాసి వద్ద జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లినా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. ఇతని తండ్రి ప్రభాకరరావు పదేళ్ల క్రితమే మరణించారు. ఈశ్వరరావు బీటెక్ వరకు చదువుకున్నాడు. కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైనా చేరలేదు. ప్రస్తుతం ఎస్.ఐ. ఉద్యోగంతో పాటు మరికొన్ని పోటీ పరీక్షలకు సాధన చేస్తున్నాడు. అందివచ్చిన కొడుకు అనంత లోకాలకు వెళ్లిపోవడంతో ఆ కుటుంబ సభ్యుల రోదన వర్ణణాతీతంగా ఉంది. ఇదే ప్రమాదంలో వంగర గ్రామానికి చెందిన వ్యక్తి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎస్.ఐ. కేసు నమోదు చేశారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 95; డ్రెస్‌డ్: 160; స్కిన్‌లెస్: 170, వెన్‌కాబ్: లైవ్: 109; డ్రెస్‌డ్: 158; స్కిన్‌లెస్:180, సుగుణ: లైవ్ 108; డ్రెస్‌డ్: 157; స్కిన్‌లెస్: 184.

రేషన్ డీలరుపై కేసు నమోదు

కొట్యాడ(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: లక్కవరపుకోట మండలంలోని కొట్యాడ-1 రేషన్ డిపోలో శ్రీకాకుళం విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. డిపోలో 158 కిలోల బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించి డీలరు తాతబాబుపై కేసు నమోదు చేసినట్లు తహసీల్దారు జె.రాములమ్మ తెలిపారు. ఆమె అందించిన వివరాల ప్రకారం గ్రామస్థుల నుంచి వెళ్లిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారని తెలిపారు. నిల్వలు స్వాధీనం చేసుకుని గ్రామంలో ఉన్న రెండో డిపోకి అప్పగించినట్లు తెలిపారు. లబ్ధిదారులు సరకులను రెండో డిపో నుంచి పొందవచ్చని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం తదుపరి చర్యలు ఉంటాయన్నారు.

'పది'లమైన ఫలితాలే లక్ష్యంగా..

- కేజీబీవీల్లో ప్రణాళికాయుతంగా సంసిద్ధత

గుర్ల, న్యూస్‌టుడే: జిల్లాలో కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఉత్తీర్ణత కోసం అధికారులు ప్రణాళికలు రచించారు. పదిలమైన ఫలితాల సాధనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. జిల్లాలో ఉన్న 33 కేజీబీవీల్లో 1200 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. వీరికి ప్రతీ రోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టరు నుంచి వచ్చిన, సర్వశిక్షాభియాన్ అధికారులు సమకూర్చిన మెటీరియల్‌తో బోధిస్తున్నారు. ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తున్నారు. సామర్థ్యాల ఆధారంగా వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఇలా విద్యార్థులందరిని పరీక్షలకు సిద్ధం చేసి శతశాతం ఉత్తీర్ణత సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కేజీబీవీల్లో మధ్యలో చదువుమానేసి తిరిగి ఇక్కడ చేరిన బాలికలే ఎక్కువ మంది ఉంటారు. వీరికి ఆంగ్లంపై కూడా పట్టు తక్కువగా ఉంటుంది. ఇందుకోసం ఉపాధ్యాయులకు ముందుగా ఆంగ్లబోధనపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. తదుపరి విద్యార్థులతో ప్రతీ రోజు పునరుశ్చరణ చేయిస్తున్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని ఎస్ఎస్ఏ పీవో లక్ష్మణరావు తెలిపారు. ఇప్పటికే మెటీరియల్ ఇచ్చామని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన చెప్పారు.



గుర్ల కేజీబీవీలో చదువుతున్న పదో తరగతి విద్యార్థినులు

శృంగవరపుకోట

‘దళితులపై దాడులు తగదు’

వేపాడ, న్యూస్‌టుడే: దేశంలో దళితులపై దాడులు ఆగడంలేదని ఎ.పి.దళిత కూలీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడి అచ్చారావు ఆరోపించారు. గురువారం ఆయన పలువురు దళిత సంఘాల నేతలతో కలిసి వేపాడలో విలేఖరులతో మాట్లాడారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం దళితులను చిన్నచూపు చూస్తోందన్నారు. ఇటీవల మహారాష్ట్రలో జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో దేబారికి కిరణ్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు

పాడిరైతులకు నగదు పంపిణీ

సీతంపేట(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: ఎస్.కోట శివారు సీతంపేట పాలఉత్పత్తిదారుల సంస్థ వద్ద పాడిరైతులకు గురువారం పండగ నగదు బదిలీ కార్యక్రమం నిర్వహించారు. కేంద్రానికి పాలు పోసే 226 మంది రైతులకు రూ.4,85,165లు పాలకేంద్రం అధ్యక్షులు వేమలి సన్యాసప్పుడు, డెయిరీ పర్యవేక్షకులు ఎం.కృష్ణ, వేతన కార్యదర్శి బి.సింహాద్రినాయుడు అందజేశారు.

బాధ్యత గుర్తు చేయడానికే జన్మభూమి: ఎమ్మెల్యే



దాసుళ్లపాలెంలో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే లలితకుమారి తదితరులు

దాసుళ్లపాలెం(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతతో పనిచేయడానికే జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. గురువారం దాసుళ్లపాలెంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. అనంతరం దాసుళ్లపాలెంలో కొత్తగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బి.సత్యన్నారాయణ, నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త కేబీఏ.రామ్‌ప్రసాద్, ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, సర్పంచి గోవిందమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కృష్ణాపురం, చామలాపల్లి(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ జన్మభూమి కార్యక్రమం ప్రత్యేకాధికారి వీఎస్.భార్గవ్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని కృష్ణాపురం, చామలాపల్లి గ్రామసభల్లో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతస్థాయిలో ప్రచారం కావాలన్నారు. తహసీల్దారు ఎం.అరుణకుమారి, ఎంపీడీవో జె.మన్మధరావు, ఎంపీటీసీ సభ్యులు రాయవరపు చంద్రశేఖర్, సర్పంచులు కొండమ్మ, అమ్మణ్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మల్లివీడు(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరు ద్వారా వచ్చిన వినతులకు ప్రాధాన్యం ఉంటుందని, గ్రామీణ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని మండల ప్రత్యేక అధికారి బి.సత్యన్నారాయణ అన్నారు. మల్లివీడులో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందించడానికి మరింత ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా టీవీలో వస్తున్న ముఖ్యమంత్రి సందేశాన్ని గ్రామసభలో అందరికీ దృశ్యరూపంలో చూపుతూ వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీవీ.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాపురం సమావేశంలో మాట్లాడుతున్న జన్మభూమి నోడల్ ప్రత్యేకాధికారి భార్గవ్



మల్లివీడు సభలో ముఖ్యమంత్రి సందేశాన్ని దృశ్యరూపంలో చూపించి ప్రజలకు వినిపిస్తున్న అధికార బృందం

అట్టాడ, కుమరాం(జామి), న్యూస్‌టుడే: మండలంలోని అట్టాడ, కుమరాం గ్రామాల్లో ఎంపీడీఓ గొర్రిపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. తొలిత జన్మభూమి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం శాఖల వారీగా అధికారులు తమ నివేదికలు చదివారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బండారు పెదబాబు మాట్లాడుతూ జన్మభూమి-మా ఊరు గ్రామసభలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పారశాన అప్పయ్యమ్మ, అట్టాడ, కుమరాం గ్రామాల సర్పంచులు ముగడ గంగమ్మ, సబ్బవరపు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గులివిందాడ, గనిశెట్టిపాలెం(కొత్తవలస), న్యూస్‌టుడే: జన్మభూమి - మాఊరు కార్యక్రమం సందర్భంగా గ్రామసభ రోజున సంబంధిత గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను పాడిరైతులు వినియోగించుకోవాలని దెందేరు పశువైద్యాధికారి కోరాడ గాయత్రి సూచించారు. గులివిందాడ, గనిశెట్టిపాలెం గ్రామాల్లో గురువారం వైద్య శిబిరాలు నిర్వహించారు.

జామి, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జన్మభూమి- మా ఊరు ర్యాలీలను గురువారం నిర్వహించారు. కుమరాంలో నిర్వహించిన ర్యాలీలో ఎంపీపీ పి.అప్పయ్యమ్మ, ఎంపీడీఓ జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. జామి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కటకం ముత్యం అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

చీడివలస(కొత్తవలస), న్యూస్‌టుడే: మండలంలోని చీడివలస గ్రామంలోని రామసాగరం చెరువును మినీ జలాశయంగా తీర్చిదిద్దడానికి సుమారు రూ.3 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందజేసినట్లు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి చెప్పారు. ‘జన్మభూమి - మా ఊరు’లో భాగంగా మేఘాద్రిగెడ్డపై ‘నీరు - చెట్టు - ప్రగతి’ కార్యక్రమం కింద రూ.35.50 లక్షలతో నిర్మించనున్న చెక్‌డ్యాం పనులను కొబ్బరికాయకొట్టి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామంలో సర్పంచి ఎం.రామలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీవో పి.నారాయణరావు నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 47 ఎకరాలు విస్తీర్ణం కలిగిన ఈ చెరువును మినీ రిజర్వాయరుగా తీర్చిదిద్దడం వల్ల గ్రామంలోని 168 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. శృంగవరపుకోటలోని చిలకలగెడ్డ తిమిడి ఆయకట్టు, అలమండ ఆయకట్టు అభివృద్ధికి రూ.50 లక్షలు చొప్పున వ్యయం చేయనున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే ప్రసంగం ముగించుకుని బయలుదేరే సమయంలో వైకాపా నాయకులు లెంక వరహాలు ఆధ్వర్యంలో సుందరయ్యపేటకి చెందిన పలువురు తమ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరగా మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు చెబుతారనిచెప్పి ఆమె పయనమయ్యారు. దీంతో వారు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో కొత్తవలస తాత్కాలిక ఎంపీపీ పి.రాజన్న, జడ్పీటీసీ సభ్యురాలు కోళ్ల రమణమ్మ, జలవనరుల శాఖ ఏఈఈ ఉమాశ్రీ, తెదేపా మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు కోళ్ల వెంకటరమణ, నక్కరాజు చినరాము, ప్రచార కార్యదర్శి పి.వి.రత్నాజీ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చీడివలస, గొల్లలపాలెం ఎంపీడీవో ఆధ్వర్యంలోనూ, గులివిందాడ, గనిశెట్టిపాలెంల్లో తహసీల్దారు కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు.



అట్టాడ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు



చీడివలస సభలో చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలుపుతున్న వైకాపా కార్యకర్తలు

అలరించిన జానపద గేయాలు

ఆతవ(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని ఆతవ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం రాత్రి జానపద గేయాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాల కళాకారులు డప్పు రాజు, నూకరాజు, రమణ, తెండు, సూర్యనారాయణ బృందాలు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చాయి. రాత్రి 9 గంటలకు జరిగిన బైటో భజన పోటీల్లో జాకేరు (మొదటి), పింద్రంగి (ద్వితీయ), కళ్లెంపూడి (తృతీయ) జట్లు బహుమతులను సొంతం చేసుకున్నాయి. ప్రజాకవి జయరాజ్, ఆతవ ఉదయకుమార్ తదితరులు అంబేడ్కర్ ఆశయ సాధనపై పాడిన పాటలతో సభా ప్రాంగణమంతా మార్మోగిపోయింది.



ఆతవలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాడుతున్న ప్రజాకవి జయరాజ్

గాయపడిన వృద్ధురాలు మృతి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: చలి తీవ్రత తట్టుకోలేక కుంపటితో అగ్గిని మంచం కింద పెట్టుకుని నిద్రిస్తున్న ఒక వృద్ధురాలు ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగడంతో ప్రమాదానికి గురై మృతిచెందిన సంఘటన లక్కవరపుకోట మండలంలో చోటుచేసుకుంది. ఏఎస్ఐ యువరాజు అందించిన సమాచారం ప్రకారం మండలంలోని కోనమసివానిపాలెం గ్రామానికి చెందిన ఐ.ఎరుకులమ్మ (75) చిన్నపాటి షెడ్డులో నివాసం ఉంటుంది. బుధవారం ఉదయం ఆరుగంటల ప్రాంతంలో చలికి తట్టుకోలేక ఆమె నిద్రిస్తున్న మంచం కింద అగ్గితో కుంపటి పెట్టుకుంది. దాని నుంచి మంటలు చెలరేగడంతో అవి మంచాన్ని అంటుకున్నాయి. వాటిలో ఆమె చిక్కుకుపోయి గాయాలపాలైంది. వెంటనే ఆమెను విశాఖ కేజీహెచ్‌కి స్థానికులు తరలించారు. వైద్యసేవలు పొందుతూ బుధవారం రాత్రి ఆమె మృతి చెందింది. ఆమె కుమార్తె సోములమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

విధులకు హాజరైన వైద్యాధికారి!

ఈనాడు కథనానికి స్పందన

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: లక్కవరపుకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రోగులు పడుతున్న ఇబ్బందులపై బుధవారం కథనం వెలువడిన సంగతి తెలిసిందే. ఇద్దరు వైద్యులు ఉన్నప్పటికీ ఎవరూ అందుబాటులో లేకపోవడం, రోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, జన్మభూమిలో వైద్యులు లేకపోవడం, సిబ్బంది రోగులకు సేవలందించడం తదితర అంశాలపై బుధవారం **ఈనాడు**లో ‘వైద్యులు లేని ఆసుపత్రిలో సేవలు ఎలా’ శీర్షికతో కథనం వచ్చింది. దీనికి అధికార బృందం స్పందించింది. పరిస్థితులు తెలుసుకున్న సెలవులో ఉన్న వైద్యాధికారి గురువారం విధులకు హాజరయ్యారు. గనివాడ, మల్లివీడు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో పాల్గొని రోగులకు సేవలు అందించారు.



రోగులకు తనిఖీలు నిర్వహిస్తున్న వైద్యాధికారి



జగ్గయ్యపేటలో నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

ఊరూరా సంబరాలే

గుడివాడ(వేపాడ), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఊరూరా సంబరాలు మార్మోగిపోతున్నాయి. మండలంలోని జగ్గయ్యపేట, గుడివాడ, సింగరాయి గ్రామాలలో గురువారం పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. జగ్గయ్యపేటలో చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు దాసరి లక్ష్మి, ఎంపీడీవో కె.వి.ఆర్.పట్నాయక్, తహసీల్దారు డి.పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట

సమస్యలు పరిష్కరించాలి



దీక్షలో పాల్గొన్న ఆర్టీసీ కార్మికులు

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ ప్రాంతీయ స్థాయిలో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీఎస్‌ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్ష గురువారంతో ముగిసింది. ఎస్.కోట డిపో ఆవరణలో రెండోరోజు దీక్షలో డిపో కమిటీ ఉపాధ్యక్షులు కేజీ.నాయుడు, సభ్యులు జీజీ.రాజు, బి.అరసవిల్లి, ఎస్.అశోక్, ప్రచార కార్యదర్శి పి.రమణ తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులు ఏ రాజయ్య, కార్యదర్శి ఏఎస్.రావు పర్యవేక్షించారు. రీజనల్ కమిటీ ఆదేశాల మేరకు దీక్ష విరమించినట్లు చెప్పారు.

స్వచ్ఛతకు బాట..
..చెంబుకు చెబుదాం టాటా!

స్వచ్ఛతా నినాదం ప్రతి గ్రామంలోనూ మార్మోగుతోంది. స్వచ్ఛతపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు సన్నాహాలు చేస్తున్నారు. గురువారం జన్మభూమి కార్యక్రమాన్ని వేదికగా చేసుకుని అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా మండలంలోని మొకాసకొత్తవలస గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా తహసీల్దారు కె.ఆనందరావు తదితరులు వినూత్న కార్యక్రమాలను గురువారం చేపట్టారు. చెంబుకు పాడికట్టి శవయాత్ర చేపట్టారు.

అలాగే, గొడుకొమ్ము గ్రామంలోనూ జన్మభూమి గ్రామసభను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అలమండ పీహెచ్‌సీ వైద్యాధికారి తూర్పాటి వెంకటరావు, ఆయా గ్రామాల సర్పంచులు పి.స్వామినాయుడు, బొబ్బిలి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

– మొకాసకొత్తవలస, గొడుకొమ్ము(జామి), న్యూస్‌టుడే





శుభ్రత వికాసానికి..

జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా తాటిపూడి గురుకుల జూనియర్ కళాశాలలో గురువారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, పరిసరాల పరిశుభ్రత, బహిరంగ మలవిసర్జన నివారించాల్సిన ఆవశ్యకతపై చర్చాగోష్ఠితో పాటు కళాశాల పరిసరాలను శుభ్రం చేసి, కళాశాల నుంచి ముసిడిపల్లి గిరిజన గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఇన్‌ఛార్జి ప్రధానాచార్యులు కాటమరాజు, సీనియర్ అధ్యాపకులు పి.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

– శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే

ఓడీఎఫ్ సాధనకు..

బహిరంగ మలవిసర్జన రహితం(ఓడీఎఫ్)గా కొత్తవలసను తీర్చిదిద్దడానికి ప్రజలంతా సహకరించాలని కోరుతూ కొత్తవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం కళాశాల నుంచి కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ నిర్వహణ అధికారి కోరాడ రమణ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులుతో నిర్వహించిన ర్యాలీని ప్రధానాచార్యులు కె.మల్లేశ్వరరావు ప్రారంభించారు. కళాశాల వ్యాయామ సంచాలకులు మల్ల రామకృష్ణ, చరిత్ర అధ్యాపకులు డి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

– కొత్తవలస, న్యూస్‌టుడే



సీపీఎస్ రద్దుకు కృషి చేయాలి

కొత్తవలస, న్యూస్‌టుడే: 2018ని సీపీఎస్ నామసంవత్సరంగా పరిగణిస్తూ సీపీఎస్ రద్దు కోసం కృషి చేయాలని కొత్తవలస మండల సీపీఎస్ ఉపాధ్యాయుల సంఘం నూతన అధ్యక్షులు ఎం.రమణ పిలుపుఇచ్చారు. స్థానిక డాబాలు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో గురువారం సీపీఎస్ ఉపాధ్యాయులు నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. ఎన్నిక అనంతరం రమణ మాట్లాడుతూ ఫిబ్రవరి 4న విశాఖపట్నం సాగరతీరంలో నిర్వహించే రాష్ట్రస్థాయి ర్యాలీలో సీపీఎస్ ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వేపాడ మండలశాఖ అధ్యక్షులు బ్రహ్మాజీ ఎన్నికల అధికారిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.నారాయణరావు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా పి.అప్పలరాజు, అధ్యక్షులుగా ఎం.రమణ, ప్రధాన కార్యదర్శిగా పి.శ్రీనివాస్, సహాధ్యక్షులుగా సీహెచ్.సత్యవాణి, ఆర్థిక కార్యదర్శిగా ఐ.పరదేశినాయుడు, నిర్వహణ కార్యదర్శులుగా బి.రవికుమార్, శ్రీను, అదనపు ప్రధాన కార్యదర్శిగా సీహెచ్.కిశోర్, ఉపాధ్యక్షులుగా టి.వి.సురేష్, రవికుమార్, కె.వెంకటరావు, ఎం.కుమారి, సహాయ కార్యదర్శులుగా వినోద్, ఉమామహేశ్వరరావు, జి.చిన్నా, బి.లక్ష్మి, పి.కమల, స్వాతి, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్‌గా ఎస్.లక్ష్మి, సభ్యులుగా గౌరమ్మ, బి.సత్యలలిత, సుభద్రమ్మ, అశ్వినిలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు

తెరపై ఈనాడు

★ ఎస్.కోట: వెంకటేశ్వర – హలో, శ్రీనివాస – ఒక్క క్షణం * కొత్తవలస: శ్రీజయా – ఒక్క క్షణం, శ్రీలక్ష్మీనరసింహ – హలో, రాజా సినీ మాక్స్ – ఎంసీఏ.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

కంటకాపల్లి/కొత్తవలస, న్యూస్‌టుడే: జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా కంటకాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, డాబాలు ఎస్సీకాలనీలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు వి.అరుణ కుమార్, హిందీ ఉపాధ్యాయిని పర్వీన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కొత్తవలస పంచాయతీ ఆధ్వర్యంలో డాబాలు ఎస్సీ కాలనీలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించి విజేతలకు పంచాయతీ వార్డుసభ్యురాలు కుమారి, ఈవో పి.అప్పారావు, వీఆర్వో రాధాకృష్ణ బహుమతులు అందజేశారు.



జామి ఎమ్మార్సీ భవనంలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



కంటకాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

జామి, న్యూస్‌టుడే: జామి ఎమ్మార్సీ భవనం ఆవరణలో గురువారం మండలస్థాయి ముగ్గుల పోటీలను ఎంఈవో జయశ్రీ పర్యవేక్షణలో నిర్వహించారు. విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేస్తామని ఆమె తెలిపారు.

ప్రతీ ఇంటా మరుగుదొడ్డి ఉండాల్సిందే..

ధర్మవరం, ఆలుగుబిల్లి, ఎస్సీపేట(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రతి ఇంటా తప్పనిసరిగా మరుగుదొడ్డి ఉండాలని మండలాధ్యక్షులు రెడ్డి వెంకన్న అన్నారు. గురువారం సంతగైరమ్మపేట గ్రామసభలో ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవం కాపాడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేస్తోందని అన్నారు. ఈ మేరకు ధర్మవరం, ఆలుగుబిల్లి, సంతగైరమ్మపేట తదితర గ్రామాల్లో ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు.

ఇప్పటికైనా వీడాలి..

జగ్గయ్యపేట(వేపాడ), న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని వినియోగించుకుని బహిరంగ మలవిసర్జనను వీడాలని జన్మభూమి ప్రత్యేకాధికారి ఎస్.వి.జయరాజ్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని జగ్గయ్యపేట, సింగరాయి, గుడివాడ గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి కచ్చితంగా కట్టుకోవాలని సూచించారు. ఆరుబయట మలవిసర్జన వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు దాసరి లక్ష్మి, ఎంపీడీవో కేవీఆర్.పట్నాయక్, తహసీల్దారు డి.పెంటయ్య, తెదేపా నాయకులు గుమ్మిడి భారతి, జాగరపు రామునాయుడు, గోగాడ జగన్నాథంనాయుడు, పోతల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: పుణ్యగిరి డిగ్రీ కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మరుగుదొడ్ల ఆవశ్యకత తెలియజేసేందుకు ఎస్.కోట పట్టణంలోని పురవీధుల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. మరుగుదొడ్లు లేని వారి ఇళ్లకు వెళ్లి చైతన్యం కలిగించారు. ప్రధానాచార్యులు టి.రాధాకృష్ణ, ఎన్ఎస్ఎస్ పీవో సీహెచ్.కృష్ణకుమార్, పుణ్యగిరి డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మధు తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరంలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి కార్యదర్శులకు బయోమెట్రిక్



మాట్లాడుతున్న సత్యన్నారాయణ

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: వచ్చే ఆర్థిక సంవత్సరం(2018-19) నుంచి పంచాయతీ కార్యదర్శులకు బయోమెట్రిక్ విధానం అమలవుతుందని, ఇందుకు తగిన కార్యాచరణ రూపొందుతోందని జిల్లా పంచాయతీ అధికారి బి.సత్యన్నారాయణ తెలిపారు. గురువారం లక్కవరపుకోట వచ్చిన ఆయన కొద్దిసేపు మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫైబర్‌గ్రిడ్ ద్వారా అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. బయోమెట్రిక్ అమలు వల్ల ప్రయోజనాలు అధికంగా ఉంటాయన్నారు. జిల్లాలో ఉన్న మేజరు పంచాయతీల్లో ఓడీఎఫ్‌గా మారేందుకు లక్కవరపుకోట ముస్తాబవుతోందన్నారు. ఇంటి పన్నులు ఇప్పటికే చాలా వరకు వసూలు చేసేవారని, ప్రభుత్వ సూచనల మేరకు వసూళ్లు నిలుపు చేశామని తెలిపారు. ప్రిస్ సర్వే ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉందని, దీనిపై స్పష్టత ఇంకా లేదని చెప్పారు. ఈ ఏడాదికి పాత పద్ధతిలోనే ఇంటి పన్ను వసూలుకు అవకాశం కల్పించమని కోరినట్లు వివరించారు.

కృత్రిమ అవయవాల పంపిణీ

మంగళపాలెం(కొత్తవలస), న్యూస్‌టుడే: లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా మంగళపాలెంలోని శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలను పంపిణీ చేశారు. ట్రస్టు ఛైర్మన్ రాపర్తి జడదీష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాంతా బయోటెక్ సీఈవో కె.ఐ.వరప్రసాద్ రెడ్డి, స్థిరాస్తి వ్యాపారి విజయశంకర్ ముఖ్యఅతిథిలుగా పాల్గొని లబ్ధిదారులకు కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చింతలపాలెం పంచాయతీ ఉపసర్పంచి ఎం.నవీన్‌పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరాలు

పోతనాపల్లి, సంతగైరమ్మపేట(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పోతనాపల్లి, సంతగైరమ్మపేట గ్రామాలలో ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరాలు శుక్రవారం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రోగ్రాం అధికారులు జి.విమల, ఎం.కృష్ణ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. వారం రోజులు శిబిరాలు నిర్వహించి గ్రామస్థులను పలు విషయాలపై అవగాహన కల్పిస్తామన్నారు. శిబిరాలను ప్రధానాచార్యులు రేగ సురేష్‌కుమార్ ప్రారంభిస్తారని తెలిపారు.

CLASSIFIEDS

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టి, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్స్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

REAL ESTATE

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

PLOT FOR SALE

Orange City (Vuda) NH43, Gotlam Highway, Near JNTU 18 Months Instalment & Spot Registration sunday customer mela at discount Price 9440842425, 9246667271.

EDUCATION

M.B.A., M.A., M.Sc. (All Sub), B.Com., B.A., B.Sc. (All Sub), Diploma. B.Tech., M.Tech., M.Phil., Ph.D., D-Parmacy, Paramedical Courses. Blise, Mlise, Clise. Noble Institute of Education, Dwarka Nagar, Vizag. 0891-2543786, 80083 03655

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీగాయత్రిదేవి జ్యోతిష్యాలయం S.V.శాస్త్రి గారు బొటనవేలిముద్ర, హస్తరేఖములు, ఫొటో, జాతకం చూసి జ్యోతిష్యం చెప్పబడును. ఉద్యోగం, వివాహం, ఆరోగ్యం, సంతానం ఎటువంటి సమస్యలున్నా సంప్రదించండి. విజయనగరం. సెల్: 9701778711.

REAL ESTATE

FLAT FOR SALE

Booking Open 2 B/R Flat 25 Lakhs 100% Vastu Loan Arranged Midhilapuri Road Padmavathi Nagar 6 Lane. VZM. ✆ 92466 24248.

రూ॥ 50 వేలు డౌన్‌పేమెంట్‌తో 2 లక్షల డిస్కౌంట్ 18.5 లక్షల Flat 16.5 లక్షలకే పొందండి. 2 B/R, 1000 Sft, Car Parking & Lift VZM, పెదతాడివాడ ఆంధ్రాబ్యాంక్ దగ్గర Con: 89777-77899.

HOUSE FOR SALE

విజయనగరం మున్సిపల్ లిమిట్స్‌లో 167, 200 చ॥గ॥లలో మీకు నచ్చినట్లు ఇల్లు కట్టి ఇవ్వబడును 25 Laks Onwards Bank loan available 7288933277, 9160743813.

PLOT FOR SALE

NH-16 Facing VUDA approved Gated Community Plots @ Tagarapuvalasa with 75% Loan available on Market Value. Ph: 7799322211.

VZM to VSP హైవే ఆనుకొని బెటాలియన్ దగ్గర ఉడా అప్రూవల్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని సదుపాయాలతో ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్, ఇండివిడ్యువల్ హౌసెస్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం. 7702969356, 9603103764.

కొత్తవలస - L.కోట మధ్యలో గంగూబూడి గ్రామం రోడ్డు ఫేసింగ్ వెంచర్‌నందు 147 గజముల W/S కార్నర్ బిట్ అర్జెంటుగా అమ్మకం. 40x33 గ॥ 3,500/- ✆ 8977706425.

SHOP FOR SALE

బాలాజీ మార్కెట్ దగ్గర 5 Commercial Shops Salesకి కలవు 7207188855, 9542862799.

JOBS

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpinfratech@yahoo.in.

Req 50 (Nos) Promoters Q.10th Salary 12000+Take Home, Supervisors-2 Salary 17,500/- +Daily 120/- (TA+DA) Age (22-35 Yrs) for PPMS Pvt Ltd. Work Location: Vizianagaram Town, Kothavalasa, L. Kota, S.Kota Bhogapuram, Jami ✆ 9618894638/ 9966280202

Tele calling and front office Executives required in Vizianagaram, Bobbili, Parvathipuram salary upto 10,000/- 7288933277.

శ్రీరామ్ ఫైనాన్షియల్ (ప్రొడక్ట్స్ సొల్యూషన్స్)లో ఉద్యోగావకాశములు, సాలూరు, చీపురుపల్లి, గజపతినగరం, S.కోట, బెంజిపేట, బొబ్బిలి, విజయనగరం టౌన్ బ్రాంచీల నందు పనిచేయుటకు డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ (జీ॥ 13,000), BDES (జీ॥ 10,000) కావలెను. వయస్సు 35 సం॥లోపు కలిగి ఏదైనా డిగ్రీ పాసైనవారు, అనుభవం ఉన్న ఇంటర్ వారికి ప్రాధాన్యత కలదు. సెల్: 8125024199, 9441281472, 8125024199.

విజయనగరం కంటోన్మెంట్ వద్ద 24 గంటలు ఇంటిపని వంటపని చేయుటకు ఒక చురుకైన ఆడ మనిషి కావలెను. ఫోన్: 7799100527

నిరుద్యోగ యువతీయువకులకు DTP, Hardware కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, వసతి మరియు ఉపాధి కల్పించబడును. ✆ 7032256333, 7680801780.

కార్గో సర్వీసెస్‌లో పనిచేయుటకు లోడర్స్, టెల్లర్స్, ప్యాకింగ్ బాయిస్, సెక్షన్ సూపర్‌వైజర్స్ (స్త్రీ/పు) కావలెను. జీతం: రూ. 14000 - 19000/- Age: 18-35 లోపు. ✆ 95423 73962, 95423 27384.

రెడీమేడ్‌షాపులో స్టాఫ్ (M/F) కావలెను. జీతం+ కమీషన్+ 4+2 రోజులు= 9000/- నుండి 10 వేలు వరకు. హాస్టల్+ భోజనం సౌకర్యం పవన్ ఫ్యామిలీ ఆఫర్ మాల్, ద్వారకానగర్, వైజాగ్. Ct: ✆ 94408 02452, 94408 02456.

అర్జెంట్‌గా అనుభవం కలిగిన Tipper Driverలు కావలెను మరియు Model LPK 2518 Tipper Enggageకు కావలెను. age limit-below 50 years. Ph: No: 8186840554.

ప్రముఖ కంపెనీలో మంచి అవకాశం కలదు. Q: Any. Age: 19+ పార్ట్/ఫుల్ టైం అవకాశం. ★ అపాయింట్‌మెంట్ కొరకు సంప్ర॥ ✆ 91824 23862.

SC, ST, BC, మైనారిటీ నిరుద్యోగులకు ఉచితంగా కంప్యూటర్ హార్డ్‌వేర్, M.S. ఆఫీస్, ఇంగ్లీషు నేర్పించి ఉద్యోగ అవకాశం కలదు. ఉచితంగా హాస్టల్ 7702855999, 7382766511.

Hotel Maruthi A/c కోట జంక్షన్‌లో పనిచేయుటకు, సూపర్‌వైజర్స్, బోయ్స్, కటింగ్ మాస్టర్ కావలెను. అనుభవం తప్పనిసరి మంచి జీతం ఇవ్వబడును సం॥ 08922-227345, 9492072999.

MARKETING / SALES

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferredpopcorn.com) for Vizag Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 7680944361, Email your Resume. exceltrading.ind@gmail.com

TOURS & TRAVELS

13రో॥ నేపాల్ ముక్తినాథ్ యాత్ర:- కాశీ, లుంబిని, జనక్‌పూర్, పోఖ్రా, పశుపతినాథ్: రైల్లో యాత్ర తేది: 11-3-2018 మనిషి ఒక్కరికి: 19,999/- Sreeman Travels, VSP. ✆ 9949386768, 7989815744.

శ్రీలంక శాంకరీదేవి యాత్ర * 23/1/18 * 8 రో॥ * కొలంబో * ట్రింకోమలి * జాఫ్నా * సీతాదేవి వనవాసం * ఆంజనేయస్వామి * సుబ్రహ్మణ్యంస్వామి * శ్రీ భువనేశ్వరి ట్రావెల్స్, విశాఖ ✆ 98496 56525/ 81215 56525.

10 రో॥ బద్రీయాత్ర:- హరిద్వార్, బ్రహ్మకపాలం, ఋషికేష్ రైల్లో యాత్ర. తేది: 10-06-18, మనిషి ఒక్కరికి 11,999/-. Shree Rajesh Travels, Vizag. 9347559136, 9963186928.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పని చేయకపోయినా చెల్లింపులు

- దుకాణాల్లో సాంకేతిక సేవల్లో డొల్ల
- నిలిచిపోయిన మద్యం సరఫరా
- కంప్యూటర్లు పనిచేయవు..హెచ్‌పీఎస్‌ఎఫ్ విధానం అమలు కాదు

బొబ్బిలి, న్యూస్‌టుడే



మద్యం సీసాల స్కానింగుకు ఇలా అవస్థలు

మద్యం దుకాణాల్లో పారదర్శకత పెంచేందుకు రూపొందించిన హెడోనిక్ పాత్ ఫైండర్ సిస్టమ్(హెచ్‌పీఎఫ్‌ఎస్) జిల్లాలో అమలు కావడం లేదు. నూతన విధానం అమలు చేసి ఆరునెలలు అవుతున్నా ఆచరణలోకి తేకపోవడంతో మద్యం దుకాణాలను డిపోల నుంచి సరఫరా నిలిచిపోయింది. ఇది మద్యం దుకాణాల యజమానులది తప్పనుకుంటే పొరపాటే. సంబంధిత ఏజెన్సీ, అధికారుల నిర్వాకం వల్లే ఈ విధానానికి తూట్లు పడినట్లు తేటతెల్లమవుతోంది. ఇపుడు లైసెన్సీలు అయోమయంలో పడ్డారు. ప్రతి మద్యం దుకాణంలో హెచ్‌పీఎఫ్‌ఎస్ విధానం అమలకు కంప్యూటర్, స్కానర్ ఇతర సదుపాయాలు కల్పించేందుకు ఉన్నతాధికారులు కార్వే అనే ఏజెన్సీకి ఈబాధ్యతలు అప్పగించారు. ఆయా అధికారులు కంప్యూటర్లు అమర్చేసి చేతులు దులుపుకొన్నారు. అవి ఎక్కడా పనిచేయడం లేదు. కానీ ప్రతీనెలా ఆయా ఏజెన్సీకి లైసెన్సీల నుంచి మొత్తాలు వెళ్లిపోతున్నాయి. ఇప్పుడు డిపోలకు మద్యం నిలిపివేయడంతో వ్యాపారుల్లో ఆందోళన ప్రారంభమైంది. నూతన విధానం ద్వారా 75శాతం కంటే తక్కువ లావాదేవీలు నిర్వహిస్తున్న లైసెన్సీలకు కూడా సరఫరాను నిలిపివేశారు. ఎంఆర్‌పీ కంటే అధిక ధరకు మద్యం విక్రయాలు జరగకుండా అడ్డకట్టవేయడం, వినియోగదారులకు కంప్యూటర్ అధారిత బిల్లు ఇవ్వాలన్న ఉద్దేశంతో కొత్త విధానం ఏర్పాటు చేసినా ఏజెన్సీ నిర్వాకంతో ఈ విధానం పనిచేయక డిపోల నుంచి మద్యం సరఫరాను పూర్తిగా నిలిపివేశారు.

రూ.లక్షలు చెల్లింపు

జిల్లాలో 212 మద్యం దుకాణాలు, 27 బార్లు ఉన్నాయి. హెచ్‌పీఎఫ్‌సీ విధానం అమలు బాధ్యత కార్వే సంస్థకు అప్పగించడంతో కంప్యూటర్లు, స్కానర్లు తెచ్చి అమర్చారు. ఇందుకు ఒక్కో మద్యం దుకాణం నుంచి నెలకు రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. బార్ల నుంచి కూడా అదే మొత్తం చెల్లిస్తున్నారు. ఈవిధానం పనిచేసేలా ఏజెన్సీ ప్రతినిధులు వచ్చి చూడాలి. కానీ అది జరగకపోయినా ప్రతీనెలా లైసెన్సీలు మొత్తాలను చెల్లిస్తున్నారు. ఇలా ప్రతి నెలకు జిల్లా నుంచి రూ.12.15లక్షలు ఏజెన్సీకి దుకాణాల నుంచి మొత్తాలు వెళ్తున్నాయి. ఇలా గత ఆరునెలల్లో రూ.72.09 లక్షల వరకు ఏజెన్సీకి చెల్లించినట్లు లెక్కలు చెబుతున్నాయి. సాంకేతిక సమస్యలు రాకుండా కంప్యూటర్లు పనిచేసే విధంగా చూడాలి. ఇందుకు జిల్లాలో ఏజెన్సీకి సరిపడ నిపుణులు కూడా లేరని లైసెన్సీ దారులు ఆరోపిస్తున్నారు. నాసిరకం కంప్యూటర్లు ఏర్పాటు చేశారన్న అభియోగాలు ఉన్నాయి. మరమ్మతులకు గురైనా వాటి విడి భాగాలు దొరకడం లేదని చెబుతున్నారు. సంస్థ ప్రతినిధులకు సమాచారం ఇచ్చినా రావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత ఉన్నతాధికారుల సూచనల మేరకు ఏజెన్సీకి అప్పగించినా ప్రయోజనం లేకపోయింది. ఇపుడు మద్యం నిలిపివేయడంతో తలలు పట్టుకుంటున్నారు. దుకాణాల్లో పనిచేస్తున్న వారికి వీటిపై ఏజెన్సీ ప్రతినిధులు అవగాహన కూడా కల్పించిన పరిస్థితులు లేవు.

కొన్ని సీసాలే స్కానింగు

మద్యం దుకాణాలు విక్రయాలు సాగించే అన్నిరకాల బ్రాండ్ల సీసాలను స్కాన్ చేయాలి. ఆరోజు ఎంత అమ్మకం జరిగిందో కంప్యూటర్‌లో నమోదు కావాలి. ఏఏ రకాల బ్రాండ్లు ఎన్ని విక్రయాలు జరిగాయో తేటతెల్లంగా ఉండాలి. కానీ అది జరగడంలేదు. కంప్యూటర్లు సక్రమంగా పనిచేయక కొన్నిరకాల బ్రాండ్లనే స్కానింగు చేస్తున్నాయి. దీంతో ఒక రోజు ఒక మద్యం దుకాణ దారుడు వేయి సీసాలు విక్రయిస్తే 500 విక్రయించినట్లు తప్పుడు సమాచారం చూపుతోంది. సాంకేతిక కారణాలతో వాస్తవ విధానం అమలు కావడం లేదు. హెచ్‌పీఎఫ్‌సీ అమలు చేయకుంటే పూర్తిగా సరఫరా నిలిపివేయాలని ఆశాఖ కమిషనర్ నుంచి ఆదేశాలు రావడంతో స్థానిక ఎక్సైజ్ అధికారులకు కూడా మింగుపడడంలేదు.

అవగాహన లేనందునే

కంప్యూటర్‌పై అవగాహన లేనందున హెప్‌పీఎఫ్‌సీ విధానం అమలు కావడం లేదు. మద్యం దుకాణాల్లో అనుభవం లేని వారు ఉన్నారు. వినియోగం తెలియడం లేదు. కంప్యూటర్లు మరమ్మతులకు గురైతే మా దృష్టికి తీసుకువస్తే సంబంధిత ఏజెన్సీకి తెలియజేస్తాం. ఏ లైసెన్సీ కూడా ఇంతవరకు మా దృష్టికి ఈ సమస్య తీసుకు రాలేదు. కొత్త విధానం అమలు చేయకుంటే డిపోల నుంచి మద్యం సరఫరా లైసెన్సీలకు నిలుపుదల చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. ఆందుకే కొన్నింటికి నిలుపుదల చేశాం. కార్వే ఏజెన్సీలతో లైసెన్సీలే ఒప్పందం కుదుర్చుకున్నారు.

- ప్రసాదు, సహాయక సూపరింటెండెంటు, ఎక్సైజ్‌శాఖ

బుర్రకథ ప్రదర్శనలో కదం కలిపిన ఎంపీడీవో

చౌడువాడ(పూసపాటిరేగ), న్యూస్‌టుడే: మండలంలోని చౌడువాడ పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి..మా ఊరు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా బుర్రకథ బృందంతో కలసి ఎంపీడీవో నారాయణరావు నృత్యం వేసి అందరినీ ఆకట్టుకున్నారు. గ్రామసభకు ముందు ప్రభుత్వ ప్రచారాలపై బుర్రకథను వినిపిస్తుండగా కళాకారుల వద్దకు ఎంపీడీవో వెళ్లి వారితో కలసి కదం కలిపారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కరతాళ ధ్వనులతో ప్రోత్సహించడంతో మరింత ఉత్సాహంగా కళాబృందంతో నృత్యం చేశారు. జడ్పీటీసీ సభ్యుడు ప్రసాదరావుతో పాటు పలు శాఖల అధికారులు స్వయంగా ఆయన వద్దకు వెళ్లి అభినందించారు. అనంతరం గ్రామసభను ఎంపీడీవో నారాయణరావును అధ్యక్షతన కొనసాగింది.



చౌడువాడ గ్రామసభలో బుర్రకథ కళాకారులతో కలసి నృత్యం చేస్తున్న ఎంపీడీవో నారాయణరావు

ఏపీసీసీ మేధావుల విభాగం నూతన కమిటీ నియామకం

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మేధావుల విభాగం ఆరుగురు సభ్యులతో నూతన కమిటీని నియమించినట్లు ఏపీసీసీ మేధావుల విభాగం రాష్ట్ర ఛైర్మన్ మద్ది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం విజయవాడ నగరంలోని ఏపీసీసీ కార్యాలయంలో కాపు సాధికారిత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఆకుల భాగ్యలక్ష్మి (రాజమండ్రి), కో ఆర్డినేటర్లుగా జిల్లెలమూడి నరసింహారావు (ఏలూరు), ఎ.వెంకటరెడ్డి (కర్నూలు), బోనుల మురళీకృష్ణ (విజయనగరం), టి.ఎన్.మారుతీభూపాల్ (గుంటూరు), కార్యదర్శిగా డాక్టర్ జూపల్లి ప్రేమ్‌చంద్ (అనంతపూర్)లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మద్ది శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కమిటీ సభ్యులు కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. కాపు సాధికారిత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 2019లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి వి.గురునాధం, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్‌కుమార్, పి.శ్రీనివాసరెడ్డి, మారుతీభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

బిడ్డను అపహరించిన కన్న తండ్రి

తల్లికి అప్పగించిన పోలీసులు

పూర్ణామార్కెట్, న్యూస్‌టుడే: భార్యాభర్తల మధ్య చోటుచేసుకున్న చిన్నపాటి తగాదా వల్ల విజయనగరం నుంచి నాలుగు నెలల కన్నబిడ్డని అపహరించి తండ్రి విశాఖకు తీసుకురావడంతో వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ సమక్షంలో బిడ్డను తల్లికి అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరానికి చెందిన షేక్ బాషా, షేక్ అజ్మీర్ దంపతుల మధ్య గత కొన్నిరోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నాలుగు నెలలు వయసున్న కుమారుడిని భార్యకు తెలియకుండా బాషా గతనెల 26న విశాఖపట్నానికి తీసుకొచ్చాడు. గతంలో పరిచయమున్న నగరంలోని రెల్లివీధికి చెందిన వడ్డాది దుర్గా, సంధ్యలకు చిన్నారిని రాత్రి 8 గంటలకు అప్పగించాడు. పది నిమిషాల్లో వస్తానని చెప్పి వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో వారు స్థానిక వన్‌టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మరుసటి రోజు తెల్లవారుజామున బాషా వచ్చి, చిన్నారి గురించి అడిగ్గా, అతనిపై అనుమానం వచ్చి తల్లిని తీసుకురమ్మన్నారు. మరోవైపు విజయనగరంలో చిన్నారి కోసం గాలించిన తల్లి అక్కడి వన్‌టౌన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసు సిబ్బంది భర్తను విచారించగా విశాఖలో ఉంచానని వారికి చెప్పాడు. ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ సమక్షంలో భార్యాభర్తలిద్దరికీ కౌన్సెలింగ్ చేసి చిన్నారిని తల్లికి అప్పగించారు. కార్యక్రమంలో ఎస్సై రామారావు, ఏఎస్సై రమణమూర్తి, కమిటీ సభ్యులు బి.హేమలత తదితరులు పాల్గొన్నారు.

తెగని 'పంచాయితీ'

● సర్పంచుల సంఘ నాయకుల రహస్య సమావేశం
● పంచాయతీ ఇంజినీరింగ్ అధికారుల వ్యవహారంపై చర్చ
● నేడు ముఖ్యమంత్రి వద్ద తేల్చుకోవాలని నిర్ణయం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారుల వ్యవహారం ఇంకా తెగడం లేదు. తాజాగా గురువారం ర.భ. శాఖ అతిథిగృహంలో సర్పంచుల సంఘ నాయకులు రహస్యంగా సమావేశమయ్యారు. మూడేళ్లుగా రావాల్సిన రూ.18 కోట్ల బకాయిలపై చర్చించారు. జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు ప్రస్తావించిన సమస్య ఈనాటిది కాదని, మూడేళ్లుగా ఎంతో ఇబ్బందులు పడుతున్నామన్న వేదనతోనే తామంతా ఒకే వేదికపైకి వచ్చినట్లు వెల్లడించారు. రోడ్ల నిర్మాణాలకు సంబంధించి బకాయిల విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.



రోడ్లు భవనాలశాఖ అతిథి గృహంలో సర్పంచుల సంఘ నాయకుల సమాలోచనలు

సర్పంచులంతా ఒకేతాటిపైకి రావడంతో ఈ చంద్రబాబు వద్దకు చేరే అవకాశముంది. శుక్రవారం జిల్లా పర్యటనలో ఆయన్ను కలిసి వారి గోడును వినిపించేందుకు సన్నద్ధమయ్యారు. బకాయిలను ఈ నెలాఖరులోగా చెల్లించాలన్నది వీరి ప్రధాన డిమాండ్. లేని పక్షంలో న్యాయపోరాటానికి సిద్ధం కావాలని సమావేశంలో తీర్మానించారు. ఇంజినీరింగ్ అధికారులు పెడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టాలన్న నిర్ణయానికి వచ్చారు. సమావేశంలో సర్పంచుల సంఘం నాయకులైన కర్రోతు సూర్యనారాయణ, గేదెల రాజారావు, కె.వెంకటరమణ, కొండపల్లి భాస్కరరావు, శివరాం చంద్రరావు తదితరులు పాల్గొన్నారు. దత్తిరాజేరు, గంట్యాడ, గజపతినగరం, బొండపల్లి మండలాల నుంచి సర్పంచు సంఘాల నాయకులు, సభ్యులు హాజరయ్యారు.

ఆ ఇద్దరే లక్ష్యంగా...

గుత్తేదారులు అధికారులను లక్ష్యంగా చేసుకున్నారు. పనులకు బిల్లుల చెల్లింపు విషయంలో ఓ ఇద్దరు అధికారులపైనా ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసేందుకు ఆ సంఘ నాయకులు గురువారం సమాలోచనలు జరిపారు. పంచాయతీరాజ్ ఈఈ కార్యాలయంలో పని చేస్తున్న ఓ డివిజన్‌స్థాయి అధికారితో పాటు చెల్లింపులు ఖాతాల శాఖలో ఓ అధికారిపైనా ఫిర్యాదు చేయాలని నిర్ణయించినట్లు సంఘం నాయకులు గోపి, ఆర్.గోవిందరావు, పి.వి.రమణ, వెంకటరావు అధికారికంగానే వెల్లడించారు. పంచాయతీరాజ్‌లో పనులు సర్పంచుల ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయి. సమస్య వారిది కావడంతో ముందుకు వస్తే వారితో జతకట్టాలని జడ్పీటీసీ సభ్యులు నిర్ణయించారు. సర్పంచులు దూకుడుగా వ్యవహరిస్తే వీరంతా రంగంలోకి దిగే అవకాశముందన్న సంకేతాలు ఇచ్చారు.

కలెక్టర్‌కు పీఆర్ ఇంజినీర్ల సంఘం వినతి

జడ్పీ సర్వసభ్య సమావేశంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో అధికారులంతా ఒక్కటై జడ్పీ సమావేశాల్లో నేతల వైఖరిపై మంత్రికి ఫిర్యాదుచేశారు. ముఖ్యమంత్రికి ఈ మెయిల్ ద్వారా సమాచారం అందించినట్లు ప్రచారం సాగింది. తరువాత ఇంజినీర్ల సంఘం పరంగా తమ నిరసనను తెలియజేస్తున్నట్లు పత్రికాముఖంగా ప్రకటించారు. జన్మభూమి కార్యక్రమాల్లో బిజీ ఉండడంతో రెండురోజులుగా వారి నుంచి ఎటువంటి స్పందన లేదు. గురువారం నేతల అసభ్యకరమైన పదజాలానికి మనస్తాపానికి గురైనట్లు పంచాయతీరాజ్ ఇంజినీర్ల సంఘం నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇంజినీర్లకు ప్రతికూల పరిస్థితుల్లో ఎక్కువ పనిభారంతో సతమతమవుతున్నట్లు పేర్కొన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా నేతల ఒత్తిడితో కోర్ కటింగ్ లేకుండానే బిల్లులు చెల్లింపునకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటువంటి సమయంలో ఇంజినీర్లకు సరైన పని వాతావరణం కల్పించాలని వినతిలో పేర్కొన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచిచూడాల్సిందే.



చీపురుపల్లి కేజీబీవీలో విద్యార్థినులతో మాట్లాడుతున్న రాష్ట్ర అధికారుల బృందం

కేజీబీవీల బలోపేతానికి ప్రణాళిక

రాష్ట్ర అధికారుల బృందం పరిశీలన

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా అన్ని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలను మరింత బలోపేతం చేసేలా సర్వశిక్షా అభియాన్ అధికారులు ప్రణాళిక చేస్తున్నారంటూ రాష్ట్ర అధికారుల బృందం తెలిపింది. గురువారం సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో చీపురుపల్లి కేజీబీవీని ఆకస్మికంగా సందర్శించింది. ఇక్కడ అమలవుతున్న విద్యా, విద్యేతర కార్యక్రమాలతో పాటు విద్యార్థినుల ఆత్మరక్షణ శిక్షణ తదితర అంశాలను బృంద సభ్యులు పరిశీలించారు. గత మూడేళ్ల కాలంలో విద్యాలయం సాధించిన పదో తరగతి ఫలితాలను ఆరా తీశారు. ఈ కేజీబీవీ ప్రత్యేకాధికారిణి ధనలక్ష్మికి రాష్ట్రస్థాయిలో సావిత్రిబాయి పూలే పురస్కారం లభించడంపై అభినందించారు. తనకు రాష్ట్ర ప్రభుత్వం బహుకరించిన రూ.10 వేలు నగదును పాఠశాలలో ఇన్వెర్టరు కొనుగోలుకు ఇస్తున్నట్లు ఆమె ఈ సందర్భంగా ప్రకటించారు. దీనిపై రాష్ట్ర సహాయక జీసీడీవో కె.మురళీధరరావు స్పందిస్తూ తన వంతు సాయంగా రూ.2 వేలను ఇన్వెర్టరు కొనుగోలుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈక్విటీ కన్సల్టెంట్ పి.గీత, జనరల్ కన్సల్టెంట్ కేవీఎస్ఎన్ మూర్తి, జిల్లా కేంద్రం ఆదర్శ పాఠశాల ప్రధానాచార్యులు అప్పాజీ, జిల్లా ఇన్‌ఛార్జి జీసీడీవో ఎం.భారతి, కేజీబీవీ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

గుర్లలో తనిఖీలు

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాన్ని రాష్ట్రబృందం గురువారం సందర్శించింది. ఈ బృంద సభ్యులైన మురళీధర్, గీత, మూర్తి తదితరులు విద్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. విద్యార్థినుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. దస్త్రాలను తనిఖీ చేశారు. నిల్వ గదిలో సరకులను, వంట గదిని, పెరటతోటను పరిశీలించారు. వంటగదిని అభివృద్ధి చేయాలని సూచించారు. మొక్కలను బాలికలకు దత్తత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం విద్యార్థినుల ఆత్మరక్షణకు ఇస్తున్న కరాటే శిక్షణ నిలిపివేసినా నిరంతర సాధనను కొనసాగించాలని ప్రత్యేకాధికారిణి హైమావతికి బృందసభ్యులు సూచించారు.

'కనకదుర్గ గుడిలో క్షుద్రపూజ వాస్తవం కాదు'

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: విజయవాడలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో జరిగాయంటున్న క్షుద్ర పూజలు వాస్తవం కాదని ఉత్తరాంధ్ర సాధుసంతు అధ్యక్షుడు సమతానందస్వామి అన్నారు. గురువారం నెల్లిమర్లలోని థామస్‌పేట దుర్గా మహాపీఠం వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర క్షేత్రాల్లో తాంత్రిక పూజలు నిర్వహించేందుకు ఎలాంటి అవకాశం లేదన్నారు. రుద్రభూమి, పాడుబడిన ఇల్లు, రహస్య ప్రదేశాల్లో మాత్రమే క్షుద్రపూజలు నిర్వహిస్తారని చెప్పారు. అలాంటిది కనకదుర్గమ్మ ఆలయంలో తాంత్రిక పూజ జరిగిందనడం తప్పన్నారు. ఆలయంలో విగ్రహప్రతిష్ఠ చేసేటప్పుడు దుష్టశక్తులను దూరం చేసేందుకు వాటి కింద శ్రీయంత్రాలను ఉంచుతారని ఆయన స్పష్టం చేశారు. దీన్ని అన్యమతస్తుల కుట్రగా అభిప్రాయపడ్డారు. ఇందులో దేవస్థానం ప్రధానార్చకుడు పార్థసారథి, ఈవో సూర్యకుమారిల తప్పులేదన్నారు. ప్రతినెలా అమ్మవారి గర్భగుడిలో రాత్రి 9.30 తరువాత శుభ్రం చేస్తారే తప్ప వేరొకటి కాదన్నారు. దీనిపై భక్తులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, ఎప్పటిలాగే అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుచుకొని అనుగ్రహం పొందాలని ఆయన ఈ సమావేశంలో దుర్గా మహాపీఠం ఉత్తరాధికారి శ్రవణ్ చైతన్య చిన్నస్వామిజీ కూడా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తరాంధ్ర సాధుసంతు అధ్యక్షుడు సమతానందస్వామి

కళ్లాల్లోనే ధాన్యం..

● పేరుకుపోయిన నిల్వలు ● మందకొడిగా కొనుగోళ్లు

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట మండలంలో గత పదిరోజులుగా ధాన్యం కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. ఫలితంగా రైతులు ధాన్యం విక్రయానికి దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. రైసుమిల్లర్లు ప్రభుత్వానికి ఇచ్చిన బ్యాంకు గ్యారెంటీకి సరిపడా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి రైసుమిల్లులకు రప్పించుకున్నారు. అయితే ఈ రైసుమిల్లుల నుంచి పౌరసరఫరాల గోదాములకు సకాలంలో బియ్యం తరలించడంలోను, అక్కడ క్లియరెన్సు జరగడంలో జాప్యం జరుగుతున్నందున రైసుమిల్లులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి సకాలంలో ధాన్యం చేరడంలేదు. ఈ పరిస్థితుల్లో రైతులు తయారుచేస్తున్న ధాన్యం కొంతమంది కళ్లాల్లోనే నిల్వ చేస్తుండగా, మరికొందరు ప్రైవేటు వర్తకులకు అతి తక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. ఈ ప్రక్రియను అధికారులు వేగవంతం చేయకపోతే రైతులకు సంక్రాంతికి ధాన్యం డబ్బులు అందే పరిస్థితి ఉండదని తుమరాడ, వెంగాపురం, పలగర గ్రామాల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చెంబులకు శవయాత్ర

● స్వచ్ఛతపై సాగిన మూడోరోజు జన్మభూమి
● ప్రజలను చైతన్యం చేసేందుకు ర్యాలీలు
● కొనసాగిన నిలదీతలు



పులిగుమ్మిలో జరిగిన చెంబుకు శవయాత్రలో పాల్గొన్న ఐటీడీఏ పీవో లక్ష్మీష

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో గురువారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు వినూత్నంగా సాగాయి. స్వచ్ఛ ఆంధ్ర, బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా రూపొందించడంపై మూడోరోజు గ్రామసభల్లో చర్చలు జరిగాయి. స్వచ్ఛాంధ్ర నినాదంతో పలు గ్రామాల్లో చెంబులకు శవయాత్రలు నిర్వహించడం ఆకట్టుకుంది. విద్యార్థులు, జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు చేపట్టారు. బొండపల్లి మండలం ఒంపల్లి గ్రామంలో అధికారులు, గ్రామస్తులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. చీపురుపల్లిలో సత్యరామ డిగ్రీ ఎన్ఎస్ఎస్ యూనిటీ ఆధ్వర్యంలో చెంబుకు శవయాత్ర చేపట్టారు. బహిరంగ మలవిసర్జన అనారోగ్యకరమని, మరుగుదొడ్లు నిర్మించుకుని వినియోగించుకోవాలని ప్రజలను చైతన్యం చేశారు. ఇందులో భాగంగా చెంబుకు పాడే కట్టి ఊరేగించారు. పార్వతీపురం మండలం పులిగుమ్మిలో నిర్వహించిన కార్యక్రమంలో ఐటీడీఏ పీవో లక్ష్మీశ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వేపాడ మండలంలోని సింగరాయి పంచాయతీలోనూ ఇటువంటి కార్యక్రమమే జరిగింది. జన్మభూమి సభల్లో పలుచోట్ల ఆయా నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు.

స్వల్ప నిరసనలు మినహా..

జిల్లాలో మూడోరోజు జన్మభూమి సభలు స్వల్ప నిరసనలు మినహా ప్రశాంతంగా సాగాయి. చీపురుపల్లి మండలంలోని పేరిపిలో జరిగిన జన్మభూమి సభను నియోజకవర్గ పరిశీలకుడు, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులు శ్రీనివాస్ పరిశీలించారు.

★ కొమరాడ మండలం వన్నాంలో విద్యుత్తు కనెక్షన్ కావాలంటే రూ.5 వేలు లంచం అడుగుతున్నారని గ్రామస్తులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ★ విజయనగరం పురపాలక సంఘం పరిధిలోని 5, 25, 35వ వార్డుల్లో జరిగిన జన్మభూమి సభల్లో పింఛన్లు, రేషన్‌కార్డులు, గృహాల కోసం అధికారులను ప్రజలు నిలదీశారు. ★ గుమ్మలక్ష్మీపురం మండలం ఇరిడి పంచాయతీలో బోయ, వాల్మీకలను ఎస్టీ జాబితాలో చేర్చొద్దని, పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని నిరసన చేపట్టారు. ★ గరుగుబిల్లి మండలం ఉద్దవోలులో పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని గ్రామస్తులు నిరసన తెలిపారు. ★ గరివిడి మండలంలోని కొండలక్ష్మీపురం గ్రామంలో మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపులో జాప్యంపై అధికారులను గ్రామస్తులు ప్రశ్నించారు.

ఈ చిత్రం చూడండి.. శవయాత్రలా ఉంది కదూ! ఇదేంటి చెంబుకు అంతిమయాత్ర ఏమిటని అనుకుంటున్నారా!! ఒక్కసారి వివరాల్లోకి వెళ్లితే.. స్వచ్ఛ జిల్లా సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టరు చొరవతో గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు సాగుతున్నాయి. ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దడంలో విద్యార్థులు సైతం భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు ఈ మేరకు గురువారం సాయంత్రం చీపురుపల్లిలో సత్యరామ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అవగాహన కార్యక్రమంచేపట్టారు. ప్రధానాచార్యులు జీపీ జగదీష్ సూచనలతో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి టి.ముకుందరావు ఆధ్వర్యంలో చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకుని చెంబును తరిమేయాలని, ఆత్మగౌరవాన్ని పెంచుకుందామంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. పట్టణంలో గాంధీ మార్కెట్, విజయనగరం ప్రధాన రోడ్డు, మూడు రోడ్ల కూడలి, సామాజిక ఆసుపత్రి రహదారి మీదుగా కస్పావీధి వరకు చెంబుకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ ర్యాలీలో విద్యార్థులతో కలిసి మండల అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం



చెంబుకు పాడెకట్టి శవయాత్ర నిర్వహిస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు



ఓటీపీ అంటారు.. టోపీ పెడతారు

ఈ నేరాలకు అడ్డా జార్ఖండ్‌లోని జమతాదార్ అనే ప్రాంతం. కొంతమంది సాఫ్ట్‌వేర్ నిపుణులంతా ఇక్కడికి చేరుకొని ఈ కేంద్రం వేదికగా నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. బెంగుళూరు, దిల్లీ, కోల్‌కత్తా, హైదరాబాద్ ఇలా కొన్ని చోట్ల నుంచి ఇక్కడికి చేరుకొని ఇటువంటి నేరాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో అక్కడి జార్ఖండ్ ప్రభుత్వం సైబర్ నేరాల నియంత్రణ కోసం ప్రత్యేకంగా ఒక ఐపీఎస్ అధికారిని నియమించిందంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దేశ వ్యాప్తంగా అన్ని చోట్ల నమోదైన సైబర్ కేసుల సమాచారాన్ని ప్రత్యేక విచారణ అధికారి బృందం సేకరించే పనిలో ఉంది. తెలుగు రాష్ట్రాల్లో ఆర్థిక నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టగా, సైబర్ నేరాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది.

న్యూస్‌టుడే, విజయనగరం నేరవార్తా విభాగం

- ఆందోళన కలిగిస్తున్న సైబర్ నేరాలు
- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసు వర్గాలు
- నమోదైన కేసులపై దృష్టి

హలో.. సన్యాసిరావా..? మేము ఫలానా బ్యాంకు నుంచి మాట్లాడుతున్నాం. మీ బ్యాంకు ఖాతా ఆధార్‌తో అనుసంధానమైందా..?, మీ క్రెడిట్ కార్డు పాస్‌వర్డు మార్చుకున్నారా..? అంటూ మాటలు కలుపుతారు. లేదు సార్.. అంటూ ఇటు నుంచి సమాధానం రాగానే అయితే ఒక పనిచేయండి, మీ చరవాణి(సెల్)కు ఒక నెంబర్ వస్తుంది. అది మాకు చెబితే మీరు బ్యాంకుకు రాకుండానే పనైపోతుందని సెలవిస్తారు. అలా చరవాణికి వచ్చిన ఓటీపీ నెంబర్ కనీసం మూడు సార్లు అడుగుతారు. అంతే ఈ లోగా అక్కడ ఖాతాలో డబ్బులు మాయమైపోతాయి. ఆఖరిలో ఓటీపీ నెంబరు బదులు. ఖాతా నుంచి రూ.లక్ష డ్రా అయ్యిందంటూ ఒక సంక్షిప్త సమాచారం వస్తుంది. ఇక లబోదిబోమనడం బాధితుడి వంతు ఇది ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాల తీరు.

సైబర్ నేరాల బారిన పడుతున్న బాధితుల సంఖ్య చాలానే ఉంటుంది. అయితే కొందరు ఫిర్యాదు చేయగా, మరికొందరు సిగ్గుతో ఊరుకుంటున్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా మధ్యతరగతి, నిరుపేద, విశ్రాంతి ఉద్యోగులు, మహిళలే లక్ష్యంగా ఈ కేటుగాళ్లు వల వేస్తున్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఏ బ్యాంకు అయినా, సరే నేరుగా ఫోన్ చేసి సమాచారం తీసుకోదని, ఏదైనా సమాచారం అవసరమైతే బ్యాంకుకు ఒకసారి వచ్చి కలవమని చెబుతుందే తప్ప.. ఫోన్‌లో ఎటువంటి సమాచారం అడగదని పోలీసులు అంటున్నారు. అలా ఎవరైనా అడిగితే కచ్చితంగా అనుమానించాల్సిందేనని అంటున్నారు. ఓటీపీ నెంబర్ అని నాలుగు అంకెలతో ఒకటి వస్తుంది. దానిని మూడు, నాలుగు సార్లు అడుగుతారు. అలా చెబుతున్న సమయంలోనే ఖాతాలో ఉన్న సొమ్ము మాయమైపోతుంది. అలా అని ఏదో వెయ్యి, రెండువేలతో సరిపెట్టుకోరు. కనీసం రూ. 20వేలు నుంచి లక్షల్లో లాగేస్తూ కేటుగాళ్ల బారిన పడిన బాధితులు చెబుతుంటే పరిస్థితి ఏమై ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

నమోదైన కేసులు: జిల్లాలో అధికారికంగా నమోదైన కేసులు ఇలా ఉన్నాయి. అనధికారికంగా చాలానే ఉన్నాయి.

సంవత్సరం	నమోదైన కేసులు
2016	27
2017	19

అవగాహనతోనే కళ్లెం:



సైబర్ నేరాలకు ఎటువంటి ఆధారం ఉండదు. నేరం జరిగిపోయిన తర్వాత కేసు కడితే దానిని ఛేదించడానికి చాలా సమయం పడుతుంది. ఎవరైనా సరే ఇటువంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలి. చరవాణికి ఫోన్ చేసినా, సమాచారం పెట్టినా నెంబర్లు చెప్పరాదు. అప్రమత్తమై వెంటనే సదరు బ్యాంకు అధికారులను సంప్రదించాలి. ఇలా వీటి బారిన పడిన బాధితులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయొచ్చు.

– జి.పాలరాజు, ఎస్పీ–విజయనగరం

గణాంకాలతో రాణింపు అందుకే ఈ గుర్తింపు

- క్రికెట్ స్కోరర్లుగా రాణిస్తున్న జిల్లా యువకులు
- అంపైరింగ్‌లోనూ గుర్తింపు
- సరదాగా నేర్చుకుంటే ఉపాధి చూపెట్టింది

క్రికెట్ ఆడటం ఒక ఎత్తు, వాళ్లు ఎలా ఆడారు..? ఎంత స్కోరు చేశారు...?పరుగులు చేసి ఎవరి చేతిలో ఔటయ్యారు..? ఎవరెన్ని వికెట్లు తీశారు.. ఇలా అన్ని విషయాలు తెలియాలంటే ఎవరో ఒకరు ఆ మ్యాచ్‌ను దగ్గరి నుంచి గమనిస్తూ వివరాలు నమోదు చేయాలి. ఏ మాత్రం తేడా వచ్చినా ఫలితాలు తారుమారు అవుతాయి. ఇలా స్కోరర్లుగా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ గుర్తింపు పొందుతున్నారు జిల్లాకు చెందిన పలువురు యువకులు.

– న్యూస్‌టుడే, విజయనగరం క్రీడలు

స్కోరు వేయడమంటే ఆషామాషి వ్యవహారం కాదు. సరదాగా ఆడే ఆటలో ఎన్ని తప్పులు చేసినా.. ఎవరు రాసినా ఒప్పుకుంటారేమో కానీ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో జరిగే మ్యాచ్‌లకు మాత్రం తగిన అర్హతలు ఉండాల్సిందే. ఏ మాత్రం అర్హత లేకుండా వేసినా ఫలితం తారుమారైనా జట్ల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం వచ్చే అవకాశాలు ఉండకపోవు. క్రికెట్ సంఘం వివిధ దశల్లో పెట్టే పరీక్షల్లో ఉత్తీర్ణత బట్టి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అవకాశాలు కల్పిస్తారు.



బీటెక్ పూర్తిచేసి



గుంటూరులో ఈ ఏడాది నిర్వహించిన ఏసీఏ స్కోరింగ్ పరీక్షలో ఎస్. రాకేష్ రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో నిలిచారు. బీ టెక్ చేసిన రాకేష్ విజయనగరం పట్టణం జొన్నగుడ్డికి చెందిన యువకుడు. తండ్రి గురునాథ్ ఎల్ఐసీ ఏజెంట్ కాగా, తల్లి జానకీదేవి గృహిణి. జోన్ మ్యాచ్‌లతో పాటు జిల్లా స్థాయి మ్యాచ్‌లకు స్కోరర్‌గా సేవలందిస్తున్న రాకేష్ జిల్లా స్థాయి అంపైరింగ్‌లో కూడా ప్రావీణ్యం ఉంది.

బీసీసీఐ 'తోట'లో విజయ్

అంతర్జాతీయ స్థాయిలో స్కోరర్‌గా విజయనగరం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తొలి యువకుడు తోట విజయ్. తండ్రి సాంబశివరావు విశ్రాంతి హెడ్ కానిస్టేబుల్, తల్లి లక్ష్మి గృహిణి. కొణిసి వీధిలో నివాసం ఉండే విజయ్ తొలి రోజుల్లో స్కోరు వేయడం సరదాగా నేర్చుకున్నారు. ఆ తర్వాత దినచర్యలో ఒక భాగమైంది. 2012లో భారత క్రికెట్ సంఘం (బీసీసీఐ) నిర్వహించిన జాతీయ స్థాయి స్కోరర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అంతర్జాతీయ స్థాయిలో పది, ఐపీఎల్‌లలో 15, టెస్టు మ్యాచ్‌లలో ఒకటి, వన్డేల్లో ఎనిమిది వరకు స్కోరర్‌గా సేవలందించారు. అంతేకాదు బీసీసీఐ లెవల్-1 అంపైరింగ్‌లో విజయ్ అర్హత సాధించి అనేక మ్యాచ్‌లలో అంపైరింగ్ కూడా చేశారు.

రాష్ట్ర స్థాయిలో సంతోష్ నాయకో



ఈ ఏడాది మొదట్లో నిర్వహించిన ఏసీఏ స్కోరింగ్ పరీక్షలో విజయనగరం పట్టణం శ్రీనివాస్‌నగర్ కాలనీకి చెందిన సంతోష్ నాయకో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు. బీ-టెక్ చదివిన సంతోష్ అనధికార మ్యాచ్‌లు ఎన్నింటికో అంపైరింగ్, స్కోరర్‌గా సేవలందిస్తున్నారు. అయితే అధికారికంగా మాత్రం ఈ ఏడాది నుంచే ప్రస్థానం మొదలపెట్టారు. అప్పటి నుంచి జోన్ మ్యాచ్‌లకు స్కోరర్‌గా వెళ్తున్నారు. తండ్రి సాయికుమార్ ట్రెజరీ ఉద్యోగి కాగా, తల్లి ఉమాదేవి గృహిణి. జిల్లా స్థాయిలో అంపైరింగ్ చేయడానికి కూడా అర్హత సాధించిన సంతోష్ ఇప్పటి వరకు అనేక మ్యాచ్‌లలో పాల్గొన్నాడు.

ఈ డబ్బులతోనే చదువు



విజయనగరం హుక్కుంపేట ప్రాంతంలో నివాసం ఉండే బి.ఈశ్వర ప్రసాద్(సాయి) 2014లో ఆంధ్ర క్రికెట్ సంఘం నిర్వహించిన స్కోరింగ్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. ప్రస్తుతం ఎంఆర్ కళాశాలలో(ఏ) డిగ్రీ చదువుతున్న సాయి స్కోర్ వేయడం ద్వారా వచ్చిన డబ్బులతోనే పుస్తకాలు కొనుక్కోవడం, ఇతర ఖర్చులు చూసుకుంటూ వస్తున్నాడు. సాయి సొంత ఊరు గజపతినగరం మండలం. తండ్రి శంకరరావు, తల్లి వెంకటలక్ష్మి. నిరుపేద కుటుంబం నుంచి వచ్చాడు. 2011 నుంచి స్కోర్ వేయడం మొదలుపెట్టినప్పటికీ అధికారికంగా గుర్తింపు మాత్రం 2014 నుంచి పొందారు. 2015లో విజ్జీ మైదానంలో జరిగిన మూడు రాష్ట్రస్థాయి మ్యాచ్‌లతో ప్రస్థానం మొదలుపెట్టి 2016లో డాక్టర్ పీవీజీ రాజు(నార్త్‌జోన్) స్పోర్ట్స్ కాంప్లెక్సులో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌కు, 2017లో గుంటూరులో జరిగిన ఒక రాష్ట్రస్థాయి మ్యాచ్‌కు స్కోరర్‌గా సేవలందించారు.

భళా.. భవ్య



ఆ చిన్నారి చేయి కదిపితే చక్కటి చిత్రాలు జాలువారుతాయి. దేవుడి చిత్రమైనా.. ప్రకృతి సౌందర్యమైనా.. ఆమె కలం నుంచి ప్రాణం పోసుకుంటాయి. చిన్నతనంలోనే చిత్రలేఖనంలో రాణిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటోంది విజయనగరంలోని కామాక్షినగర్‌కు చెందిన కట్లమూడి భవ్యతేజ. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న ఆమెకు చిన్నతనం నుంచి బొమ్మలు వేయడమంటే ఆసక్తి. దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడు కావడంతో తన ప్రతిభకు మరింతగా పదును పెట్టుకుంటోంది. పోటీలకూ హాజరవుతూ బహుమతులు సాధించడమే కాకుండా అందరి ప్రశంసలు అందుకుంటోంది. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్



పచ్చదనం.. ఆహ్లాదం.. ఆరోగ్యం



రామానంద్ నగర్‌లో ఓ ఇంటిముందు పచ్చదనం

ఈ చిత్రాల్లో పచ్చదనం చూస్తే ఎవరికైనా మనసు పరవశించి పోవాల్సిందే. ఆహ్లాదకర వాతావరణం కోసం మొక్కల పెంపకంపై శ్రద్ధకు గృహిణులు, విద్యాలయాల నిర్వాహకులు శ్రమను జోడించారు. వాటిని సంరక్షిస్తూ అందమైన పరిసరాలను తీర్చిదిద్దుతున్నారు. కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన గాలిని పొందేందుకు ఇలా కొందరు తమ ఇళ్లను స్వర్గసీమలుగా మార్చుకుంటున్నారు. ఆ దిశగా విద్యాలయాల్లోనూ అడుగులు పడుతున్నాయి. అందుకు పార్వతీపురంలో కనిపించే హరితవనాలే నిదర్శనం. ఉదయం, సాయంత్రం మొక్కలను సంరక్షిస్తూ మానసిక ప్రశాంతతతో పాటు ఆహ్లాదం, ఆరోగ్యం బాగుంటుందని గృహిణి సీహెచ్.రాముడమ్మ అభిప్రాయపడ్డారు. ఇక్కడి ఎస్వీడీ కళాశాల ప్రాంగణంలో 250 రకాల పూలు, 25 జాతుల పండ్ల మొక్కలతో పాటు మరో 30 పొట్టి మొక్కలను పెంచుతున్నారు. ప్రిన్సిపల్ సీహెచ్.చలపతిరావు ఆధ్వర్యంలో పచ్చదనానికి విద్యార్థులు, అధ్యాపకులు శ్రమిస్తున్నారు. గిరిజన సంక్షేమ గురుకులం, ఐటీడీఏతో పాటు ప్రభుత్వ శాఖల కార్యాలయాల ఆవరణల్లోనూ మొక్కల పెంపకానికి అధికారులు చొరవ చూపుతున్నారు. ఇక పట్టణంలో వందలాది ఇళ్లల్లో పచ్చదనం కనువిందు చేస్తోంది. ఇది మంచి పరిణామమని పర్యావరణ నిపుణులు పేర్కొంటున్నారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం



గిరిజన గురుకులం ఆవరణలో పచ్చదనం



ఎస్వీడీ కళాశాల వరండాలో పొట్టి మొక్కలు



కళాశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలు

మొహమాటం అవసరం లేదు

- కౌమార బాలికల ఆరోగ్యానికి మరో అడుగు
- విద్యాలయాల్లో బృందాల నియామకం, శిక్షణ



శిక్షణ పొందిన విద్యార్థినులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: కౌమార దశలోకి అడుగు పెట్టిన బాలికలు అవగాహన లోపంతో అనేక రుగ్మతలకు గురవుతున్నారు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ఇందులో భాగంగా లెప్రా సొసైటీకి అవగాహన పర్చే బాధ్యత అప్పగించింది. ఈ సంస్థ వాష్ అనే ప్రాజెక్టును అమలు చేస్తూ ఆరోగ్యం మెరుగుకు ఎటువంటి విధానాలు అవలంబించాలో....ఏయే జాగ్రత్తలు పాటించాలో బాలికలకు అవగాహన కల్పిస్తున్నారు.

జిల్లాలోని 33 కస్తూర్బాలతో పాటు అంగన్ వాడీలు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, కమ్యూనిటీ కేంద్రాల్లో లెప్రాసొసైటీ వాష్ ప్రాజెక్టును అమలు చేస్తోంది.. విజయనగరం డివిజన్‌లో గతంలో శిక్షణ పూర్తయ్యింది. ఇటీవల పార్వతీపురం డివిజన్‌లోని కేజీబీవీ విద్యార్థినులకు ప్రాంతీయ ఆసుపత్రిలో శిక్షణ అందించారు. ఒక్కో కేజీబీవీ నుంచి నలుగురు చురుకైన విద్యార్థినులను గుర్తించారు. వారిని బృందంగా ఏర్పాటు చేశారు. బహిష్టుల సమయంలో యుక్త వయస్సు బాలికలు ఏఏ జాగ్రత్తలు పాటించాలి, వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకత తదితర అంశాలను వివరించారు.

ఉద్దేశం ఏమిటంటే : యుక్త వయస్సులోని బాలికలు సిగ్గువల్ల ఆరోగ్య సమస్యలు బయటకు చెప్పరు. ఈవిషయాన్ని గుర్తించి పాఠశాల, కేజీబీవీ తదితర చోట్ల నలుగురు చురుకైన విద్యార్థినులకు శిక్షణ ఇచ్చి అవగాహన పరిస్తే వీళ్లు మిగతా యువతను చైతన్యపరుస్తారు.



"గ్రామీణ ప్రాంతాల్లోని యుక్తవయసు బాలికలు ఇంటిలో వాళ్లకు సైతం సమస్యలు తెలియజేసేందుకు ఇబ్బంది పడతారు. అదే సమ వయస్సు వారితో మాత్రం మనసు విప్పి మాట్లాడతారు. ఈ విషయాన్ని గుర్తించే కౌమార బాలికలనే బృందాలుగా ఏర్పాటుచేసి శిక్షణ ఇస్తున్నాం."

– ఎంఎన్‌బీరాజు, ప్రోగ్రాం సమన్వయకర్త, విజయనగరం

బిందువే బంధువై..



బిందుసేద్యంతో సాగవుతున్న అరటి తోట

రాయితీలు ఇలా..:

రైతులు	రాయితీ వివరాలు
★ ఎస్సీ, ఎస్టీ సన్న, చిన్నకారు రైతులు	రూ.2 లక్షల వరకు బిందు సేద్యం పరికరాలు, శత శాతం రాయితీపై, ఒక కుటుంబానికి 5 ఎకరాలకు మించకుండా
★ ఇతర కులాల సన్న, చిన్నకారు రైతులు	రూ.2 లక్షల రాయితీ వరకు బిందు సేద్యం పరికరాలు 90 శాతం రాయితీపై, ఒక కుటుంబానికి 5 ఎకరాలకు మించకుండా
★ 5 ఎకరాలకు పైబడిన రైతులు	రూ.2.80 లక్షల వరకు 70 శాతం రాయితీపై, 10 ఎకరాలకు మించకుండా
★ 10 ఎకరాలకు పైబడిన రైతులు	రూ.4 లక్షల రాయితీ వరకు 50 శాతం రాయితీపై, ఒక్క కుటుంబానికి భూచట్ట పరిమితి మించకుండా

కురవాల్సిన సమయంలో వర్షాలు లేక.. కురిసిన నీటిని సద్వినియోగం చేసుకోలేక రైతులు ఏటా వ్యవసాయంలో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. పంటకు అవసరమైన సమయంలో నీటి తడులు అందక నష్టపోయిన సందర్భాలూ ఉన్నాయి. వీటిని అధిగమించడానికి ప్రభుత్వం తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేయడానికి బిందు సేద్యాన్ని ప్రోత్సహిస్తోంది. రైతులు కూడా ఇటువైపు మొగ్గు చూపుతూ ఫలితాలు రాబట్టుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం వ్యవసాయ విభాగం

- సూక్ష్మ సేద్యంతో అధిక దిగుబడులు
- ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతులు ముందుకు
- ప్రతికూల పరిస్థితుల్లో ఎంతో లాభం..

ఎన్నో ప్రయోజనాలు

★ సాగునీటి ఆదా, భూగర్భ జల వనరుల పొదుపు, అధిక పంట దిగుబడిని పొందవచ్చు.
★ ఇసుక నేలలకు, ఎగుడు దిగుడు భూములను కూడా సాగులోనికి తీసుకురావచ్చు.
★ విద్యుత్తు వినియోగం పొదుపు అవుతుంది.
★ నీటిలో కరిగే పోషక పదార్థాలు, రసాయనక ఎరువులు బిందుసేద్యం ద్వారా మొక్క వేళ్ల దగ్గరకు ఇవ్వడం వల్ల ఎరువుల వినియోగ సామర్థ్యం 80-90 శాతం పెరుగుతుంది. సాధారణంగా వేసే ఎరువు కన్నా 30 శాతం ఆదా అవుతుంది.
★ అన్ని రకాల పొలం పనులకు కూలీ ఖర్చు తగ్గుతుంది. కలుపు సమస్య లేకుండా ఉంటుంది.
★ పంట దిగుబడితో పాటు నాణ్యత పెరుగుతుంది.

రెండింతలు లాభం..



సాంప్రదాయ పద్ధతుల్లో 1.25 ఎకరాల్లో టిష్యూకల్చర్ అరటి పంటను సాగు చేశాను. ఎకరానికి రూ.లక్ష వరకు ఖర్చు అయ్యింది. 20 టన్నుల దిగుబడి వచ్చింది. మొత్తం పంటంతా విక్రయించగా రూ.2 లక్షలకు వచ్చింది. నికరంగా రూ.లక్ష లాభం చేకూరింది. అధికారుల సూచన మేరకు ఏపీఎంఐపీ ద్వారా రాయితీపై బిందుసేద్యం పరికరాలను అరటి తోటకు అమర్చాను. ఈ పద్ధతిలో సాగు చేపట్టడం ద్వారా నీటి ఆదాతో పాటు 28 టన్నుల దిగుబడి వచ్చింది. రూ.80 వేలు ఖర్చయ్యాయి. పంట విక్రయించగా రూ.2.80 లక్షలు వచ్చింది. నికరంగా రూ.2 లక్షల ఆదాయం సమకూరింది. అదనంగా రూ.లక్ష ఆదాయం వచ్చింది. 40 శాతం ఆదాయం మిగులుతుంది. గత ఏడాది సంక్రాంతి సంబరాల్లో ఉత్తమ రైతు పురస్కారం కూడా అందుకున్నాను.

– వి.రామునాయుడు, వెంపడం, పూసపాటిరేగ మండలం

ఏఏ పంటలకు..

జిల్లాలో మామిడి, జీడిమామిడి, అరటి, కొబ్బరి, ఆయిల్ పామ్, సపోట, జామ, చెరకు, ప్రత్తి, మల్బరీ, కూరగాయల పంటలకు వినియోగించుకోవచ్చు.

బిందుసేద్యం సాగు, నిధులు ఖర్చులను చూస్తే..

సంవత్సరం	హెక్టార్లు	నిధులు ఖర్చు (రూ.లక్షలు)
2014-15	633.20	324.69
2015-16	1010.36	551.55
2016-17	1487.76	840.92
2017-18	928.40	520.25

అవగాహన కల్పిస్తున్నాం..



బిందుసేద్యంపై గ్రామాల్లో రైతాంగానికి కరపత్రాలు, గోడపత్రికల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. బిందుసేద్యం నిర్వాహణ, నీటిలో కరిగే పోషకాల యాజమాన్యాలపై రైతులకు క్షేత్ర సందర్శనకు తీసుకువెళ్లి బిందుసేద్యం వినియోగిస్తున్న రైతు క్షేత్రంలోనే చూపించి వివరిస్తున్నాం. చిన్న, సన్నకారు రైతులకు ఎక్కువగా అవగాహన కల్పిస్తూ చైతన్యవంతులు చేసేందుకు కృషి చేస్తున్నాం.

– కె.మన్మథరావు, సహాయ పథక సంచాలకులు

అదనపు ఆదాయం...



మొక్కజొన్న పంటను 2.22 ఎకరాల్లో సంప్రదాయ పద్ధతుల్లో సాగు చేశాను. సాగు ఖర్చు రూ. 10,160 ఖర్చయ్యింది. పంట మొత్తం విక్రయించగా రూ.33,750 వచ్చింది. సాగు ఖర్చు పోను రూ.23,590 ఆదాయం చేకూరింది. ఇదే పంటకు బిందుసేద్యం అమర్చగా సాగు ఖర్చు 5,900 అయ్యింది. పంట మొత్తం అమ్మకం చేపట్టగా రూ.48,600 ఆదాయం వచ్చింది. పెట్టుబడి ఖర్చులు పోను రూ.42,700 ఆదాయం వచ్చింది. నీటి ఆదా కూడా అయ్యింది. రోజుకు 4 గంటల సమయం గొట్టపుబావి ద్వారా నీటిని పంటకు కాలువల ద్వారా తరలిస్తే అర ఎకరం పంట తడిచేది. బిందుసేద్యం ద్వారా రెండున్నర ఎకరాల్లో పంటకు నీరు అందుతుంది. ఎంతో లాభదాయకంగా ఉంది.

– మంగి ఆదినారాయణ, బాగువలస, గరివిడి మండలం



బిందుసేద్యంతో మొక్కజొన్న పంట సాగు

JUNIOR INTER
Chemistry

ప్రతిభ

One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithms & square root based calculations for excellent score.

What is 'Compressibility factor'?

States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2}nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{\pi M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of CO_2 = 30.98°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A. \frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

Z = 1. $\quad Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume,

T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2H_2O_2 \rightarrow 2H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O_2}$ C) $O\underline{F_2}$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

$2x + 7(-2) = -2$

$\therefore x = 6$

b) $Ca\underline{O_2}$

$+2 + 2x = 0$

$\therefore x = -1$

(c) $O\underline{F_2}$

$x + 2(-1) = 0$

$x = +2$

d) $K_2\underline{Mn}O_4$

$2(+1) + x + 4(-2) = 0$

$\therefore x = +6$

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2N_2$

$N_1 = \frac{V_2N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

$= 0.5$ N



Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of 0.1 M $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of $\Delta G°$?

A: $\Delta G° = -2.303\ RTlog\ K_c$

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: **Entropy:** The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atm pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

$= -778$ K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2(g) + 3H_2(g) \rightleftharpoons 2NH_3(g)$



Writer:
ANS Sankara Rao
Subject Expert

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3(s) \rightleftharpoons CaO(s) + CO_2(g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HCl aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{36.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

$pH = -\log[H^+]$

$pH = -\log[5 \times 10^{-2}] = -[\log 5 + \log 10^{-2}]$

$= -[0.6990 - 2] = 1.3010$

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}(10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

$pOH = -\log[OH^-] = -\log[1.1 \times 10^{-7}] = 6.96$

$\therefore pH = 14 - pOH = 14 - 6.96 = 7.04$

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

$pOH = -\log[OH^-] = -\log[10^{-1}] = -(-1) = 1$

$pH = 14 - pOH = 14 - 1 = 13$

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration

$pH = -\log[H^+]$

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its Pk_b is 4.8

A: $pOH = pk_b + \log\frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log\frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

$\therefore pH = 14 - pOH$

$= 14 - 5.8 = 8.2$

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic $AlCl_3$, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: **Acidic:** $CuSO_4$ & $AlCl_3$

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net

BANK EXAMS
REASONING

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D
3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F
5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.



Writer:
G.Shashi Kumar
Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <
3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <
5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥
4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D
2) D $ F # A $ L # K % B
3) M $ F @ D @ B # K ★ A
4) D % Q $ F # A @ B @ T
5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap
3) pap map cap 4) map zap nap
5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal
2) people goal happiness
3) successful depends focus
4) goal depends happiness
5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD
3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&
3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

అసంపూర్తి ప్రాజెక్టులు పూర్తి చేయాలని తీర్మానం

గుర్ల(మెంటాడ), న్యూస్‌టుడే: గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి అసంపూర్తిగా నిలిచిపోయిన గుర్లగెడ్డ మినీ జలాశయం పనులు పూర్తి చేసి ఆయకట్టు రైతుల సాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ గుర్ల గ్రామంలో గురువారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు తీర్మానించారు. గుర్లగెడ్డ మినీ జలాశయంనకు సుమారుగా రూ.4.5కోట్లు వెచ్చించినప్పటికీ కాలువల పనులు జరుగక, సాగునీరు అందక సుమారు 15 సంవత్సరాల నుంచి అసంపూర్తిగా నిలిచిపోయిందని, దాని కారణంగా ఆయకట్టు రైతులు సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో పలు పర్యాయాలు నీటి పారుదలశాఖ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకుండా పోయిందని వారన్నారు. గుర్లగెడ్డ మినీ జలాశయం ప్రధాన మట్టికట్టను పొడిగించాలని కూడా ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో తీర్మానాలను తగు పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రజాసంఘాల, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు చెప్పారు. ఈ సమావేశం వ్య.కా.సం. జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి రాములు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప ఎంపీపీ చలుమూరి వెంకటరావు అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో నీటిపారుదలశాఖ డీఈఈ రాజకుమారి, ఏపీ రైతు సంఘం అధ్యక్షులు బుద్ధరాజు రాంబాబు, గ్రామ ఉప సర్పంచి పల్లి అప్పలనాయుడు, జేవీవీ నాయకులు లక్ష్మణరావు, అప్పలనాయుడు, ఆయకట్టు పరిధిలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్తు ఉద్యోగ సంఘాల మద్దతు కోరిన ఐకాస

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు ఒప్పంద కార్మికుల ఐక్యవేదిక అన్ని విద్యుత్తు ఉద్యోగ సంఘాల మద్దతు కోరుతుందని ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.రామకృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా గురువారం వైకాపా విద్యుత్తు ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు బీకేవీ ప్రసాద్‌ను కలిసి మద్దతు కోరారు. వీఎల్‌వీఆర్ సంతోష్, వి.శ్రీనివాసరావు, ఎన్.రాంబాబు తదితరులు ఉన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామా
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామా
08:00 క్రిరాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 డీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస – (ఉ.6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
★ సుఖజీవనం (ఉ.10:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్‌డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్‌డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్‌డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ ఛీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్లకూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

GEMINI: **ఉదయం:** 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO: **ఉదయం:** 06-00 ది నెక్ట్స్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌స్పెక్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్మర్ఫ్స్: ది గ్రేట్ గుడ్.

నువ్వు సాగులో జాగ్రత్తలు

వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు: గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంధ్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రాములు కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు: ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంధ్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు: ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంధ్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.



– న్యూస్‌టుడే, జీలుగుమిల్లి

ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు

ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీనివల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

★ మొక్కజొన్న జల్లు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.
★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.
★ పొద్దుతిరుగుడులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.
★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

మూడో నేత్రం తెరవాల్సిందే!

- సీసీ కెమేరాలు ఏర్పాటు చేయని వారికి నోటీసులు
- శాంతిభద్రతల పరిరక్షణలో కీలకమంటున్న పోలీసులు
- వంద మంది గుంపుగా వెళ్లేచోట ఉండాల్సిందే!



కొన్ని చోట్ల సీసీ కెమెరాలు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే

● రాజమండ్రి.. ప్రశాంతతకు మారుపేరు. అటువంటి ప్రాంతంలో ఇటీవల ఓ ప్రార్ధనా మందిరంలో హత్య జరిగింది. ఇందులో ఏసీలున్నాయి, టేపు రికార్డర్లు ఉన్నాయి, సౌండ్ బాక్సులు ఉన్నాయి. కానీ సీసీ కెమేరాలు లేనట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇక్కడికి ఎవరు వస్తున్నారు..? అనేది తేలాలంటే సీసీ కెమేరా ఉంటే కొంత వరకు నిందితులను పట్టుకోవడానికి దోహదపడేదని పోలీసుల ఆకాంక్ష

● ఇటీవల విజయనగరం పట్టణంలోని ఒక యువతి ఆత్మహత్య చేసుకొంది. తనను కొంతమంది తాళ్లతో కట్టి..అత్యాచారం చేసి చంపేందుకు ప్రయత్నించారని తొలుత ఆమె తెలిపింది. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచనలం కలిగించింది. తీరా చూస్తే ఆ అమ్మాయే ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. పెట్రోల్ కొనుక్కొని వెళ్లిన సీసా ఘటనా ప్రాంతంలో దొరకడం, దానిపై ఆమె వేలిముద్రలు సైతం లభించాయి. ఇది ఆత్మహత్యేనని తేల్చేందుకు ఒకే ఒక్క ఆయుధం ఆ అమ్మాయి వెళ్లే దారిలో ఏడు సీసీ కెమేరాలు ఉండటం. అందులో ఆమె పెట్రోల్ కొనుక్కోని వెళ్లడం వంటి దృశ్యాలు నిక్షిప్తమయ్యాయి. పోలీసుల కేసు ఛేదించడానికి సీసీ కెమేరాలు కొంత సహాయపడ్డాయని చెప్పవచ్చు.



పెట్రోల్ బంకులో పెట్రోల్ కొనుక్కుంటున్నట్లు నిక్షిప్తమైన అశ్వని (దాచిన చిత్రం)

ఇలా చాలానే ఉన్నాయి: కెమేరాలు ఉండటం వల్ల కలిగే లాభం, లేకపోతే జరిగే నష్టం ఏమిటి..? అనేది పై రెండు ఘటనలు చూస్తే తెలుస్తోంది. ప్రజా భద్రత చట్టం ప్రకారం వందమంది దాటి ఉన్న ప్రతీ చోట కచ్చితంగా సీసీ కెమేరాలు ఉండాల్సిందేనని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. అలా లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. బడి కావచ్చు, గుడి కావచ్చు, ఆసుపత్రి కావచ్చు, వాణిజ్య సముదాయం కావచ్చు. ఎక్కడైనా వందమంది దాటి ఉన్న ప్రాంతంలో సీసీ కెమేరాలు ఉండాలన్న నిబంధనతో పోలీసులు కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే కొందరికి నోటీసులు సైతం జారీ చేశారు.

నిఘా నేత్రంలోకి జిల్లా: ఇప్పటికే చాలా చోట్ల వీటిని ఏర్పాటు చేశారు. 720కు గాను 300పైనే బిగించారు. ఫిబవరి నాటికి అన్నీ బిగించి కమాండ్ కంట్రోల్ రూమ్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నారు. ఇవి ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసేవి కాగా, ఇవిగాకుండా వ్యక్తిగతంగా కొందరు కొనుగోలు చేసుకోవాలని, వాణిజ్య సముదాయాలు ఉన్న వారు సైతం కొనుగోలు చేసుకోవాలని పోలీసులు చెబుతున్నారు. వీటి ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ సులభతరమవుతుందని పోలీసుల ఆకాంక్ష. ట్రాఫిక్ ఉల్లంఘన, దొంగతనాల నిర్మూలన, వ్యక్తుల నడవడిక ఇలా ప్రతి అంశంపై దృష్టిసారించడానికి దోహదపడతాయని అంటున్నారు.

జిల్లాలో చోటు చేసుకున్న కొన్ని ఘటనలు

అంశం	2015	2016	2017
కొట్లాటలు, దొమ్మీలు	720	689	544
ఆస్తుల దొంగతనాలు	428	382	307
ఆర్థిక నేరాలు	155	120	93
మహిళలపై జరిగిన దాడులు	553	543	407

వ్యక్తిగత స్వేచ్ఛకు అడ్డు కాదు: ఇళ్లల్లో దొంగతనాలు నిర్మూలన కోసం సీసీ కెమేరాల ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. దీనికిగాను ఎల్‌హెచ్ఎంఎస్ అనే సాఫ్ట్‌వేర్‌ను సైతం తీసుకువచ్చారు. ఎవరైనా ఊరు వెళ్లేటప్పుడు ముందుగా సమాచారం ఇస్తే వారి ఇళ్ల వద్ద వీటిని రహస్య ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తారు. వాటికి ఒక అలారం ఉంటుంది. ఆ ఇంటి చుట్టూ ఎవరైనా తిరిగితే అలారం ఇచ్చే సమాచారం ఆధారంగా పోలీసులు అప్రమత్తమై అక్కడికి చేరుకుంటారనే ఉద్దేశంతో దీన్ని తీసుకువచ్చారు. అయితే జిల్లాలో చాలా మంది వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం వాటిల్లుతుందన్న ఉద్దేశంతో ముందుకు రావడం లేనట్లు తెలుస్తోంది.

నేరాలకు పాల్పడిన వారిపై హిస్టరీ షీట్లు: వివిధ నేరాలకు పాల్పడిన వారిపై నిరంతర నిఘా ఏర్పరిచేందుకుగాను 164 మందిపై సస్పెక్ట్ షీట్లను, మరో 18 మందిపై రౌడీ షీట్లను పోలీసు శాఖ నూతనంగా తెరిచింది. 105 మంది నేరస్తులు మళ్లీ మళ్లీ నేరాలకు పాల్పడుతున్నట్లుగా గుర్తించి వారిపై నిఘ ఏర్పాటు చేస్తూ చర్యలు తీసుకున్నారు.



ప్రశాంతంగా ఉంచడమే మా పని: ప్రజలను ప్రశాంతంగా ఉంచడమే మా విధి నిర్వహణలో ప్రథమ కర్తవ్యం. అందుకోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. సీసీ కెమేరాలు వల్ల ఉపయోగమే తప్ప..నష్టం ఉండదు. ఎవరి వ్యక్తిగతానికి భంగం కలిగించే ప్రయత్నం ఎప్పుడూ చేయం. ప్రజా భద్రత చట్టం ప్రకారం కచ్చితంగా ఉండాలన్న నిబంధన సైతం ఉంది. వారంతట వాళ్లే దూరదృష్టితో వచ్చి సహకరిస్తే బాగుంటుందన్న కోణంలో కోరుతున్నాం. త్వరలో సీసీ కెమేరాలను అన్ని చోట్ల ఏర్పాటు చేయడం జరుగుతుంది. **– జి.పాలరాజు, ఎస్పీ–విజయనగరం**



స్క్రిప్టు చదువుతున్న జబర్దస్త్ మురళీ

నర్సిపురంలో సందడే సందడి..

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పార్వతీపురం మండలం నర్సిపురంలో సకళకళావల్లభుడు సినిమా చిత్రీకరణ గురువారం రెండోరోజు కొనసాగింది. ఇక్కడ సాయిమందిరం పక్కన చెరువులో చిన్న వంతెనలా వేసి దానిపై హీరో తనిష్క్‌రెడ్డి, స్నేహితునిగా జబర్దస్త్ మురళీ, స్థానికులతో దర్శకుడు శివ గణేష్ కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. ఈసందర్భంగా పెద్దఎత్తున జనం చేని చిత్రీకరణను చూశారు. ఈనెల 11వరకు నర్సిపురం, పరిసరాల్లో చిత్రీకరణ నిర్వహిస్తామని దర్శకుడు తెలిపారు.

అవయవదానానికి ముందుకు

బొబ్బిలి, న్యూస్‌టుడే: అవయవ దానానికి దివ్యాంగులు ముందుకు వచ్చారు. బొబ్బిలి, సీతానగరం మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన దివ్యాంగులు మరణానంతరం అవయవాలు దానం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. గురువారం అభిమాని ఫౌండేషన్ కార్యాలయానికి పలువురు చేరుకుని ఆ సంస్థ అధ్యక్షులు రాజగోపాలనాయుడుకు పత్రాలు సమర్పించారు. అభిమాని విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు డి.రవి కూడా పాల్గొన్నారు.



ఒప్పంద పత్రాలు సమర్పిస్తున్న దివ్యాంగులు

63 కిలోమీటర్ల మేర సీసీ రహదారులు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: చంద్రన్న బాటలో పార్వతీపురం డివిజన్‌లో 63 కిలోమీటర్ల మేర సిమెంటు రహదారులు నిర్మించామని ఆ డివిజన్ పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు సత్యనారాయణమూర్తి తెలిపారు. బొబ్బిలి డివిజన్ కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడుతూ 160 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించి అందుకు రూ.53.6 కోట్లు మంజూరు చేశారన్నారు. మార్చిలోగా పూర్తి చేస్తామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించి వీటి నిర్మాణాలు చేయడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. 229 అంగన్‌వాడీ భవనాలు మంజూరు కాగా వాటిలో 106 పూర్తిచేశామని మరో 54 భవనాలకు శ్లాబ్‌లు వేశామని గడువులోగా పూర్తిచేస్తామన్నారు. కొత్తగా 45 పంచాయతీ భవనాలు మంజూరయ్యాయని వాటికి ఒక్కొక్క దానికి రూ.15 లక్షలు చొప్పున మంజూరు చేశారన్నారు. మార్చినాటికి వీటిని నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. డివిజన్ పరిధిలో 80 సామూహిక మరుగుదొడ్లు మంజూరు చేశారని సాంకేతిక సమస్య కారణంగా ఇంతవరకు పనులు ప్రారంభించలేదన్నారు.



మాట్లాడుతున్న ఈఈ సత్యనారాయణమూర్తి

పాదయాత్ర ముగిసేలోగా వైకాపా ఖాళీ

- చంద్రన్న కానుకలపై ప్రత్యేక విచారణ
- సీఎం సభకు భారీ ఏర్పాట్లు
- మంత్రులు గంటా, సుజయ్

బొబ్బిలి, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన పాదయాత్ర పూర్తిచేసేలోగా ఆ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలంతా పార్టీని వదలి వెళ్లిపోవడం ఖాయమని మానవవనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాకను పురస్కరించుకుని గురువారం బొబ్బిలిలో ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు వచ్చిన ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. పాదయాత్ర ముగిసేలోగా ఆ పార్టీ ఖాళీ అవుతుందన్నారు. ఎందుకు ఆయన పాదయాత్ర చేస్తున్నారో ఎవరికీ తెలియడం లేదన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోని జరగని అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతుందన్నారు. రూ.65 వేల కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పట్టిసీమ పూర్తయిందన్నారు. పోలవరం పూర్తిచేస్తే రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మూడో విడత రుణమాఫీ మొత్తాలు రైతుల ఖాతాల్లోకి వెళ్తాయన్నారు. విద్య, వైద్య రంగాలకు కూడా ఈ రోజు ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారన్నారు. చంద్రన్న కానుకలు నాసిరకంగా ఉన్నాయని అక్కడక్కడా ఫిర్యాదులు ఉన్నాయని, సంబంధిత మంత్రి దీనిపై దృష్టిసారించారన్నారు. నాసిరకం సరకులు సరఫరా చేసిన గుత్తేదారుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సీపీఎస్ సమస్య చాలా జటిలమైందని, దీనిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్వతీపురం సురేష్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించామన్నారు. పక్కనే ఉన్న డీఈఓ నాగమణిని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమానికి హాజరవుతున్నందున ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. 25 వేల మంది జనం వస్తారని వెల్లడించారు. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రులు గంటా, సుజయ్

వీధి విక్రయదారులతో కమిటీలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: పట్టణాల్లోని వీధి విక్రయదారులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనరు వెంకటేశ్వరరావు డిమాండు చేశారు. గురువారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు మేరకు ప్రత్యేక కమిటీలు వేయాల్సి ఉందన్నారు. జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాల్లో కూడా ఆయా కమిషనర్లు ఇంతవరకు ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. పట్టణాల్లోని ప్రత్యేక స్థలాలు వీధి విక్రయదారులకు కేటాయించాలని నిబంధనలు చెబుతున్నాయన్నారు. దేనినీ అమలు చేయడం లేదన్నారు. గుర్తింపు కార్డులు జారీచేసి సంక్షేమ పథకాలను కూడా వర్తింపజేయాలన్నారు. దీనిపై దశల వారీగా ఉద్యమాన్ని చేపడుతున్నట్లు హెచ్చరించారు. సీపీఐ నాయకులు ఎం. శ్రీనివాసరావు, అశోక్, పండు, శకుంతల పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

వ్యాసరచన పోటీలకు స్పందన

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఎలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 ఆధ్వర్యంలో గురువారం స్థానిక గురజాడ పాఠశాలలో జరిగిన 'జన్మభూమి'పై జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలకు స్పందన వచ్చింది. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. క్లబ్ వైస్‌గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, వనితా క్లబ్ అధ్యక్షురాలు ఎం.సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు. పోటీల ఫలితాలు శుక్రవారం ప్రకటించనున్నారని గురుప్రసాద్ తెలిపారు.

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

honest - ఆనెస్ట్


honor - ఆనర్





కొన్ని రకాల చెట్లున్నాయి... ఒకటినొకటి అస్సలు ముట్టుకోవు... ఎందుకో ఏమిటో? వెంటనే తెలుసుకోవాలనుందా? ఆలస్యం దేనికి చదివేయండి మరి!

ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనాప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్లు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.

సబ్జెక్ట్ ల్యాబ్ సోషల్

కనుక్కోండి!


ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?





పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి




మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎఎస్‌విఐఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట

సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్: టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com

ఆణిముత్యం


మన సుగుణం మనల్ని రాజును చేస్తే, మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది

– ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

సొమ్ములే సొమ్ములు...!!

(మొదటిపేజీ తరువాయి) ఏకంగా రూ.10.20 కోట్లు వచ్చింది. మిగిలింది ఇతర పురపాలక సంఘాల నుంచి ఆదాయంగా లభించింది. ప్రభుత్వం మరో పర్యాయం గడువు పెంచింది. ఈ ఏడాది మార్చి 31 వరకు, ఇంకా క్రమబద్ధీకరించుకోని వారికి ఇంకొక అవకాశం కల్పించింది. ఈసారి ఏకంగా మూడు నెలల గడువు ఇచ్చారు. ఇంకా పురపాలక సంఘాల్లో కొద్దిపాటి దరఖాస్తులు ఉండటం వల్ల గడువు ఇవ్వడంతో వాటి పరిష్కారానికి అవకాశం ఉంది.

ఇరువురికి వెసులుబాటు...: పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బందికి పని భారం ఉండటం వల్ల ఇంత వరకు ఎల్టీపీలు(లైసెన్సు టెక్నికల్ పర్సన్)లు గడువులోపు రూ.10వేలు రుసుం చెల్లించిన వారి డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయడం జరిగేది. ఇప్పుడు పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బందికి ఈ బాధ్యతలు అప్పగించారు. ఇలా చేయడం వల్ల దరఖాస్తుల పరిష్కారం వేగవంతం అయిందని పేర్కొంటున్నారు. ఎల్టీపీల లాగిన్‌లో ఉన్న వాటిని టీపీబీఓలు, టీపీఎస్‌లు పరిష్కరించేందుకు అవకాశం కల్పించారు. ప్లాన్లు, డాక్యుమెంట్లు ఆన్‌లైన్‌లో పొందుపర్చాల్సి ఉంది. ఆయా భవనాల ఉల్లంఘించింది, అక్కడి మార్కెట్ విలువ ఆధారంగా ఎంత మొత్తం అపరాధ రుసుం కింద చెల్లించాల్సి ఉంది ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుదారుడికి తెలియజేస్తారు. ఈ విధంగా ఇప్పుడు పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది, ఎల్టీపీలు వీటిని పరిష్కరిస్తుండటంతో 80 శాతానికి పైగా దరఖాస్తులు పరిష్కారానికి నోచుకున్నట్లు పేర్కొంటున్నారు. ఈ స్కీం 2016ల్లో అమల్లోకి వచ్చింది. ఇంత వరకు ఆరు సార్లు గడువు పొడిగించారు. తొలుత పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బందికి దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం వంటి బాధ్యతలు అప్పగించారు. సిబ్బందికి కొరత, పని భారం వల్ల లైసెన్సు సర్వేయర్ల ద్వారా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులకు అవకాశం కల్పించారు. చివరికి వచ్చే సరికి సిబ్బందికి కూడా ఈ బాధ్యతలు అప్పగించారు. కమిషనరు లాగిన్‌లో ఉంటే అన్ని పూర్తయి డిజిటల్ సంతకం చేస్తే బీపీఎస్ ప్రక్రియ పూర్తయినట్లు అవుతుంది. విజయనగరం పురపాలక సంఘంలో టీపీఎస్‌ల వద్ద 83 దరఖాస్తులు, కమిషనరు లాగిన్‌లో 14 కలుపుకొని 97 పెండింగ్‌లో ఉన్నాయి.

ఐదింటిలో ఇది పరిస్థితి...: జిల్లాలోని విజయనగరం, బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం, నెల్లిమర్ల నగర పంచాయతీల్లో వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించినవి, పరిష్కరించాల్సినవి, తిరస్కరించిన దరఖాస్తులు, ఆయా పురపాలక సంఘాలు, నగర పంచాయితీల ద్వారా వచ్చిన ఆదాయ వివరాలిలా ఉన్నాయి.

కమిటీ ఆమోదంతో అభివృద్ధి పనులకు..

ఈ విధంగా బీపీఎస్ ద్వారా వచ్చిన అపరాధ రుసుం ఆదాయంలో పెద్దస్థాయి అభివృద్ధి పనులకు అవకాశం ఉంది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన, ఎమ్మెల్యే, పురపాలక సంఘ ఛైర్మన్ సభ్యులుగా ఉండే కమిటీ ద్వారా ఈ నిధులను ఖర్చు చేయడానికి అవకాశం ఉంది. ఈ నిధులతో అభివృద్ధి పనులకు అవకాశం ఉంది.

చాలా వరకు పరిష్కారం అయ్యాయి...: రీజియన్ పరిధిలో బీపీఎస్ దరఖాస్తులు చాలా వరకు పరిష్కారం అయ్యాయి. మొత్తం 16,300 రాగా 14వేలు వరకు అయ్యాయి. రూ.141 కోట్లు ఆదాయం వచ్చింది. జిల్లాలో రూ.12.83 కోట్లు వచ్చింది. అత్యధికంగా విజయనగరం నుంచి రూ.10.20 కోట్లు వచ్చాయి. తుది గడువు మార్చి 31 వరకు పెంచారు. ఈ విధంగా బీపీఎస్ ద్వారా వచ్చిన ఆదాయంతో మేజర్ అభివృద్ధి పనులను కమిటీ ఆమోదంతో చేపట్ట వచ్చు.

–వై.రంగనాయకులు, పట్టణ ప్రణాళికా విభాగం రీజనల్ డిప్యూటీ డైరెక్టరు

పురపాలిక	వచ్చిన దరఖాస్తులు	పరిష్కరించినవి	పరిష్కరించాల్సినవి	తిరస్కరించినవి	ఆదాయం రూ. కోట్లలో
● విజయనగరం	1071	974	97	14	10.20
● బొబ్బిలి	56	47	01	8	1.05
● సాలూరు	48	46	01	01	0.28
● పార్వతీపురం	126	78	17	31	1.17
● నెల్లిమర్ల (నగర పంచాయతీ)	03	02	01	-	0.23

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 3, 2018 విజేతలు

1. పి. పద్మజ, బెంగళూరు; 2. ఇ. నాగకుమారి, నందికొట్కూరు; 3 ఏ. జ్యోత్స్న, శ్రీరాంనగర్ కాలనీ; 4. వకుళా దేవి, గుంటూరు; 5. కె. దుర్గామీనా, కాకినాడ; 6. జి. విజిత, యర్రగుంట్ల, కడప; 7. టి. కళ్యాణి, ప్రొద్దుటూరు; 8. టి. వల్లీసాయి, ఉయ్యూరు; 9. టి. అనురాధ, గుంటూరు; 10. టి. విజయలక్ష్మి, చిలకలూరిపేట. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

రెండున్నర గంటలు జిల్లాలో..

(మొదటిపేజీ తరువాయి) ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ ఆంక్షలు లేకుండా పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. బాడంగి, రామభద్రపురం ప్రాంతాల నుంచి వాహనాలకు ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని, బలిజిపేట, తెర్లాం మండలాల నుంచి వచ్చే వాహనాలకు విద్యుత్తు శాఖ డీఈ కార్యాలయ ఆవరణలోను, సీతానగరం, పార్వతీపురం నుంచి వచ్చే వాహనాలకు అగ్నిమాపకశాఖ వెనుక ఉన్న ఖాళీస్థలాన్ని పార్కింగుకు కేటాయించారు. వీఐపీ వాహనాలకు వేరే స్థలాన్ని కేటాయించారు. జిల్లాపరిషత్ అధ్యక్షురాలు స్వాతిరాణి, ఎమ్మెల్యేలు కోళ్ల లలితకుమారి, మీసాల గీత, బొబ్బిలి చిరంజీవులు, కేప నాయుడు, ఎమ్మెల్సీలు జగదీష్, సంధ్యారాణితో పాటు పలువురు, అధికారులు హాజరయ్యారు.

అధికారులతో సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)మాట్లాడించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులతో ముఖాముఖి, బాక్సింగ్, కబడ్డీ క్రీడలు ఆడాలని సూచించారు. చిట్టి గురువుల కార్యక్రమం, ఫైబర్ గ్రిడ్ అమలుపై సంబంధిత అధికారులతో చర్చించి సీఎంకు వివరించాలని కోరారు. ఎస్పీ పాల్‌రాజ్ మాట్లాడుతూ వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పాసుల జారీ, సెక్యూరిటీ వంటి విషయాలపై సూచనలు చేశారు. ఐటీడీఏ పీవో లక్ష్మీశ, ఏఎస్పీ రమణ, పార్వతీపురం ఆర్డీవో సుదర్శనదొర, డీఎస్పీ సౌమ్యలత, ఏజేసీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రులు గంటా, సుజయ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు



సభలో ప్రసంగిస్తున్న సంజీవరెడ్డి

ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించండి

రామవరప్పాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం తరహాలో ఆంధ్రాలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఏఎన్‌టీయూసీ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి కోరారు. గురువారం విజయవాడ శివారు రామవరప్పాడులోని సుభం కల్యాణ మండపంలో 13 జిల్లాలకు చెందిన ఏపీ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల ఏపీఈఈఈ యూనియన్-327 సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2018 కాలమానిని ఆవిష్కరించినట్లు ఏపీ ట్రాన్స్‌కో ప్రాంతీయ అధ్యక్షుడు శేఖర్ తెలిపారు.

సంజీవరెడ్డి మాట్లాడుతూ.. పనికితగిన వేతనం ఇవ్వాలని కోరారు. ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాడలని డిమాండ్ చేశారు. జీపీఎఫ్ పింఛన్ విషయమై పోరాడతామని చెప్పారు. 13 జిల్లాల నుంచి వచ్చిన ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాలమానిని ఆవిష్కరించారు. వాటితోపాటు డైరీలను అందరికీ అందజేశారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎడ్వైజర్ కె.రంగనాధం, ఎస్ఈ ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలచంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

అధినేత చూపు పడాలి.. అభివృద్ధి పరుగులెట్టాలి

(మొదటిపేజీ తరువాయి) తారకరామతీర్థసాగర్ ప్రాజెక్టు లాంటివేమీ ముందుకు కదలడం లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో వాటిపై దృష్టి సారిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని అంతా ఎదురుచూస్తున్నారు.



సంగీత, లలితకళల అకాడమీ: విజయనగరంలో పూసపాటి ఆనందగజపతిరాజు 1919 ఫిబ్రవరి 5నే విజయరామగాన పాఠశాల ఏర్పాటుచేశారు. తర్వాత కాలంలో అదే సంగీత, నృత్య కళాశాలగా రూపాంతరం చెందింది. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి సంగీత కళాశాల ఇది. నాటి నుంచి ఘంటసాల, ద్వారం, సుశీల, సాలూరు రాజేశ్వరరావు లాంటి ఎందరో కళాకారులు ఇక్కడే ఓనమాలు నేర్చుకుని ప్రపంచ ప్రఖ్యాతిగాంచారు. అలాంటి విజయనగరంలో సంగీత, లలిత కళల అకాడమీ ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించేసరికి కళాకారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. అకాడమీ వస్తే కళల ప్రోత్సాహానికి ప్రత్యేక నిధులు రావడంతో పాటు కళల అభివృద్ధికి ఎంతగానో మేలు జరుగుతుంది. అది నెరవేరాలని జిల్లావాసులంతా వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

శిల్పారామం: విజయనగరం పట్టణానికి అతి సమీపంలో వ్యాసనారాయణ మెట్టపై 41 ఎకరాల్లో శిల్పారామం పనులు ప్రారంభించారు. తొలి విడతగా 7.5 ఎకరాల్లో సుమారు రూ.1.20 కోట్లతో స్టాళ్లు, ఫుడ్‌కోర్టు, సాంస్కృతిక కళావేదిక(హంపీ థియేటర్), అధికారిక కార్యాలయం నిర్మించారు. ప్రస్తుతం పాత్‌వే, విద్యుద్దీకరణ, గార్డెనింగ్ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయి. సంక్రాంతి నాటికి తొలివిడత పనులన్నీ పూర్తి చేస్తామని గుత్తేదారు చెబుతున్నారు. రెండోవిడత పనులకు మాత్రం నిధుల కొరత ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులిస్తే మిగిలిన పనులూ శరవేగంగా పూర్తి చేసుకుని ప్రజల కనువిందుకు శిల్పారామం ముస్తాబవుతుంది.



ప్రభుత్వ మెడికల్ కళాశాల: జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోడ్డు ప్రమాదాలు, గుండె, న్యూరో సర్జరీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ లాంటి కేసులన్నీ విశాఖపట్టణానికే రిఫర్ చేసేస్తున్నారు. ఈ కారణంగా గుమ్మలక్ష్మీపురం, కురుపాం, పార్వతీపురం, పాచిపెంట లాంటి దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు సమయానికి వైద్యమందక మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల వస్తే పెద్దాసుపత్రి 600 నుంచి 1000 పడకల ఆసుపత్రిగా రూపాంతరం చెందడంతో పాటు దాదాపు 18 నుంచి 21 వరకూ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. గతంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుచేస్తామని ప్రభుత్వం చెప్పినా ప్రస్తుతం దానిపై ఎవరూ నోరెత్తడం లేదు.



డిగ్రీ కళాశాలలు: గరివిడిలో ప్రభుత్వ పశువైద్య డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గరివిడిలో తిరుపతి వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయానికి ఉన్న భూముల్లో 90 ఎకరాల్ని పశువైద్య డిగ్రీ కళాశాలకు కేటాయించారు. కళాశాల భవనాల నిర్మాణానికి నాబార్డు నుంచి రూ.82 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వు సైతం విడుదలైంది. నెల కిందటే టెండర్లు సైతం ఖరారయ్యాయి. అయితే పనులు నేటికీ ప్రారంభం కాలేదు. రానున్న విద్యా సంవత్సరానికి తరగతులు ప్రారంభమవుతాయని చెబుతున్నా నేటికీ పనులే ప్రారంభం కాకపోవడంతో అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. హుద్‌హుద్ తుపాను తర్వాత ముఖ్యమంత్రి గుర్ల మండలం గుజ్జంగివలసలో పర్యటించినపుడు గుర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రకటించినా నేటికీ అడుగులు పడలేదు. ఇక విద్యల నగరంగా చెప్పుకొనే విజయనగరంలోను నేటికీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేనేలేదు.



తారకరామతీర్థసాగర్: తారకరామతీర్థసాగర్ ప్రాజెక్టు ప్రారంభమై ఇప్పటికే పదేళ్లు గడిచిపోయింది. సుమారు 3,300 ఎకరాలు భూమిని సేకరించారు. మరో 300 ఎకరాలు సేకరించాల్సి ఉంది. రూ.220 కోట్లతో ప్రారంభమైన పనులు ఇప్పటికీ రూ.470 కోట్ల అంచనా వ్యయానికి చేరుకుంది. కానీ నేటికీ 49 శాతం పనులే పూర్తయ్యాయి. ఇంకా రూ.275 కోట్లు అవసరమని అధికారులు చెబుతున్నారు. సుమారు 1.50 కి.మీ. మేర రామతీర్థం కొండకు సొరంగం తవ్వాల్సి ఉన్నా నేటికీ దానికి సంబంధించి అటవీ అనుమతులు రాలేదు. రెండు ప్యాకేజీల్లో ఒక ప్యాకేజీ పనులే అవుతున్నాయి. మరో ప్యాకేజీ పనులు తాను చేయలేనని గుత్తేదారు ఏడాది కిందటే చేతులెత్తేశారు. ఈ నేపథ్యంలో తారకరామతీర్థసాగర్ పూర్తి కావాలంటే అధిక ప్రాధాన్యత ప్రాజెక్టుల్లో చేర్చితే తప్ప రెండు మూడేళ్లలో పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు.

మహాసభలు జయప్రదం చేయాలి

బెలగాం, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణంలో ఈనెల 9,10 తేదీల్లో నిర్వహిస్తున్న సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు ఆర్.శ్రీరామ్మూర్తి, జి.వెంకట రమణ, పి.సన్యాసిరావు కోరారు. గురువారం సంత కేంద్రంలో రైతులతో కలిసి మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పార్టీ పని తీరు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజావ్యతిరేక విధానాలపై మహాసభల్లో చర్చ నిర్వహిస్తారన్నారు.



గోడపత్రికలను విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

రైతు సంక్షేమమే విశాఖ డెయిరీ ధ్యేయం

పోరాం(మెంటాడ): విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో నడుస్తున్న పాలసేకరణ కేంద్రాలకు పాలు సరఫరా చేస్తున్న పాడి రైతుల సంక్షేమమే విశాఖ డెయిరీ ప్రధాన ధ్యేయమని ఆ సంస్థ పర్యవేక్షకులు మధుసూధనరావు అన్నారు. గురువారం మండలంలోని పోరాం గ్రామంలోని పాలసేకరణ కేంద్రానికి పాలు సరఫరా చేసే రైతులకు మంజూరైన నగదు బహుమతి డబ్బు(విత్ హోల్డ్ ప్రైస్)ను పంపిణీ చేసేందుకు పోరాం వచ్చిన సందర్భంగా రైతుల నుద్దేశించి మాట్లాడారు. విశాఖ డెయిరీ పాడి రైతులకు అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి రైతులకు వివరించారు. వాటిని వినియోగించుకునేందుకునే విధి విధానాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న 110 మంది రైతులకు మంజూరైన రూ.3.07,529 మొత్తాన్ని సేకరణ కేంద్ర అధ్యక్షులు చాపాన సత్యం చేతుల మీదుగా పంపిణీ చేశారు.

సీట్లు... పాట్లు...!




ప్రమాదమని తెలిసీ.. గూడ్స్ షెడ్ వైపు నుంచి రైలు ఎక్కుతున్న ప్రయాణికులు

అప్పుడే సంక్రాంతికి వచ్చే ప్రయాణికులతో రైలు ప్రయాణం ఇలా రద్దీగా ఉందనుకుంటే పొరపాటే. విశాఖపట్టణం నుంచి కొరాపుట్ వెళ్లే ప్యాసింజర్ రైలులో ప్రయాణికులు 'సీటు' కోసం నిత్యం ఇలాంటి 'పాట్లు' పడక తప్పడం లేదు. విద్య, ఉద్యోగం, వ్యాపారం నిమిత్తం..విజయనగరం నుంచి బొబ్బిలి, పార్వతీపురం వెళ్లే విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర ప్రయాణికులకు ఇటువైపు వచ్చేవారంతా ఇలా కష్టాలు పడుతున్నారు. ప్రమాదమని తెలిసినా ఒకరిని ఒకరు తోసుకుంటూ రైలుకు మరోవైపు వచ్చేస్తున్నారు. చిన్నపాటి యుద్ధాన్ని తలపించేలా పరిస్థితులు ఉన్నాయి. ఇక రైలులో సీటు దొరకడం మాట అటుంచి, కనీసం నిల్చొనేందుకు చోటు దొరికితే అదే పదివేలు అనుకుంటున్నారు. నిత్యం ఇక్కడ ఉండే రద్దీ దృష్ట్యా రైల్వే ఉన్నతాధికారులు ఉదయం, సాయంత్రం సమయాల్లో అదనపు బోగీలు ఏర్పాటు చేయడం ద్వారా సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

–ఈనాడు విజయనగరం




రైలు లోపల ప్రయాణికులతో రద్దీగా ఉన్న విశాఖపట్టణం-కోరాపుట్ ప్యాసింజర్..



రైలు వచ్చే క్రమంలో పట్టాలు దాటుతున్న ప్రయాణికులు

వృద్ధులకు పింఛను కష్టాలు



సొమ్మసిల్లి పడిపోయిన వృద్ధురాలు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరం మండలం జొన్నవలసలో సామాజిక పింఛనుదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. గత మూడు రోజులుగా వేలిముద్రలు సరిగా పడక గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి. గురువారం ఓ వృద్ధురాలు సొమ్మసిల్లిపడిపోవడంతో అంతా ఆందోళన చెందారు. ఓ ప్రైవేటు సంస్థ ఇచ్చిన సిమ్‌కార్డులు పనిచేయకపోవడం, సర్వర్ నిలిచిపోతుండడంతో పంపిణీలో జాప్యం నెలకుంటోంది. పినవేమలి, కోరుకొండ, కోరుకొండపాలెం, కొండకరకం, గుంకలాం గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉండడంతో నానా తంటాలు పడుతున్నారు. ఉద్యోగులు, అధికారులందరూ జన్మభూమి గ్రామసభల్లో పాల్గొనడంతో పింఛనదారుల బాధలు పట్టించుకునే నాథుడు కనిపించట్లేదు.

'ఛాంపియన్స్ బుక్ ఆఫ్ రికార్డు'లో స్థానం

విజయనగరం గంటస్తంభం, న్యూస్‌టుడే: విజయనగరం పట్టణంలోని గాజులరేగ బసవతారకరామ కాలనీలో నివాసం ఉంటున్న బాలమేధావి కోరాడ భరత్‌చంద్ర 'ఛాంపియన్స్ బుక్ ఆఫ్ రికార్డు'లో స్థానం సంపాదించాడు. గత ఏడాది నవంబరులో ఛాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు ఆన్‌లైన్‌లో భరత్‌చంద్ర ప్రతిభను పరీక్షించారు. మొత్తం 80 అంశాలపై ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాడు. దీంతో బుధవారం విశాఖపట్నంలోని కృష్ణా కళాశాలలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో అవార్డును, పత్రాన్ని తెలంగాణ ప్రజాగాయకుడు జయరాజ్ చేతులమీదుగా ప్రతినిధులు అందజేశారు. విజయనగరంలోని భాష్యం పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న భరత్ చంద్ర ఇప్పటి వరకు 18 రికార్డులను సొంతం చేసుకున్నాడు.



ప్రతినిధుల నుంచి పత్రాన్ని అందుకుంటున్న భరత్‌చంద్ర

అండర్-19 కూచ్‌బీహార్ ట్రోఫీ

విజయం దిశగా గుజరాత్ జట్టు..

రెండో ఇన్నింగ్స్‌లో ఆంధ్రా 179 పరుగులకే ఆలౌట్



67 పరుగులు సాధించిన ఆంధ్రా ఆటగాడు వంశీకృష్ణ

డెంకాడ, న్యూస్‌టుడే: కూచ్‌బీహార్ ట్రోఫీలో భాగంగా డెంకాడ మండలం చింతలవలస వద్ద ఉన్న డాక్టర్ పీవీజీ రాజు-ఏసీఏ స్పోర్ట్సు కాంప్లెక్స్ మైదానంలో ఆంధ్రా-గుజరాత్ జట్ల మధ్య జరుగుతున్న అండర్-19 క్రికెట్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. గుజరాత్ జట్టు విజయం దిశగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 268 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో మూడో రోజు గురువారం బ్యాటింగ్ ప్రారంభించిన జట్టు 143.3 ఓవర్లలో మొత్తం 318 పరుగులు చేసింది. ఈ జట్టులో వి.డి.సాహు 68, ఉమ్రిగర్ 49 పరుగులు సాధించారు. ఆంధ్రా బౌలర్ ఆశిష్ అత్యధికంగా 6 వికెట్లు తీశాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్రా జట్టు 65.5 ఓవర్లలో 179 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ జట్టులో వంశీకృష్ణ 115 బంతుల్లో 10 ఫోర్లు కొట్టి అత్యధికంగా 67 పరుగులు చేశాడు. గుజరాత్ బౌలర్లు ఆకాష్ పాండే ,దేశాయ్, సూర్యల్ చెరో 3 వికెట్లు తీశారు. గుజరాత్ ఇంకా 63 పరుగులు చేయగలిగితే విజయం సాధిస్తుంది.



ఆంధ్రా- గుజరాత్ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్

కొండకోనల్లో ...ఉండటమే పాపమా...

- నాలుగు గంటలు కొండల్లో నడిచి..
- చివరికి పార్వతీపురం చేరుకుని
- పింఛను మంజూరుకు పండుటాకుల పాట్లు
- సీఎం సారే తమవైపు చూడాలని వేడుకోలు

వయసు ఉడిగి పోయి, మలిసంధ్యలో మరణం వాకిట నిలబడ్డ పండు ముసలివాళ్లు... భర్త మరణించిన తర్వాత తమను ఆదుకొనే వారు లేని ఆడబతుకులు మరికొందరివి. అందరికీ ప్రభుత్వం సామాజిక పింఛన్ల రూపంలో ఆదుకుంటుంది. అయితే..కారణాలేవైనా కానీ.. కొండకోనల్లో అసలుసిసలైన అర్హులు ఇప్పటికీ పింఛనుకు నోచుకోని స్థితిలో ఉన్నారు. ఎవరిని వేడుకుంటే పింఛను వస్తుందో తెలియక... వణికించే చలిని జయించి, సూర్యుని కంటే ముందే లేచి, అంబలి ఉడికించుకొని, సీసాలకు ఎత్తుకొని కొండదిగడం ప్రారంభించారు. సూర్యాస్తమయం వేళకు పార్వతీపురం చేరుకొని గిరిజనులకు దేవుడిగా కనిపించే ఐటీడీఏ పీవోను కలిసేందుకు ఐటీడీఏ కార్యాలయం ముందు ఇలా నిరీక్షిస్తున్నారు. వారిని కదలిస్తే... – న్యూస్‌టుడే, పార్వతీపురం



ఐటీడీఏ ఎదుట నిరీక్షిస్తున్న వృద్ధులు

వారంతా అరవై ఏళ్లు పైబడిన వృద్ధులే. జుట్టునెరిసి, ముఖంపై ముడతలు తేలి.. ఇలా చూడగానే అయ్యో అనిపించే జీవితాలు వారివి. మక్కువ మండలం గంజాయిభద్ర పంచాయతీ పనికివలస గ్రామానికి చెందిన గిరిజనులు వారంతా. ఎప్పటి నుంచో వృద్ధాప్య, వితంతు పింఛన్ల కోసం కాగితాలు ఇచ్చి ఇచ్చి.. వస్తాయని ఎదురు చూసిచూసి, వారి కంటి చూపు పాతాళానికి చేరుకుంది. గురువారం వారంతా ఉదయమే లేచి, అంబలి నింపుకొన్న సీసాలున్న సంచి చేతికి తగిలించుకొని బయలుదేరారు. కొండలపై నాలుగు గంటలు నడిచిన తర్వాత పది గంటలకు ఈ ప్రపంచంలోకి అడుగు పెట్టారు. అక్కడ నుంచి దొరికిన వాహనాన్ని పట్టుకొని ఐటీడీఏకు చేరుకున్నారు. కడుపులో పేగులు ఎండిపోకుండా ఉండేందుకు అంబలి గుక్కెడుగుక్కెడు వేసుకుంటూ, కష్టాన్ని దిగమింగుతూ.. ఐటీడీఏకు వచ్చారు. పీవోను కలిసి తమకు పింఛను మంజూరుచేయాల్సిందిగా వేడుకుందామని వచ్చారు. వారి బాధ ఎవరికి చెప్పుకుంటే..తీరుతుంది. అందరికీ చెప్పుకున్నా వీరిక ముఖ్యమంత్రితోనే చెప్పుకోవాలి. అయ్యా..! దయవుంచి పింఛను మంజూరు చేయండని. ఇక వారి అదృష్టం.

బొగ్గు రైలులో మంటలు!

కొత్తవలస, న్యూస్‌టుడే: విశాఖపట్నం నుంచి కొత్తవలస మీదుగా గురువారం విజయనగరం వెళ్తున్న బొగ్గు రైలులో రెండు ప్రాంతాల్లో రెండు వ్యాగన్లలో స్వల్ప అగ్నిప్రమాదం చోటుచేసుకున్నట్లు కొత్తవలస అగ్నిమాపక అధికారి తాతారావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మొదట కంటకాపల్లి రైల్వే స్టేషన్ నుంచి అందిన సమాచారం మేరకు సిబ్బంది వెళ్లి ఒక వ్యాగునులో వస్తున్న మంటలు ఆర్పినట్లు తెలిపారు. ఇదే రైలు అలమండ రైల్వేస్టేషన్‌కి చేరుకునే సరికి మరో వ్యాగనులో మంటలు వస్తున్నట్లు సమాచారం అందడంతో అక్కడికు వెళ్లి మంటలు అదుపు చేశామని, పెద్దగా నష్టం జరగలేదని తెలిపారు.



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక దళ సిబ్బంది

పురపాలికలో 62 శాతం సామాజిక పింఛన్ల పంపిణీ


విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో గురువారం నాటికి 62 శాతం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం పూర్తయిందని టీపీఆర్వో ఎన్.సరోజని తెలిపారు. ప్రతీ నెల 5వ తేది వరకు ఇవ్వాల్సి ఉండగా, తేదిని 10 వరకు పొడిగిస్తున్నారని తెలిపారు. పట్టణ పరిధిలో ఆన్‌లైన్ సమస్యలు లేవని పేర్కొన్నారు.

బొబ్బిలి

బాధ్యతల స్వీకరణ

తెర్లాం, న్యూస్‌టుడే: ఇన్‌ఛార్జి మండల విద్యాశాఖాధికారిగా పెరుమాళి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోట జగన్నాథంనాయుడు నియమితులయ్యారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్సీలో పలువురు ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు. విధులు నిర్వహణలో ఉపాధ్యాయులంతా తనకు సహకరించాలని ఆయన కోరారు.

ముఖ్యమంత్రి కరుణిస్తారని.. మా వెతలు తీరుస్తారని



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలిసారిగా బొబ్బిలి నియోజకవర్గంలో శుక్రవారం అడుగు పెట్టనున్నారు. జన్మభూమి గ్రామసభలో ఆయన నేరుగా పాల్గొంటారు. ఈయన రాకపై నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఎప్పటినుంచో అపరిష్కృతంగా ఉండిపోయిన కీలక సమస్యలు పరిష్కారమవుతాయన్న ఆశతో ఉన్నారు. సాగు, తాగునీటిపరంగా నియోజకవర్గం బాగా వెనుకబడింది. రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కూడా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. వాటిపై ముఖ్యమంత్రి స్పందిస్తారన్న ఆశ నేతలు, ప్రజల్లో ఉంది. ఈ నేపథ్యంలో కొన్ని కీలక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నమే ఈ కథనం.

- బొబ్బిలి, న్యూస్‌టుడే

బాడంగిలోని పురాతన విమానాశ్రయం ఇది. ఆంగ్లేయుల కాలంలో నిర్మించారు. ఇది ఇప్పుడు నిరుపయోగంగా పడి ఉంది. దీనిని వినియోగంలోకి తీసుకువస్తామని చెబుతూనే పక్కన పెట్టారు. విలువైన భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయి. మరోవైపు సువిశాలమైన మైదానం పాడవుతుంది. దీనిని వినియోగంలోకి తీసుకురావాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.





అభివృద్ధికి నోచుకోలేని కాలనీల్లో ఇదొకటి. బొబ్బిలి పట్టణంలోని పలు పేదల కాలనీలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. పదేళ్ల కిందట ఏర్పాటైన ఇందిరమ్మకాలనీలో కనీస సదుపాయాలు లేవు. సుమారు రూ.6 కోట్లతో ప్రతిపాదనలు పంపామని అధికారులు చెప్పడమే కనిపిస్తుంది. పట్టణ పరిధిలో ఉన్న పుల్లేరువలసలో కూడా ఎలాంటి సదుపాయాలు లేవు. గిరిజనులు పట్టణంలోకి వచ్చేందుకు సరైన రహదారి లేదు. శివారు కాలనీలను వెలేసినట్లుగానే ఉంచారు. ఇక్కడ నివసిస్తున్న పేదలు నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


నియోజకవర్గంలోని గిరిజన గ్రామాలకు వెళ్లేందుకు పక్కా రహదారులు లేవు. రామభద్రపురం, బొబ్బిలి మండలాల్లో సుమారు 40 గిరిజన గ్రామాలు ఉన్నాయి. ఇవి ఐటీడీఏ పరిధిలో లేనందున సంక్షేమ పథకాలను గిరిజనులు అందుకోలేకపోతున్నారు. వీటిని ఐటీడీఏలో విలీనం చేయాలని ఎప్పటినుంచో వారంతా కోరుతున్నా మోక్షం దక్కలేదు. దీనివల్ల ఈ ప్రాంత గిరిజనులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. విలీనం చేసి అభివృద్ధి చేయాలని వారంతా కోరుతున్నారు.





ఇది బొబ్బిలి సామాజిక ఆసుపత్రి. రోజుకు సుమారు 200 మంది రోగులు వస్తుంటారు. నిత్యం ఆసుపత్రి రోగులతో నిండి ఉంటుంది. దీనిని 100 పడకలకు విస్తరించాలన్న ప్రతిపాదన అలానే ఉండిపోయింది. ఇటీవల ఎన్టీఆర్ వైద్యసేవలు ప్రవేశపెట్టినా అనుకున్న స్థాయిలో సేవలు అందాలంటే విస్తరించాల్సిన అవసరం ఉంది. పైగా ఏడు మండలాలకు ఇది పెద్దదిక్కు. రెండు నియోజకవర్గాలకు సీహెచ్‌సీ సేవలు అందుతున్నాయి. దీని పరిధిని పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

ఇది పెద్దగెడ్డ జలాశయానికి సంబంధించిన ప్రధాన కాలువ. పెద్దగెడ్డ జలాలు రామభద్రపురం, బాడంగి మండలాలకు తీసుకువెళ్తామని గతంలో అధికారులు హామీ ఇచ్చారు. ఇంతవరకు దీనికి కార్యరూపం దాల్చలేదు. బాడంగి మండలంలో అన్నీ వర్షాధార భూములే. ఈ జలాలు వెళితే అక్కడ పంట భూములు సస్యశ్యామలంగా మారే అవకాశం ఉంది. ఆయా ప్రాంత రైతులు కూడా సాగునీటి కోసం ఎదురు చూస్తున్నారు. వారి ఆశలకు మోక్షం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



మూతపడ్డ లక్ష్మీశ్రీనివాస జనపనార పరిశ్రమ ఇది. బొబ్బిలి నియోజకవర్గ కేంద్రంలో జ్యూట్‌మిల్లుల మూత పెద్ద సమస్యగా మారింది. లక్ష్మీశ్రీనివాసతో పాటు మరికొన్ని జనపనార పరిశ్రమలు మూతపడడంతో సుమారు 4 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారు. బతుకు తెరువులేక అలమటిస్తున్నారు. యాజమాన్యాలు తెరవకుండా తాత్సారం చేస్తున్నాయి. కార్మికులు ఆందోళన చేస్తున్నా వారి సమస్య వినే వారు లేరు. ఇటీవల మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు యాజమాన్య ప్రతినిధులతో చర్చలు జరిపినా ప్రయోజనం కనిపించలేదు.



మీరూ స్పందించండి

సామాజిక సమస్యలపై మీరూ స్పందించండి. మీ గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఉందా.. అయితే మీకు, అధికారులకు మధ్య వారధిగా 'ఈనాడు' ఉంటుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యకు సంబంధించిన ఫొటోను వాట్సప్ ద్వారా పంపించడమే. ఫొటోతో పాటు పరిస్థితిని క్లుప్తంగా వివరించాలి. మీ పేరు, గ్రామం వివరాలు పేర్కొనాలి.

బొబ్బిలి	:	9490677770
బొబ్బిలి గ్రామీణం	:	8008574368
రామభద్రపురం	:	9441306016
తెర్లాం	:	9441716642
బాడంగి	:	9492026019

తెరపై ఈనాడు

● శ్రీవాసవి: ప్రాజెక్టు ● సాయిగణపతి: 2 కంట్రీస్ ● వెంకటకృష్ణ: ఎంసీఏ ● వెంకటేష్(రామా): లచ్చి ● శ్రీలక్ష్మి: ఒక్క క్షణం ● టీబీఆర్ సినిమాస్ స్క్రీన్1: హలో!

- బొబ్బిలి ఫోర్టు, న్యూస్‌టుడే

గ్యాస్ సమాచారం

బొబ్బిలిలోని వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీలో గత నెల 26, 27వ తేదీల్లో బుకింగు చేసుకున్న వినియోగదారులకు, 28వ తేదీన బుకింగు చేసుకున్న కొంతమందికి సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. గ్యాస్ సమాచారం కోసం ఏజెన్సీ ఫోను నెంబరు 08944-234997ను సంప్రదించాలి. అత్యవసరానికి చరవాణి నెంబరు 7893246977కు సమాచారం అందించాలి. డెలివరీ బాయ్ ఇంటికి సిలిండరు తీసుకుని వచ్చేటప్పుడు 14.2 కిలోలు బరువు ఉండేలా చూసుకుని బిల్లుపై ఉన్న మొత్తాన్ని చెల్లించాలి. వినియోగదారులు అన్నివేళలా ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగుకు ప్రత్యేక నెంబరు 9666023456కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలి.

- బొబ్బిలి ఫోర్టు, న్యూస్‌టుడే

కూరగాయల ధరలు

బొబ్బిలి కూరగాయల మార్కెట్‌లో గురువారం సాయంత్రానికి ధరలిలా ఉన్నాయి.(కిలో రూ.లలో) వంగ(తెల్లవి): 30, వంగ(నల్లవి): 35, బెండ: 40, బీర: 40, చిక్కుడు(పొడవు): 40, దొండ: 40, ఉల్లి(పెద్దవి): 45, బీట్‌రూట్: 80, క్యారెట్: 80, క్యాబేజీ: 30, టమాటా: 15.

- బొబ్బిలి, న్యూస్‌టుడే

వంద రోజుల ప్రణాళిక

నందబలగ(తెర్లాం), న్యూస్‌టుడే: చదువులో బాగా వెనుకబడిన విద్యార్థులను ముందుకు తీసుకువచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండలంలోని నందబలగ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.విజయభాస్కర్, ఆంగ్లభాషా సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.విజయమోహన్ అన్నారు. వెనుకబడిన విద్యార్థులను ముందుకు తీసుకువచ్చేందుకు వీలుగా 100 రోజుల ప్రణాళికను తయారు చేసినట్లు తెలిపారు. గురువారం ఆ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. శుక్రవారం నుంచి తమ పాఠశాలలో 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

6న వేణుగోపాలుడి పూలంగి సేవ



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న బేబినాయన, ప్రతినిధులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: చారిత్రక ప్రసిద్ధి చెందిన బొబ్బిలి వేణుగోపాలుడి పూలంగి సేవ ఈ నెల 6వ తేదీన నిర్వహించనున్నట్లు వికాస తరంగణి అధ్యక్షులు, బొబ్బిలి యువరాజా బేబినాయన వెల్లడించారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిఏటా ఈ ఉత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది కూడా అదేస్థాయిలో ఏర్పాట్లు చేపట్టామన్నారు. 7వ తేదీన పుష్పయాగాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పుణె, బెంగళూరు, కడియం తదితర ప్రాంతాల నుంచి ఆరున్నర టన్నుల పూలను తీసుకువచ్చామన్నారు. సుమారు 50 రకాల పూలతో ఆలయాన్ని అలంకరించినట్లు చెప్పారు. ఈ ఏడాది వీఐపీ దర్శనాలు రద్దుచేశామని వెల్లడించారు. ప్రపంచ శాంతి కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. యేగిరెడ్డి, శ్రీధర్, పడాల సురేష్ ఉన్నారు. పూలంగి సేవకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు.

సీఎం సభకు తరలిరావాలి

తెర్లాం, న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బొబ్బిలిలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని ఉపాధిహామీ పథకం ఏపీడీ ఎస్.రవీంద్ర కోరారు. గురువారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో క్షేత్రసహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి వేతనదారులు వచ్చేలా చూడాలన్నారు. ఏపీఓ కేశవరావు, తెర్లాం, మెరకముడిదాం ఈసీలు, సాంకేతిక, క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

బొబ్బిలి

అవగాహనా ర్యాలీలు



ర్యాలీ చేస్తున్న కళాశాల విద్యార్థులు

కోమటిపల్లి, నారాయణప్పవలస (బొబ్బిలి గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రతిఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకుని సక్రమంగా వినియోగించుకోవాలని కోమటిపల్లి భాస్కరా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అచ్యుతరావు అన్నారు. మండలంలోని కోమటిపల్లిలో మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహనా ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్లను లబ్ధిదారులంతా నిర్మించుకోవాలని కోరారు. నారాయణప్పవలసలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జేసీ రాజు మాట్లాడుతూ ఆరుబయటకు మలవిసర్జనకు వెళ్లడం వల్ల అనేక అనర్థాలు వస్తాయన్నారు. పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

బొబ్బిలి, న్యూస్‌టుడే: ప్రతిఇంటికీ మరుగుదొడ్డి ఉండాలని ప్రజల్లో చైతన్యం కల్పించే విధంగా గురువారం బొబ్బిలి గురుకుల పాఠశాల విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ఇంటింటా మరుగుదొడ్డి ఉండాలని నినాదాలు చేశారు. ప్రిన్సిపల్ బి. లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెలగవలస(తెర్లాం), న్యూస్‌టుడే: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వెలగవలస జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ కోరారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంపై గురువారం వెలగవలసలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న మరుగుదొడ్లు నిర్మించుకొని వినియోగించాలని కోరారు. ఉపాధ్యాయులు, పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



వెలగవలసలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

ఘనంగా బ్రెయిలీ జయంతి



బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న అధికారులు

రామభద్రపురం, న్యూస్‌టుడే: బ్రెయిలీ జయంతి వేడుకలు గురువారం స్థానిక భవిత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో రామకృష్ణంరాజు, ఎంఈఓ తిరుమలప్రసాద్, ఎమ్మార్సీ కొల్లి ఈశ్వరరావులు బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కోశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది దివ్యాంగులు ఉన్నత స్థాయిలో ఉండేందుకు కారణం బ్రెయిలీనే అన్నారు. విద్యార్థులు పాల్గొన్నారు.

మెట్టవలస(బొబ్బిలి గ్రామీణం), న్యూస్‌టుడే: అంధులకు చదువు నేర్చుకోవడానికి ప్రత్యేక లిపిని లూయిస్ బ్రెయిలీ రూపొందించారని మెట్టవలస ఏషియన్ ఎయిడ్ అంధుల పాఠశాల ప్రిన్సిపల్ సూర్యారావు అన్నారు. ఆయన జయంతి పురస్కరించుకుని ఈ పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సులభ పద్ధతిలో చదువు నేర్చుకోవడానికి వీలుగా 12 చుక్కల లిపిని బ్రెయిలీ ఆరు చుక్కలకు తగ్గించి విద్యాబోధనకు కృషి చేశారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి



నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

ఆరికతోట (రామభద్రపురం), న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెంకి సుధాకర్ కోరారు. ఆయన ఆధ్వర్యంలో ఆరికతోటలో గురువారం కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, నేటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించాలని లేకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. విజయ్‌చంద్ర, చిన్నారావు పాల్గొన్నారు.

పల్లెల్లో పరిశుభ్రత పనులు

తాటిపూడి(గుర్ల), న్యూస్‌టుడే: మండలంలోని తాటిపూడి పంచాయతీలో గురువారం పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. దీని పరిధిలోని అనుబంధ గ్రామాల్లో కూడా వీధహ కాలువల్లో పూడికను తొలగించారు. ఈ పనులను సర్పంచి అచ్చియ్యమ్మ, గ్రామ నేత అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షించారు.

చీపురుపల్లి

గృహనిర్మాణశాఖ ఏఈగా శ్యామ్

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల మండల గృహనిర్మాణశాఖ ఏఈగా బి.శ్యామ్ బాధ్యతలను గురువారం స్వీకరించారు. ఇక్కడ ఏఈగా పనిచేసిన ఆచారిని బిల్లుల చెల్లింపుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నందుకు అధికారులు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. పాచిపెంటలో ఏఈగా మపనిచేస్తున్న శ్యామ్‌ని ఇక్కడ నియమించారు.

పారదర్శకంగా ప్రభుత్వ ఫలాలు: జడ్పీ ఛైర్‌పర్సన్



కెల్లలో రక్షిత నీటి పథకాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ స్వాతిరాణి, చిత్రంలో ఎమ్మెల్యే మృణాళిని, నాయకులు

కెల్ల/గరికివలస(గుర్ల), న్యూస్‌టుడే: పేద ప్రజల సంక్షేమమే జన్మభూమి కార్యక్రమం ధ్యేయమని జిల్లాపరిషత్ ఛైర్ పర్సన్ శోభ స్వాతిరాణి అన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాల ఫలాలను పారదర్శకంగా అందిస్తామన్నారు. గురువారం మండలంలోని కెల్ల గ్రామంలో రూ.43 లక్షల వ్యయంతో నిర్మించిన రక్షిత నీటిపథకాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జన్మభూమి.. మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర విభజనతో అన్ని విధాలుగా నష్టపోయి ఆర్థిక ఇబ్బందులో ఉన్నా పేదప్రజల సంక్షేమానికి పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిమిడి, మృణాళిని, ఎంపీపీ జమ్ము సత్యం, జడ్పీటీసీ సభ్యురాలు టి.పద్మిని, గ్రామ తెదేపా నేతలు సాంబ రాజు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంపై ఎమ్మెల్యే అసంతృప్తి

కెల్ల గ్రామంలో గురువారం పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే కిమడి మృణాళిని పరిశీలించారు. పప్పు ఇంత పలచగా ఉంటే ఎలా? వండిన కూర సరిపోతుందా? దీన్ని పర్యవేక్షించాల్సిన బాధ్యత లేదా అంటూ ప్రధానోపాధ్యాయున్ని ప్రశ్నించారు. ఈ పథకం నిర్వాహకులు ఎంతో కొంత మిగుల్చుకోవడానికి చూస్తారని, ఇలా చేస్తే విద్యార్థులకు పోషకారం ఎలా సాధ్యం అంటూ అసంతృపి వ్యక్తం చేశారు. గరికివలస గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన రక్షితనీటిపథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. జన్మభూమి గ్రామసభలో రేషన్‌కార్డులు, చంద్రన్నకానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.కిరణ్‌కుమార్, మాజీ ఎంపీపీ వి.సన్యాసి నాయుడు, ఎంపీడీవో రవిచంద్ర, తహసీల్దారు ఆదిలక్ష్మి, సర్పంచి కె.రమణమ్మ, ఎంపీటీసీ సభ్యుడు సూర్యనారాయణ. గోవింద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా పథకాల అమలు

తాటిగూడ(గరివిడి), న్యూస్‌టుడే: రాజకీయాలకు అతీతంగా అర్హులకే ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూరుస్తున్నట్లు జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు బలగం కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని తాటిగూడ గ్రామంలో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా పాలనను అందించడమే తెదేపా ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాలనావ్యవస్థలన్నీ ప్రజల ముంగిటకే తీసుకువచ్చి పారదర్శకతతో పనిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆ గ్రామస్థుల తరుపున పీఏసీఎస్ అధ్యక్షుడు యడ్ల అప్పారావు సభ దృష్టికి తీసుకువచ్చారు. తోటపల్లి ప్రధాన కాలువ నుంచి గజపతినగరం బ్రాంచ్ కెనాల్ ద్వారా పిల్ల కాలువలను ఏర్పాటు చేసి ఈ ప్రాంత పంట భూములకు సాగునీరు అందివాలని కోరారు. గ్రామం పక్క నుంచి వెలుతున్న గడిగెడ్డ రక్షిత నీటిపథకం నుంచి తాటిగూడకు తాగునీరు అందించాలన్నారు. రేషన్, ఆధార్ కార్డుల్లో తక్కువ వయస్సు నమోదై అర్హత ఉన్నా పింఛను అందని పేదలకు న్యాయం చేయాలని విన్నవించారు. ముందుగా గ్రామంలో ప్రాథమిక పాఠశాలను జడ్పీ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, అధికారులు సందర్శించారు. గ్రామ సర్పంచి, ఎంపీటీసీ సభ్యులతో పాటు పలువురు దాతలు ముందుకు వచ్చి పాఠశాలకు రంగులు వేసేందుకు రూ.30 వేలు విరాళాలు అందించడాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సుభాస్‌బాబు, గ్రామ సర్పంచి వెంకట రమణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు శనపతి పైడితల్లి, తెదేపా నేత శనపతి సన్యాసి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే ...

కొండలక్ష్మీపురం (గరివిడి), న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారానికి జన్మభూమి- మాఊరు కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చక్కని వేదిక కల్పించిందని, దీన్ని అంతా సద్వినియోగం చేసుకోవాలని మండలాధ్యక్షురాలు పైల సింహాచలం అన్నారు. మండలంలోని కొండలక్ష్మీపురం, ఏనుగువలస గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి గ్రామ సభల్లో ఆమె పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రజల చెంతకు పంపి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. గ్రామసభలో పలు సమస్యలను స్థానికులు లేవనెత్తారు. ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు నిర్మించుకోవాలని చెబుతున్న అధికారులు బిల్లులు సక్రమంగా చెల్లించడం లేదని పలువురు మహిళలు నిలదీశారు. గ్రామంలో 94 ఇంకుడు గుంతలు తవ్వగా 30 మందికే బిల్లులిచ్చారని, 400 మరుగుదొడ్లు నిర్మించుకున్నా.. అరకొరగానే చెల్లించారన్నారు. బిల్లు బకాయిలను చెల్లించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నట్లు వాపోయారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఎంపీపీ



గర్భాం జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎంపీపీ సన్యాసినాయుడు



కొండలక్ష్మీపురంలో అధికారులతో కలిసి జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ సింహాచలం

సింహాచలం అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రెడ్డి భారతి, ఎంపీటీసీ సభ్యురాలు శనపతి లక్ష్మీ, ఉప సర్పంచి పి.కామేశ్వరరావు, మాజీ మండలాధ్యక్షుడు పైల బలరాం తదితరులు పాల్గొన్నారు.



తాటిగూడ గ్రామసభలో మాట్లాడుతున్న జడ్పీ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గర్భాం/ బిల్లలవలస(మెరకముడిదాం), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెరకముడిదాం మండలాధ్యక్షుడు తాడ్డి సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని గర్భాం, బిల్లలవలస గ్రామాల్లో గురువారం జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామసభల్లో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తెదేపా ప్రభుత్వాన్ని అందరూ ఆదరించాలన్నారు. సంక్షేమ పథకాల అమల్లో లోటుపాట్లను సవరించుకుని, ప్రజా సమస్యల పరిష్కారానికి జవాబుదారీతనంతో పనిచేయాలనే పాలనా వ్యవస్థను ప్రజల ముంగిటకు ప్రభుత్వం తీసుకొస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు పెందుర్తి సింహాచలం, ఎంపీడీవో త్రినాధరావు, తహసీల్దారు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సాధికార మిత్రలను భాగస్వామ్యం చేయండి

పేరిపి(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో అన్ని రంగాలకు చెందిన వారితో పాటు ప్రభుత్వం ఇటీవల నియమించిన సాధికారమిత్రలు, యువతను భాగస్వామ్యం చేయాలని రాష్ట్ర పశు సంవర్ధశాఖ సంచాలకుడు, నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసరావు అన్నారు. చీపురుపల్లి మండలంలోని పేరిపి గ్రామ పంచాయతీ ప్రధాన కేంద్రంలో గురువారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. గ్రామసభ జరుగుతున్న తీరును గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పెద్దలే కాకుండా అన్ని వర్గాల వారిని భాగస్వామ్యం చేసేలా అధికారులు ముందుకు సాగాలని ఆదేశించారు. పంచాయతీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులతో పాటు నెలకొన్న సమస్యలను జడ్పీటీసీ సభ్యుడు వరహాలనాయుడు తదితరులు వివరించారు. అనంతరం రామమందిరం ఆవరణలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని పరిశీలకుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు. గర్భిణులు, బాలింతలతో మాట్లాడారు. రక్తహీనత, పోషకాహారలోపం లేకుండా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలను గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు.



పేరిపి గ్రామసభలో పథకాలను వివరిస్తున్న విద్యార్థి మాటలను ఆసక్తిగా వింటున్న నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసరావు (వృత్తంలో)

పింఛను ఇవ్వరూ...!



వెంకటేశ్వరరావు

ఈయన పేరు అంపోలు వెంకటేశ్వరరావు. తాటిగూడ గ్రామస్థుడు.. వయస్సు 69 సంవత్సరాలు.. నిరుపేద. వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని కోరుతూ గత మూడు జన్మభూమిల్లో వినతులిచ్చినా ఇంత వరకు రాలేదని, ఈ సారైనా ఇప్పించాలంటూ గురువారం గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో ప్రజాప్రతినిధులు, అధికారులకు మొరపెట్టుకున్నాడు.. అన్ని అర్హతలున్నా పింఛను ఎందుకు రాలేదని పరిశీలించగా.. ఆధార్, రేషన్ కార్డుల్లో అతని వయస్సు తక్కువగా నమోదైనట్లు తేలింది. రేషన్ కార్డులో 55 ఏళ్లు, ఆధార్‌కార్డులో 62 ఏళ్లుగా ఉంది. వయస్సు నమోదులో దొర్లిన తప్పును సరిచేసి పింఛను అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన విన్నవించుకున్నాడు.

-న్యూస్‌టుడే, తాటిగూడ(గరివిడి)

స్వచ్ఛతకు దాతల చేయూత

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: స్వచ్ఛ చీపురుపల్లి దిశగా అడుగులు వేయడానికి సహకరిస్తున్న దాతలు ఆదర్శప్రాయులని మండల ప్రజాప్రతినిధులు అన్నారు. తిరుమల, బెల్లాన శ్రీనివాసరావు, అంధవరపు హరి, ఇజ్జురోతు అప్పన్నతో పాటు పంచాయతీ సిబ్బంది ఒక రోజు జీతంతో విరాళంగా అందజేసిన మొత్తంతో కొనుగోలు చేసిన చెత్త రిక్షాలను పంచాయతీ సర్పంచి మీసాల సరోజని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక భాగస్వామ్యంతో చీపురుపల్లిని చెత్తరహితంగా మారుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు రౌతు కాంతమ్మ, జడ్పీటీసీ సభ్యుడు వరహాలనాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు కామునాయుడు, కేంద్ర రిసోర్సు పర్సన్ వి.సుప్రియ, పంచాయతీ ఈవో శ్రీనివాసరావు, పంచాయతీ వార్డు మెంబర్లు ఆర్.స్వాతి, గవిడి సురేష్, పంచాయతీ శానటరీ ఇన్స్‌పెక్టరు జి.వేణుగోపాలరావు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దాతలు అందజేసిన చెత్త సేకరణ రిక్షాలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

ఆత్మగౌరవం కాపాడుకుందాం..

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణాలతో ప్రతి ఒక్కరు ఆత్మగౌరవాన్ని కాపాడుకుందామని చీపురుపల్లి పట్టణ పరిధికి చెందిన ఇంటర్, డిగ్రీ కళాశాల యాజమాన్య నిర్వాహకులు, అధ్యాపకులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో గాంధీ కూడలి, విజయనగరం ప్రధాన రహదారి, మూడు రోడ్ల కూడలి, లావేరు రోడ్డు మీదుగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.. శ్రీనివాస జూనియర్ కళాశాల, శ్రీ గాయత్రీ, అక్షర జూనియర్ తదితర కళాశాలల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల ఆవశ్యకతపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. తహసీల్దారు ముక్తేశ్వరరావు, మండల అధికారులు హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న కళాశాల విద్యార్థులు

నేటి జన్మభూమి గ్రామసభలు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి మండలంలోని రామలింగాపురం, అలజంగి పంచాయతీల్లో శుక్రవారం నిర్వహిస్తున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమం సందర్భంగా గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో పి.రామకృష్ణ తెలిపారు.

పట్టణంలో సినిమాలు

విష్ణు: 2 కంట్రీస్
వంశీ: ఒక్క క్షణం
అనురాగ్: ఎంసీఏ
అమోగ్: హలో

-న్యూస్‌టుడే, చీపురుపల్లి

చీపురుపల్లి

నేడు ఎన్ఎస్ఎస్ సేవాశిబిరం ప్రారంభం

రిక్షాకాలనీ(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: చీపురుపల్లిలోని శ్రీనివాస జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో పట్టణ పరిధిలో రిక్షా కాలనీలో ప్రత్యేక సేవా శిబిరం శుక్రవారం ప్రారంభమవుతుందని కళాశాల ప్రధానాచార్యులు ప్రసాద్ తెలిపారు. కాలనీలో వారం రోజుల పాటు చైతన్య, అవగాహన కార్యక్రమాలలను వలంటీర్లు నిర్వహిస్తారని ఎన్ఎస్ఎస్ అధికారి ఎం.వెంకటరమణ చెప్పారు



లే'అవుట్'నా..!

సిద్ధం చేసి ఆపై వృథాగా వదిలేసి.. ● పంపిణీకి నోచుకోని ఇంటి స్థలాలు ● నెరవేరని పేదల సొంతింటి కల


గరివిడి లేఅవుట్‌లో పంపిణీకి నోచుకోని ఇంటి స్థలాలు

నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలని గృహనిర్మాణ సంస్థ ద్వారా ప్రభుత్వం పక్కా ఇళ్లను మంజూరు చేస్తోంది. అసలు ఇంటి స్థలమే లేని వారుంటే ప్రభుత్వ పరంగా స్థలాలిచ్చి ఇళ్లు మంజూరు చేస్తోంది. ఇందుకోసం చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలో పలు గ్రామాల్లో లేఅవుట్లను అధికారులు సిద్ధం చేశారు. అంతా ఆర్భాటంగా చేశాక.. వాటిని అసలు పట్టించుకోకుండా వృథాగా వదిలేశారు. నియోజకవర్గంలో 13 చోట్ల లేఅవుట్లు అభివృద్ధి చేసినా ఇంతవరకు ఇంటి స్థలాల పంపిణీ చేపట్టలేదు. దీంతో సొంత ఇంటి స్థలం లేని పేదలకు నిరాశే మిగులుతోంది.

న్యూస్‌టుడే, గరివిడి

తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2016 సెప్టెంబరు నుంచి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా పేదలకు పక్కా-ఇళ్ల సదుపాయం కల్పిస్తోంది. మొదట్లో ప్రభుత్వం ఇచ్చే ఇళ్లలో 60 శాతం లబ్ధిదారుల సొంత స్థలాల్లోను, 40 శాతం లేఅవుట్లు వేసి ఇవ్వాలని నిర్ణయించింది. సొంత స్థలం లేని పేదలకు ఇంటి జాగాతో పాటు పక్కాగృహం మంజూరు చేయాలని భావించింది. ఇందుకు అవసరమైన లేఅవుట్లను సిద్ధం చేయాలని గృహ నిర్మాణ సంస్థకు సూచించింది. దీంతో అధికారులు ఆదరాబాదరాగా పలు చోట్ల లేఅవుట్లను సిద్ధం చేశారు.

● చీపురుపల్లి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 13 లేఅవుట్లను వేసేందుకు చర్యలు చేపట్టారు. గరివిడి మండలం కోడూరు, శివరాం, కోనూరు, వెంకుపాత్రునిరేగ, కోనూరు, రేగటి అగ్రహారం, శేరీపేట, దువ్వాంల్లోనూ, చీపురుపల్లి మండలం పత్తికాయవలసలో, గుర్ల మండలం అచ్యుతాపురం, పాలవలసల్లో, మెరకముడిదాం మండలం రాచగుమడాం, భీమవరం తదితర గ్రామాల్లో కాలనీ ఇళ్లకు లేఅవుట్ల ఏర్పాటుకు భూములు గుర్తించారు. దీంతో ఇంటి స్థలం లేని పేదలంతా లేఅవుట్లలో అవకాశం వస్తుందని ఆశించారు. ఆతరువాత లేఅవుట్లతో సంబంధం లేకుండా సొంతంగా కనీసం 200 చదరపు అడుగులు స్థలం ఉన్న వారికి ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ఇళ్లస్థలాల ప్రక్రియనంతా గృహనిర్మాణశాఖ అటకెక్కించేసింది. ప్రస్తుతం లేఅవుట్లన్నీ వృథాగా మిగిలాయి. తమను ఊరించి ఉసూరుమనిపించారంటూ ఇంటిస్థలంలేని నిరుపేదలు ఆవేదన చెందుతున్నారు.

ఎకరాల కొద్దీ వృథాగానే..

గరివిడి ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో గృహనిర్మాణ శాఖ భారీ లేఅవుట్‌ను సిద్ధం చేసింది. ఇక్కడ పేదలకు ఇంటి స్థలాలుగా ఇవ్వాల్సిన ఎకరాల కొద్దీ భూములు కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయి. గరివిడి పట్టణంలో దాదాపు 970 మంది పేదలకు ఇంటిస్థలాలను ఇచ్చి ప్రభుత్వ పరంగా పక్కా-ఇళ్లు మంజూరు చేయాలని భారీ లేఅవుట్‌ను అన్ని రకాల మౌలిక సదుపాయాలతో వేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 438 మంది పేదలకు లేఅవుట్లలో స్థలాలు కేటాయించి పక్కా ఇళ్లు మంజూరు చేశారు. ఇంకా 532 మంది లబ్ధిదారులకు సరిపడా ఇంటి స్థలాలు లేఅవుట్‌లో ఉన్నాయి. వీటిని ఇంత వరకు పంపిణీ చేయకుండా జాప్యం చేస్తుండడం పేదలను నిరాశపరుస్తుంది. రెండేళ్ల క్రితం ఈ లేఅవుట్‌లో 63 మంది పేదలకు ఇంటిస్థలాలను పంపిణీ చేయించారు. వీరికి పట్టాలిచ్చినా ఇంతవరకు ఇంటి స్థలాలను అప్పగించలేదు. ప్రస్తుతం గరివిడిలో సొంతంగా ఇంటిస్థలం లేని పేదలు వందల సంఖ్యలో ఉన్నారు. వీరంతా లేఅవుట్‌లో ఇళ్ల స్థలాల పంపిణీ ఎప్పుడా అని ఎదురుచూడాల్సి వస్తుంది. ఇదే విషయాన్ని కొందరు తెదేపా కార్యకర్తలు ఇటీవల ఎమ్మెల్యే కిమిడి మృణాళిని దృష్టికి తీసుకువెళ్లారు.

నిబంధన సడలించడం వల్లే..

ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లలో 40 శాతం లేఅవుట్లలో నిర్మాణాలు జరగాలని తొలుత పేర్కొన్న నిబంధనను తరువాత సడలించింది. సొంత స్థలాల్లో పూర్తిగా ఇళ్లు నిర్మించుకోవడానికి అనుమతులివ్వడంతో ముందుగా సిద్ధం చేసిన లేఅవుట్లపై దృష్టిసారించలేకపోయాం. లేఅవుట్ల కంటే సొంత స్థలాల్లోనే ఇళ్ల నిర్మాణాలకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. గరివిడి లేఅవుట్‌లో మిగిలి ఉన్న ఇంటిస్థలాలు ఇంకా పంపిణీ జరగాల్సి ఉంది.

–శ్రీనివాస్, డీఈఈ, గృహనిర్మాణ సంస్థ, చీపురుపల్లి

చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రానికి శంకుస్థాపన

పేరిపి(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పేరిపి పంచాయతీలో గురువారం ఉదయం చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపనను గ్రామ సర్పంచి శాంతమ్మ, ఎంపీటీసీ సభ్యుడు మోపాడ తేజేశ్వరరావు, పెద్ద చెరువు ఆయుకట్టు సంఘం అధ్యక్షుడు వై. అప్పారావునాయుడు తదితరులు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ నిధులతో చేపడుతున్న ఈ కేంద్రం పనులను రెండు నెలల వ్యవధిలో పూర్తి చేస్తామన్నారు. పంచాయతీని చెత్తరహితంగా మార్పు చేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ముక్తేశ్వరరావు, ఎంపీడీవో పి.రామకృష్ణ, ఈవోపీఆర్డీ సురేష్, ఉపాహ హామీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


చెత్త శుద్ధి కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచి శాంతమ్మ తదితరులు

అవగాహనతోనే అగ్ని ప్రమాదాల నివారణ

మెరకముడిదాం(న్యూస్‌టుడే): అవగాహన ఉంటే చాలా వరకు అగ్నిప్రమాదాలను నివారించుకోవచ్చని చీపురుపల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి డి.సింహాచలం అన్నారు. మండలంలోని నరసన్నపేట గ్రామంలో ఎంఎన్ఆర్ కళాశాల, శ్రీహర్ష డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా గురువారం వలంటీర్లకు అవగాహన కల్పించారు. మంటలు చెలరేగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రమాదాల నివారణ చర్యలు గురించి ఆయన వివరించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం.రాము, ఎన్ఎస్ఎస్ పోగ్రాం అధికారులు ఎస్.విశ్వేశ్వరరావు, టి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సింహాచలం

చీపురుపల్లిని స్వచ్ఛంగా మారుద్దాం


లావేరు రోడ్డులో తడి, పొడి చెత్త బుట్టలు అందజేస్తున్న ఎంపీపీ కాంతమ్మ, జడ్పీటీసీ సభ్యుడు తదితరులు

లావేరు రోడ్డు(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: చీపురుపల్లిని స్వచ్ఛ పట్టణంగా మారుద్దామని ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. గురువారం గ్రామ సర్పంచి మీసాల సరోజని అధ్యక్షతన జరిగిన కార్యాక్రమంలో స్థానికులకు తడి, పొడి చెత్త సేకరణకు చెత్త బుట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలాఅధ్యక్షురాలు రౌతు కాంతమ్మ, జడ్పీటీసీ సభ్యుడు మీసాల వరహాలనాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు రౌతు కామునాయుడు తదితరులు మాట్లాడారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ప్రతి పంచాయతీని చెత్త రహితంగా మార్చేందుకు కృషి సాగుతోందన్నారు. పట్టణంలో చెత్త నుంచి సంపద సృష్టికి ఘన, వ్యర్థ నిర్వహణ కేంద్రం ఏర్పాటైందన్నాను. స్థానికులంతా అందిస్తున్న చెత్త బుట్టల్లో తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా నిల్వ చేసి, స్వచ్ఛ రాయబారులకు అందజేయాలని రిసోర్సు పర్సన్ వి.సుప్రియ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.రామకృష్ణ, తహసీల్దారు బీఎం ముక్తేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు అరతిసాహు, శ్రీదేవి, వార్డు సభ్యులు ఆర్.స్వాతి, గవిడి సురేష్, పట్టణ తెదేపా అధ్యక్షుడు రౌతు నారాయణరావు, మండల శాఖ ప్రధాన కార్యదర్శి దన్నాన శ్రీరాములనాయుడు, పంచాయతీ ఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రామలింగాపురం(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పట్టణ తెదేపా అధ్యక్షుడు రౌతు కామునాయుడు, ఆర్ఈసీఎస్ అధ్యక్షుడు దన్నాన రామచంద్రుడులు అన్నారు. మండలంలోని రామలింగాపురంలో గురువారం సాయంత్రం వెలుగు ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతేడాది వరకు రామలింగాపురం పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం నిర్వహించేవారని, సొసైటీ సిబ్బంది గోనె సంచులను ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామంటూ రైతులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై ఆమె ఆదేశాల మేరకు పీఏసీఎస్‌లో ధాన్యం కొనుగోల కేంద్రాన్ని రద్దు చేసి వెలుగు ఆధ్వర్యంలో ఏర్పాటైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈసీఎస్ పాలకవర్గ సభ్యులు గవిడి నాగరాజు, ఏఎంసీ పాలకవర్గ సభ్యులు ఇప్పిలి సురేష్, జన్మభూమి కమిటీ సభ్యులు, పొదుపు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


రామలింగాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న తెదేపా నాయకులు

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం


పేరిపిలో మాట్లాడుతున్న జడ్పీటీసీ వరహాలనాయుడు, వేదికపై పరిశీలకుడు శ్రీనివాస్ (వృత్తంలో)

పేరిపి/ పీకే పాలవలస(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను మరింతగా ప్రజల్లో తీసుకెళ్లి వారి మన్ననలు అందుకునేలా ముందుకు సాగుతామని ప్రజాప్రతినిధులు అన్నారు. చీపురుపల్లి మండలంలోని పేరిపి, పీకే పాలవలస పంచాయతీ ప్రధాన కేంద్రాల్లో గురువారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామసభల్లో జడ్పీటీసీ సభ్యుడు మీసాల వరహాలనాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు రౌతు కామునాయుడు తదితరులు మాట్లాడారు. గత నాలుగేళ్ల తెదేపా హయాంలో ఎన్ని ఇబ్బందులున్నా ప్రజలకు మంచి పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మరింత మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పెద్ద చెరువు ఆయుకట్టు సంఘం అధ్యక్షుడు వై.అప్పారావునాయుడు మాట్లాడుతూ పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల సర్పంచులు వై.శాంతమ్మ, వి.సుజన, పీకే పాలవలస ఎంపీటీసీ సభ్యురాలు కలిశెట్టి పద్మ, పేరిపి పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు మోపాడ తేజేశ్వరరావు, తెదేపా నాయకులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, కలిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



గజపతినగరం

సామూహిక సీమంతాలు

రాచకిండాం(బొండపల్లి), న్యూస్‌టుడే: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ పర్యవేక్షణాధికారిణి వైజే గాయత్రి కోరారు. గురువారం రాచకిండాం పంచాయతీ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు జాగ్రత్తలు వివరించారు. బొండపల్లి ఐసీడీఎస్ క్లస్టర్ పరిధి గల పర్యవేక్షణాధికారిణి మేరీ వనితాదేవీ కొండకిండాం, కిండాం అగ్రహారం, ఒంపల్లి గ్రామాల్లో గర్భిణులకు సీమంతాలు చేశారు.

పూలేను మార్గదర్శకంగా తీసుకోవాలి

కెంగువ(గజపతినగరం), న్యూస్‌టుడే: సావిత్రీబాయి పూలే మహిళల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జి.వి.నారాయణ, అల్లు శంకరరావు అన్నారు. గురువారం కెంగువ పాఠశాలలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.




ఏడొంపుల గెడ్డ గుండా వృథాగా పోతున్న నీరు

సీఎం సారూ..

- నియోజకవర్గంలో ప్రధాన సమస్యలు
- గతంలో మీ దృష్టికి వెళ్లినా ఇంకా అలాగే

స్పందించాలి మీరు



ముఖ్యమంత్రి నేడు జిల్లాకు వస్తున్నందున ప్రధాన సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. గజపతినగరం నియోజకవర్గంలో పలు సమస్యలను గతంలో ముఖ్యమంత్రి దృష్టికి స్థానిక ఎమ్మెల్యే కె.అప్పలనాయుడు తీసుకువెళ్లారు. వాటిపై ఇప్పటికీ తగిన పరిష్కారాలు లభించనందున ప్రజలు వాటి పరిష్కారాలను కోరుతున్నారు.

– గజపతినగరం, న్యూస్‌టుడే

గడిచిన రెండు దశాబ్దాలుగా గజపతినగరం నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటును ప్రజలు కోరుకుంటున్నారు. గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, గంట్యాడ మండలాలతో పాటు భౌగోళికంగా దగ్గరగా ఉన్న సాలూరు నియోజకవర్గానికి చెందిన మెంటాడ మండల విద్యార్థులకు డిగ్రీ కళాశాల సేవలు అవసరం. ప్రస్తుతం డిగ్రీ చదివేందుకు విద్యార్థులు ప్రయివేటు, విజయనగరం, సాలూరు, బొబ్బిలి ప్రాంతాల్లో ఉన్న కళాశాలలను ఆశ్రయిస్తున్నారు. రెండు దశాబ్దాలుగా డిగ్రీ కళాశాల ఏర్పాటు ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని రెండో విడత జన్మభూమి కార్యక్రమానికి బొండపల్లికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే వివరించారు. ఇప్పటికీ ఈ ప్రతిపాదన రూపుదాల్చనందున శుక్రవారం జిల్లాకు వస్తున్న చంద్రబాబు పరిష్కారం చూపుతారనే ఆశతో ఎదురు చూస్తున్నారు.

కుళాయి నీటికి భరోసా లభించేనా

గజపతినగరం నియోజకవర్గంలో గల అన్ని గ్రామాల్లో ప్రతిఇంటికీ కుళాయి అందించేందుకు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ప్రతిపాదనలు ఉన్నందున ప్రాజెక్టు అమలుకు సంబంధించిన ప్రకటన ముఖ్యమంత్రి నోటినుంచి వస్తుందని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో గల దత్తిరాజేరు, బొండపల్లి, గజపతినగరం, గంట్యాడ మండలాల్లో ప్రస్తుతం ఉన్న పథకాలతో పాటు అదనంగా రూ.98 కోట్లు మంజూరు చేస్తే మొత్తం అన్ని గ్రామాల్లో ప్రతిఇంటికీ తాగునీరు అందుతుందనే అంచనాలను అధికారులు సిద్ధం చేశారు. ఈ పథకం వస్తే నాలుగు మండలాల్లో ఉన్న 125 గ్రామ పంచాయతీలకు తాగునీటి సమస్యలు లేకుండా పోతాయి. పథకం మంజూరుకు నియోజకవర్గ వాసులు ఎదురు చూస్తున్నారు.



మరిన్ని ఎకరాలకు సాగునీరు

గజపతినగరం, దత్తిరాజేరు మండలాల్లో ఉన్న ఏడొంపుల గెడ్డ, చంపావతి నదులకు సంబంధించిన నీరు వృథాగా పోతుంది. వర్షాకాలంలో నీటిని పొలాలకు మళ్లించేందుకు రెండు మండలాల్లో ఆరు వరకు అడ్డుకట్టలు ఏర్పాటు చేస్తే రెండు మండలాల్లో 5 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. గతంలో ఉన్న కట్టలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. లింగాలవలస, వంగర, పెదకాద ప్రాంతాల్లో నిర్మాణాలు చేయాలి. ఇప్పటికే ఉన్న గజపతినగరం, తుమ్మికాపలి ఆనకట్టలను బలోపేతం చేయడం, 13 వంతుల కాలువ, ఎం.ఎన్.ఛానల్, నిమ్మాదికట్టు, రాణీసర్కార్ ఛానల్ మరమ్మతు చేస్తే నీరు పుష్కలంగా రైతుల పొలాలకు లభిస్తుంది. ఈ మేరకు ఉన్న ప్రతిపాదనలను అమలు చేయాల్సి ఉంది. వీటిపై ముఖ్యమంత్రి స్పందిస్తారని రైతులు ఆశతో ఎదురు చూస్తున్నారు.

కానరాని పారిశ్రామిక అభివృద్ధి

గజపతినగరం నియోజకవర్గం పూర్తిగా పరిశ్రమలకు దూరంగా ఉండడంతో యువతకు ఉపాధి అవకాశాలు పూర్తిగా లేవు. పరిశ్రమల ఏర్పాటు జరిగితే యువత ఉపాధిని పొందేందుకు అవకాశం ఉంది. మరుపల్లి ప్రాంతంలో ఉన్న కొండవద్ద 200 ఎకరాల వరకు భూమిని పరిశ్రమల అభివృద్ధికి కేటాయించారు. గడిచిన నాలుగేళ్లుగా పరిశ్రమల ఏర్పాటుకు భూములు కేటాయించినప్పటికీ ఒక్కటీ ఏర్పాటు కాలేదు. చిన్న పరిశ్రమల ఏర్పాటు జరిగితే స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. నియోజకవర్గానికి ఒక సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి లక్ష్యం ఉన్నప్పటికీ ఆచరణ జరగలేదు.



అవసరమైన బాహ్యవలయ రహదారి



గజపతినగరం నియోజకవర్గ కేంద్రంలో జాతీయ రహదారి గ్రామం మధ్యనుంచి వెళ్లడంతో ప్రజలు నిత్యం వాహనాలతో ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని విస్తరణ జరిపేందుకు జాతీయ రహదారి అథారిటీ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో బాహ్యవలయ రహదారిగా మార్పుచేస్తే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయి. విస్తరణ ద్వారా వచ్చే సమస్యల నుంచి ప్రజలు బయటపడతారు. ప్రజలంతా బాహ్యవలయ రహదారిని కోరుకుంటున్నారు. గజపతినగరం పట్టణంలో నుంచి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రతిరోజూ ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. గజపతినగరం నుంచి చీపురుపల్లి, నెల్లిమర్ల నియోజకవర్గాలకు వెళ్లేవారికి బాహ్యవలయ రహదారి అనుకూలంగా మారుతుంది. ఈ రహదారి నిర్మాణానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపించారు. సమస్యను పరిష్కరించేందుకు సీఎం స్పందిస్తారని ఆశగా ఎదురు చూస్తున్నారు.

"డిగ్రీ కళాశాల ఏర్పాటు, ఇతర సమస్యలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాం. సాగునీటి పథకాలకు సంబంధించిన అడ్డుకట్టల అభివృద్ధికి ప్రతిపాదనలు చేశాం. కొన్ని మంజూరు దశలో ఉండగా మరికొన్నింటి మంజూరు అవసరంగా ఉంది. బాహ్యవలయ రహదారిపై ప్రతిపాదనలు తయారు చేసి పంపించాం. పరిశ్రమల కేంద్రం ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పడతాయనే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది."

– కె.అప్పలనాయుడు, ఎమ్మెల్యే

బాధిత కుటుంబానికి పరామర్శ

వంగర(దత్తిరాజేరు), న్యూస్‌టుడే: మండలంలోని వింధ్యవాసి సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో మృతిచెందిన నాగూరు ప్రసాద్ కుటుంబాన్ని పలువురు తెదేపా నాయకులు గురువారం పరామర్శించారు. స్థానిక శాసన సభ్యులు డా. కె.ఎ.నాయుడు ఎంపీటీసీ సభ్యురాలు రాణి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండల తెదేపా కన్వీనర్ బోడసింగి సత్తిబాబు, ఎంపీపీ రాజేశ్వరి నియోజకవర్గ సమన్వయకర్త చప్ప చంద్రశేఖర్, నాయకులు చుక్క సన్యాసినాయుడు, పి.కేశవరావు, నారాయణమూర్తిరాజు, గౌరినాయుడు, దేవుడు, కృష్ణ, బంగారునాయుడుతో పాటు మరికొంత మంది నాయకులు, కార్యకర్తలు మృతురాలి భార్య అయిన ఎంపీటీసీ సభ్యురాలు రాణి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ ఎంపీటీసీ సభ్యురాలి కుటుంబాన్ని పార్టీపరంగా అన్నివిధాలుగా శాసన సభ్యులు డా. కె.ఎ.నాయుడు ఆదుకుంటారన్నారు.

నిర్మాణాలకు శంకుస్థాపనలు

గజపతినగరం, న్యూస్‌టుడే: మండలంలోని కొనిశ గ్రామ పంచాయతీ భవనంలో మరుగుదొడ్లు నిర్మించేందుకు ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి గురువారం శంకుస్థాపన చేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శేషగిరిరావు, స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్.ఐ. వరప్రసాద్ వీటి నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో ఈశ్వరరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



కొనిశ గ్రామంలో కళాకారుల ప్రదర్శన

ప్రభుత్వ పథకాలపై కళాజాత

గజపతినగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కళాజాతలను ఏర్పాటు చేసింది. ప్రజలకు అర్థమయ్యేలా నాటికలతో అవగాహన కల్పించేందుకు మండలంలో గురువారం విజయనగరానికి చెందిన బృందం ప్రదర్శనలు అందించారు. తహసీల్దార్ బృందంతో వీరు గ్రామాలకు వెళ్లి ఓడీఎఫ్, ఇతర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేశారు.

జన్మభూమి బహిష్కరణ

బుడతనాపల్లి(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని బుడతనాపల్లి గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించినట్లు సర్పంచి బుద్ధరాజు రాంబాబు తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తాను సర్పంచిగా ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందజేయలేని పరిస్థితి నెలకొందన్నారు. జన్మభూమి కమిటీల సభ్యులు తమకు నచ్చిన వారికి సంక్షేమ పథకాలు ఇవ్వాలని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. అటువంటి పరిస్థితిలో పంచాయతీలను ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని ప్రశ్నించారు. వైకాపా కూడా ఈ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు వర్రి మల్లునాయుడు తెలిపారు. ఉప సర్పంచి సుధీర్ పాల్గొన్నారు.

పెణసాం(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పెణసాం గ్రామంలో శుక్రవారం నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమం స్థల మార్పిడి చేస్తే బహిష్కరిస్తామని సర్పంచి లెంక మోహనరావు తెలిపారు. పంచాయతీ కార్యాలయం వద్ద కాకుండా వారికి నచ్చిన స్థలంలో నిర్వహిస్తే సభను బహిష్కరిస్తామన్నారు.

రంగవల్లుల పోటీలు

పాతబగ్గాం(గజపతినగరం) న్యూస్‌టుడే: విద్యార్థులకు రంగవల్లుల పోటీలు ఏర్పాటు చేయాలని విద్యాశాఖ సూచించింది. ఈ మేరకు గురువారం పాతబగ్గాం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు వివిధ ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.



వేసిన ముగ్గులతో పాతబగ్గాం విద్యార్థులు

అన్నకూటోత్సవం

గజపతినగరం, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం రామ మందిరం వద్ద ఉన్న వెంకటేశ్వర ఆలయంలో అన్నకూటోత్సవం(తిరుప్పావడి సేవ) నిర్వహించారు. అన్నం, ఇతర ఆహార పదార్థాలతో పూజలు చేశారు. అధికంగా భక్తులు పాల్గొన్నారు.



స్వామి వద్ద ఆహార పదార్థాలు

నేటి గ్రామసభల వివరాలు

బొండపల్లి, న్యూస్‌టుడే: మండలంలో శుక్రవారం వేంద్రాం, గొల్లుపాలెం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్పీడీవో ఎం.ప్రకాశరావు తెలిపారు. ఈ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: మండలంలోని మరడాం, చినచామలాపల్లి, ఇంగిలాపల్లి, పెదకాద గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కృష్ణవేణి, తహసీల్దారు కల్పవల్లి తెలిపారు. ఈ గ్రామసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

కిండాం అగ్రహారం(బొండపల్లి), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారిణి బి.లక్ష్మీదీపిక తెలిపారు. పాడిరైతులు ఈ శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు.

రహదారి నాణ్యత పరిశీలన

కొటారుబిల్లి కూడలి(గంట్యాడ), న్యూస్‌టుడే: మండలంలోని కొటారుబిల్లి కూడలి నుంచి 1.4 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనుల నాణ్యతను పరిశీలించేందుకు ఆర్‌అండ్‌బీ క్వాలిటీ కంట్రోల్ డీఈఈ రమణ ఆధ్వర్యంలో గురువారం నమూనాలు సేకరించారు. కొటారుబిల్లి కూడలి నుంచి బుడతనాపల్లి వెళ్లే దారిలో రూ.90 లక్షలతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యత పరీక్షలు చేపట్టారు. క్వాలిటీ కంట్రోల్ ఏఈఈలు పాల్గొన్నారు.

గజపతినగరం



అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

జన్మభూమిలో ఎమ్మెల్యే నాయుడు



ఒంపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయుడు

ఒంపల్లి, కిండాం అగ్రహారం(బొండపల్లి), న్యూస్‌టుడే: నియోజకవర్గాన్ని ప్రగతి బాటలో నడిపించడానికి ప్రజలు సహకరించాలని శాసన సభ్యులు డా. కేఏ నాయుడు అన్నారు. ఒంపల్లి గ్రామంలో గురువారం సర్పంచి ఇల్లాపు కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందన్నారు. అనేక పథకాలు నిర్వహించి ప్రజల క్షేమాన్ని చూస్తున్న ఈ ప్రభుత్వానికి అండదండలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మండల ప్రత్యేకాధికారి కె.టి.బాలత్రిపురసుందరి, జడ్పీటీసీ సభ్యుడు బండారు బాలాజీ, ఎమ్పీడీవో ఎం.ప్రకాశరావు, ఉప తహసీల్దార్ కె.శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి సింహాచలం, వ్యవసాయాధికారి రవీంద్ర, ఎమ్పీటీసీ సభ్యుడు బి.ఆదినారాయణ, రాష్ట్ర విద్యాహక్కుల అమలు కమిటీ సభ్యుడు ఎంసీ హెచ్ గౌరీశంకర్రావుతో పాటు వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. కిండాంఅగ్రహారంలో నక్కాన బంగారయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ డి.బాపిరాజు గ్రామసభ నిర్వహించారు. ఈవో పీఆర్‌డీ రవికుమార్, గృహనిర్మాణశాఖ ఏఈ వెంకట్రావు, ఇరిగేషన్ ఏఈ జగన్నాథం, ఎమ్పీటీసీ సభ్యురాలు వి.మణి, గజపతినగరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎన్.సన్యాశిరావు పాల్గొన్నారు. కొండకిండాం గ్రామంలో సర్పంచి ముంజేటి పార్వతి అధ్యక్షతన ఎమ్పీడీవో ఎం.ప్రకాశరావు సభను ప్రారంభించారు. పింఛన్ల విషయంపై బి.అప్పారావు అనే వ్యక్తి అధికారుల తీరుపై మండిపడ్డాడు. కొంత దురుసుగా ప్రవర్తించడంతో పోలీసు సిబ్బంది రంగంలోకి దిగి అతన్ని బయటకు పంపించారు. అయినా ఇరువర్గాల మధ్య రగడ చోటుచేసుకుంది. ఇంతలో గజపతినగరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ బి.నర్సింహవర్మ, జడ్పీటీసీ సభ్యులు బాలాజీ వచ్చి మాట్లాడుతూ గ్రామసభల్లో ఇలాంటి పద్ధతి మంచిది కాదన్నారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షులు కోరాడ కృష్ణ, మాజీ సర్పంచి ఎం.గణపతి, ఉప తహసీల్దార్ శ్రీనివాసరావు, పీఆర్ జేఈ అప్పలనాయుడు, ఏవో రవీంద్ర పాల్గొన్నారు.

కె.కృష్ణాపురం/ తాడెందొరవలస/ కోమటిపల్లి(దత్తిరాజేరు), న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే జన్మభూమి గ్రామసభలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి పడాల అరుణ అన్నారు. గురువారం కె.కృష్ణాపురంలో జరిగిన గ్రామ సభలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమంలో కొన్నివేల సమస్యలు పరిష్కారమవుతున్నట్లు తెలిపారు. అధిష్ఠానం సూచన మేరకే తాను గ్రామసభల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దారు కల్పవల్లి అధ్యక్షతన శాఖల వారీగా సమీక్ష జరిగింది. అనంతరం చౌదంతివలసలో గ్రామసభ జరిగింది. తాడెందొరవలసలో ఎంపీడీవో కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ బెజవాడ రాజేశ్వరి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించారు. మండల ప్రత్యేకాధికారి వెంకటరావు, పలు శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కొనిశ, మర్రివలస, కొత్తబగ్గాం(గజపతినగరం), న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చంద్రబాబునాయుడు ప్రభుత్వం అధికారులను, ప్రజాప్రతినిధులను జన్మభూమి పేరుతో ప్రజల వద్దకు పంపించిందని మండలాధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి అన్నారు. గురువారం కొనిశ గ్రామంలో జరిగిన గ్రామసభలో పాల్గొని ప్రసంగించారు. సభలో ప్రజలు అడిగిన సమస్యలకు అధికారులతో సమాధానాలు చెప్పించారు. ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు మక్కువ శ్రీధర్ లబ్ధిదారులకు చంద్రన్న బీమా మొత్తాలు, పాసు పుస్తకాలు, చంద్రన్న కానుకలను అందించారు. రైతులకు వ్యవసాయ పరికరాలను అందించారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం ఆసుపత్రి కమిటీ అధ్యక్షుడు మిత్తిరెడ్డి వెంకటరమణ, తహసీల్దార్ బి.శేషగిరిరావు, వ్యవసాయాధికారి సంగీత, మండల విద్యాశాఖాధికారి విమలమ్మ ఇతర అధికారులు పాల్గొన్నారు. సాలిపేటలో మండల ప్రత్యేక అధికారి ఎం.ఆశాదేవి, ఎంపీడీవో బి.ఈశ్వరరావు గ్రామసభను నిర్వహించారు. కొనిశలో శ్రీలక్ష్మీగణపతి మహిళా సంఘ సభ్యులు తమకు ఇప్పటికీ పసుపు కుంకుమ డబ్బులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మర్రివలసలో రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. కొత్తబగ్గాంలో ఉన్న సమ్యలను పరిష్కరించాలని, రహదారులు సరిగా లేవని, సాగునీటి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరారు. గ్రామాల్లో అధికారులను పలు సమస్యలపై ప్రజలు ప్రశ్నించారు.



కె.కృష్ణాపురం గ్రామసభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి అరుణ



కొండకిండాంలో పింఛన్లు ఇవ్వలేదని రభస

బుడతనాపల్లి, చినమానాపురం(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్మభూమి కార్యక్రమంలో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని జడ్పీటీసీ సభ్యులు కొరుపోలు రమేష్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని బుడతనాపల్లి, చినమానాపురం గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంతోనే గ్రామాభివృద్ధి జరిగిందన్నారు. తహసీల్దార్ నీలకంఠరావు, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కరరావు, వైఎస్ ఎంపీపీ రంది రామునాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రామభద్రపురం, మోకాలుపాడు(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధే జన్మభూమి కార్యక్రమం లక్ష్యమని ఎంపీడీవో రమణమూర్తి అన్నారు. గురువారం మండలంలోని రామభద్రపురం, మోకాలుపాడు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తామన్నారు. సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.



కొనిశలో లబ్ధిదారులకు పింఛను పత్రాలు, చంద్రన్న కానుకలు అందిస్తున్న ఎంపీపీ శ్రీదేవి, జడ్పీటీసీ సభ్యుడు శ్రీధర్

కూరగాయల ధరలు

గజపతినగరం మార్కెట్లో గురువారం నాటి కూరగాయల ధరలిలా ఉన్నాయి.(కిలో రూ.లలో) వంగ: 40, బెండ: 40, దొండ: 40, కాకర: 40, బీర: 40, టమాటా: 20, ఉల్లి: 40, బంగాళాదుంప: 20, చిక్కుడు: 40, బీట్‌రూట్: 40, క్యారెట్: 60, ఆనప: 12, మునగ: 2, అరటి: 3.

– గజపతినగరం, న్యూస్‌టుడే

తెరపై ఈనాడు

శ్రీవెంకటేశ్వర– **ఎంసీఏ**, గంగరాజ్– **ఒక్క క్షణం** , సూర్యా– **హలో!**

– గజపతినగరం, న్యూస్‌టుడే

గ్యాస్ సమాచారం

గజపతినగరం శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో గల కోమటిపల్లి, వింధ్యవాసి, వి.కృష్ణాపురం, వంగర, చుక్కపేట, దత్తి, గొభ్యాం, దత్తిరాజేరు, పోరలి, గడసాం, చినకాద, రామన్నపేట, జిన్నాం, లింగాలవలస, తుమ్మికాపల్లి, లోగీశ గ్రామాల్లో గడిచిన వారంరోజుల్లో ఆన్‌లైన్లో నమోదు చేసుకున్న వినియోగదారులకు శుక్రవారం వ్యాన్‌తో గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారని నిర్వాహకులు తెలిపారు.

– గజపతినగరం, న్యూస్‌టుడే

నేటి చంద్రన్న వైద్యసేవలు

గజపతినగరం ఆసుపత్రి పరిధిలో గల కనిమెరక, కొంపంగి గ్రామాల్లో శుక్రవారం ఉదయం, మీసాలపేట, రయింద్రాం గ్రామాల్లో మధ్యాహ్నం చంద్రన్న సంచార వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహక సంస్థ ప్రతినిధి సూరజ్ తెలిపారు.

– గజపతినగరం, న్యూస్‌టుడే

అంధకారంలో ఆర్టీసీ సముదాయం

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరం ఆర్టీసీ కాంప్లెక్సు గత నాలుగు రోజులుగా అంధకారంలో ఉంది. కాంప్లెక్సు వస్తున్న విద్యుత్తు తీగ తెగిపోయినా ఎవరూ పట్టించుకోలేదు. శీతాకాలం కావడంతో కళాశాలలు, పాఠశాలలు విడిచిపెట్టే సమయానికి చీకటి పడడంతో విద్యార్థులు బస్సుల కోసం చీకట్లోనే వేచి చూస్తున్నారు. మద్యం దుకాణం పక్కనే ఉండడంతో తాగుబోతులు ఏం చేస్తారోనని భయాందోళనకు గురవుతున్నారు. తక్షణమే విద్యుత్తు సమస్యను పరిష్కరించాలని వారంతా కోరుతున్నారు.

మరుగుదొడ్డి నిర్మాణాలపై అవగాహన

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆరుబయట మలవిసర్జన చేయడంతో వ్యాధులు విస్తరిస్తాయని, ప్రతిఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకుని వినియోగించడంతో ఆరోగ్యంగా ఉంటారని మండల విద్యాశాఖాధికారి విజయలక్ష్మి అన్నారు. గురువారం బుడతనాపల్లి, చినమానాపురం గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మరుగుదొడ్డి ఆవశ్యకతపై విద్యార్థులు ప్రదర్శించిన నాటికల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన చేయడంతో వ్యాధులు విస్తరిస్తున్నాయని, వాటిని నిర్మూలించాలంటే మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. అనంతరం మరుగుదొడ్డి వినియోగంపై నాటికల ద్వారా విద్యార్థులు అవగాహన కల్పించారు. తహసీల్దార్ నీలకంఠరావు, ఇంఛార్జి ఈవోపీఆర్‌డీ శివాజి పాల్గొన్నారు.



నాటిక ప్రదర్శనలో విద్యార్థులు

స్వచ్ఛతపై అవగాహనా ర్యాలీలు



బుడతనాపల్లిలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, ప్రజాప్రతినిధులు

బుడతనాపల్లి(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవడం ఎంతో అవసరమని జడ్పీటీసీ సభ్యులు కొరుపోలు రమేష్‌కుమార్ అన్నారు. గురువారం బుడతనాపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గ్రామంలో చేపట్టిన అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన నిర్మూలనకు అంతా సహకరించినప్పుడే వ్యాధులు లేని గ్రామాన్ని చూస్తామన్నారు. అనంతరం పుర వీధులలో అవగాహన ర్యాలీ చేపట్టారు. తహసీల్దార్ నీలకంఠరావు, ఇంఛార్జి ఈవోపీఆర్‌డీ శివాజి, ప్రధానోపాధ్యాయిని మాలతి పాల్గొన్నారు.

ఒంపల్లి(బొండపల్లి), న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారిణి కేటీ బాలత్రిపురసుందరి అన్నారు. ఒంపల్లిలో సాక్షరభారత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాల ప్రచారంపై నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఎమ్పీడీవో ఎం.ప్రకాశరావు, ఉప తహసీల్దార్ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు జి.నర్సింగరావు, ఎంఈవో సింహాచలం, ఎంసీవో వి.చంద్రరావు, సర్పంచి ఇల్లాపు కృష్ణ, ఎమ్పీటీసీ సభ్యుడు బి.ఆదినారాయణ, సాక్షరభారత్ గ్రామ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

లోగీశ(గజపతినగరం), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులు గురువారం గ్రామాల్లో ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ ర్యాలీలను నిర్వహించారు. గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు కేవీబీ విఠల్ ఆధ్వర్యంలో మెంటాడ రోడ్డు, జాతీయ రహదారి, ఎంపీడీవో కార్యాలయం రహదారి గుండా ర్యాలీ నిర్వహించి మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రధానాచార్యులు ఎం.శ్రీనివాసరావు అధ్వర్యంలో గజపతినగరం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. లోగీశ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు దన్నాన తిరుపతిరావు, పాఠశాల సిబ్బంది కార్యదర్శి ప్రసాద్, విద్యార్థులు, ఉపాధ్యాయులంతా పాల్గొన్నారు.



ఒంపల్లిలో సాక్షరభారత్ ఆధ్వర్యంలో ర్యాలీ

కురుపాం

అందరికీ శిక్షణ ఇవ్వాలి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: టెట్ పరీక్ష కోసం ఐటీడీఏలో దరఖాస్తు చేసుకున్న గిరిజన అభ్యర్థులందరికీ ఉచిత శిక్షణ ఇవ్వాలని గిరిజన సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు రంజిత్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ పరిమిత సంఖ్యలో శిక్షణ ఇవ్వాలని ఆలోచన చేస్తే పేద గిరిజన అభ్యర్థులు వేల రూపాయలు ఖర్చు చేసి శిక్షణ తీసుకునే పరిస్థితి లేదన్నారు. అందుకు దరఖాస్తు చేసుకున్న 390 మందికి ఉచిత శిక్షణ ఇప్పించాలని ఆయన కోరారు.

తోటపల్లి దేవస్థానంలో నేటి పూజలు

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ప్రధాన ఆలయంలో ఉదయం 4.30 గంటలకు కవాట ఉద్ఘాటన, ఆరాధన, ఉదయం 5.30 గంటలకు శ్రీవేంకటేశ్వరస్వామికి పంచామృతాభిషేకం, 6 గంటలకు శాత్తూమొరై, మంగళాశాసనం, బాలభోగం, 6.15 గంటలకు సర్వదర్శనం, నిత్యపూజలు, నిత్యకల్యాణం, మధ్యాహ్నం 12 గంటలకు మహారాజభోగం, 12.30 గంటలకు తలుపులు మూయుట, 3 గంటలకు తలుపులు తీయుట, సర్వదర్శనం, 6 గంటలకు ఆరాధన, 7.30 గంటలకు కవాట బంధనం నిర్వహిస్తారు.

లక్ష్యం 100

- ఉత్తమ ఫలితాల సాధనకు వందరోజుల ప్రణాళిక
- ప్రత్యేక తగరతులతో పాఠ్యాంశాలపై పట్టు



ఏజెన్సీలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించేందుకు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)అధికారులు వందరోజుల ప్రణాళికను సిద్ధం చేశారు. ప్రత్యేక తరగతుల నిర్వహణతో పాటు విద్యార్థులను గ్రేడ్లుగా విభజించి వినూత్న బోధన చేపడుతున్నారు. గతేడాది నుంచి సీసీఈ విధానం అమల్లోకి రావడంతో పరీక్షలంటే విద్యార్థుల్లో కొంత భయం నెలకొంటుంది. అలాంటి భయాన్ని పోగొట్టి నిరంతరం పరీక్షలను నిర్వహించి, విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నింపుతున్నారు. ఐటీడీఏ పీవో, డీడీ పర్యవేక్షణలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు తయారు చేసిన ప్రత్యేక పుస్తకాలను అందజేస్తున్నారు.

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని 34 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో వందరోజుల ప్రణాళిక అమలుచేస్తున్నారు. ఈ ఏడాది మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్షలకు 1,600 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు లేనట్లు గుర్తించిన ఐటీడీఏ పీవో లక్ష్మీశ ఇప్పటికే సామర్థ్యాల మెరుగు కోసం ప్రత్యేక నిపుణులతో శిక్షణ అందించారు. పదో తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా గతేడాది డిసెంబరు ఒకటి నుంచి వంద రోజుల ప్రణాళికను అమల్లోకి తీసుకొచ్చారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

వందరోజుల ప్రణాళికలో భాగంగా విద్యార్థులను ఏ, బి, సి, డి గ్రేడ్లుగా విభజించి సి, డి గ్రేడ్ల విద్యార్థులపైన ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. అన్ని గ్రేడ్లను కలిపి బృందాలుగా ఏర్పాటు చేసి, ఒక్కో బృందానికి ఒక్కో ఉపాధ్యాయుడిని నియమించారు. ఆయా బృందాల బాధ్యత ఆయా ఉపాధ్యాయులపై ఉంటుంది. కార్యక్రమంలో భాగంగా గిరిజన సంక్షేమ విద్యాశాఖ ప్రత్యేక కాలనిర్ణయ పట్టికను రూపొందించారు. ఈ కార్యాచరణ మార్చి 10 వరకు అమలు కానుంది. ప్రతి రోజు ఉదయం ఐదు గంటల నుంచి దినచర్య ప్రారంభమై రాత్రి తొమ్మిది గంటల వరకు తర్ఫీదుకు ప్రత్యేక షెడ్యూల్‌ను విడుదల చేశారు. పాఠ్యాంశాల బోధనతో పాటు సాధన, పరీక్షల నిర్వహణ చేపట్టనున్నారు.

ఐటీడీఏకి నివేదిక

వందరోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యేక కార్యాచరణను విడుదల చేశారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. అలాగే క్రమం తప్పకుండా రోజువారి, వారాంత, మాసాంతర పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేస్తున్నారు. విద్యార్థులకు వచ్చిన మార్కుల నివేదికను ఐటీడీఏ అధికారులకు అందజేస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, పాఠ్యాంశాలపై పట్టుసాధించేందుకు మరింత సాధన చేయిస్తున్నారు.

పాఠ్యాంశాలపై పట్టు



సీసీఈ విధానం అమలు కావడంతో పరీక్షలను కొంతమేర సొంత ఆలోచనలతో రాయాల్సి వస్తుంది. వందరోజుల ప్రణాళిక ద్వారా ప్రత్యేక తరగతులు నిర్వహించి, బోధన చేపడుతుండడంతో పాఠ్యాంశాలపై పట్టుసాధిస్తున్నాం. ఎప్పటికప్పుడు పరీక్షలు నర్విహిస్తుండం వల్ల తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు కష్టపడి చదివి మార్కులు సాధనకు కృషిచేస్తున్నారు. **- మండంగి కళ, పదోతరగతి విద్యార్థిని, పి.ఆమిటి**

ఉత్తమ ఫలితాలకు అవకాశం



ప్రత్యేక విద్యా ప్రణాళిక ద్వారా విద్యార్థులు తర్ఫీదు పొంది ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవకాశముంటుంది. నిరంతర సమగ్ర మూల్యాంకన పద్ధతిలో ప్రతి రోజు రెండు పరీక్షలు నిర్వహిస్తున్నాం. పాఠ్యాంశాల బోధనతో పాటు, ప్రయోగాలపై పట్టుసాధించేలా చర్యలు చేపడుతున్నాం. పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించి, మరింత సాధన చేయిస్తుండడంతో మంచి ఫలితాలు నమోదయ్యే అవకాశముంది.

- ఎన్.కృష్ణబాబు, ప్రధానోపాధ్యాయులు, గుమ్మలక్ష్మీపురం

ప్రణాళిక అమలుపై ప్రత్యేక దృష్టి



పదోతరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన వందరోజుల విద్యాప్రణాళిక ఐటీడీఏ పరిధిలోన 34 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. పదోతరగతి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులకు పరీక్షల వరకు అత్యవసర పరిస్థితుల్లో మినహా సెలవులు ఇచ్చే ప్రశ్నేలేదు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రణాళిక పక్కాగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులకు అప్పగించాం. ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ప్రణాళిక అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.

- నారాయణుడు, డీడీ, పార్వతీపురం



నెల్లూరు వైజ్ఞానిక ప్రదర్శనలో రెస్పో ప్రయోగం

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రదర్శన

కొమరాడ, న్యూస్‌టుడే: కొమరాడ జడ్పీ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు సీహెచ్.రామకృష్ణ తయారు చేసిన రెస్పో ప్రయోగం రాష్ట్రస్థాయికి ఎంపికైన విషయం విధితమే. గురువారం నెల్లూరులో జరిగిన ప్రదర్శనలో ప్రయోగ ఉపయోగాన్ని న్యాయనిర్ణేతలకు ఆయన వివరించారు. తుది ఫలితం శుక్రవారం వెలువడుతుందన్నారు.

నేటీ జన్మభూమి వివరాలు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలంలోని జన్మభూమి-మా ఊరు గ్రామసభలు శుక్రవారం ఎంపీడీవో బృందం ఉదయం గవరమ్మపేట, మధ్యాహ్నం పిప్పలబద్ర, తహసీల్దారు బృందం టీకేజమ్ములో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్యామ్‌సుందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్నిశాఖలు అధికారులు హాజరుకావాలని కోరారు.

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని శుక్రవారం తోటపల్లి, గిజబ, కొత్తూరు, కొత్తపల్లిలో జన్మభూమి గ్రామసభలు జరుగుతాయని తహసీల్దారు రాధాకృష్ణ తెలిపారు. ఆయా గ్రామాలలో జరిగే సభలకు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై ప్రజల సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని ఆయన కోరారు.

గ్రామసభ రద్దుపై నిరసన

నీలకంఠాపురం(కురుపాం), న్యూస్‌టుడే: ముందుగా ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం నీలకంఠాపురంలో జరగాల్సిన జన్మభూమి గ్రామసభ రద్దు చేయడంపై పంచాయతీ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. గురువారం జరగాల్సిన గ్రామసభను రద్దుచేసి రస్తాకుంటుబాయిలో నిర్వహించడంతో ప్రజలు అసహనం చెందారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ హిమరిక నీలకంఠేశ్వరరావు మాట్లాడుతూ గ్రామసభకు పంచాయతీలోని 15 గ్రామాల ప్రజలు పంచాయతీ కేంద్రానికి చేరుకున్నారని, సభను రద్దుచేస్తున్నట్లు అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంతో వ్యయప్రయాసలకు ఓర్చి కొండల మీద నుంచి వచ్చిన గిరిజనులు నిరాశ చెందారన్నారు.

జట్టు గీతానికి గుర్తింపు

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: డిసెంబరు 31 నుంచి గుంటూరు జిల్లా కేంద్రంలో ప్రకృతి వ్యసాయంపై రాష్ట్రస్థాయి సదస్సులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తోటపల్లి జట్టు స్వచ్ఛంద సంస్థ నుంచి వి.సన్యాసిరావు, వి.దాలినాయుడు, ఎం.పకీరునాయుడు, ఎం.నూకంనాయుడు, మొత్తం పది మంది సభ్యులు సదస్సుకు హాజరై 'నేలతల్లి' అనే గీతాన్ని ఆలపించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను మేళవిస్తూ కలిపి అర్థం చెప్పే ఈ గీతాన్ని ప్రతిరోజు సదస్సులో ప్రార్థన గీతంగా ఆలపించడానికి రాష్ట్రస్థాయి సభ్యులు తీర్మానం చేశారు. దీంతో జట్టు సంస్థ ఛైర్మన్ డి.పారినాయుడు, సిబ్బంది వారికి అభినందనలు తెలిపారు.



సమావేశంలో నేలతల్లి గీతం పాడుతున్న జట్టు సంస్థ బృందం

విద్యుత్తు బిల్లుల స్వీకరణ

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కురుపాం, జియ్యమ్మవలస మండలం కేటీవాడ, నీచుకవలస, గరుగుబిల్లి మండలం సన్యాసిరాజుపేట, రాయందొరవలస, కొమరాడ మండలం గంగరేగువలసలో గురువారం విద్యుత్తు బిల్లుల స్వీకరణకు తమ సిబ్బంది వినియోగదారులకు అందుబాటులో ఉంటారని ఆశాఖ సహాయ అకౌంటెంట్ సీతబాబు తెలిపారు.

చైతన్య ర్యాలీలు...



కురుపాంలో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

కొమరాడ, న్యూస్‌టుడే: ఆరుబయట మలవిసర్జన వ్యాధులకు చిరునామా అని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు రాజు, గిరిజన సంక్షేమ శాఖ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపల్ రామారావు అన్నారు. అనంతరం మరుగుదొడ్ల నిర్మాణాలు వల్ల మేలు జరుగుతుందని కొమరాడ ప్రధాన రహదారి వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.

గుమ్మలక్ష్మీపురంలో..

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జన వద్దు..మరుగుదొడ్లతో ముద్దు అనే నినాదంతో గురువారం గుమ్మలక్ష్మీపురంలో ఏపీఆర్ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఎల్విన్‌పేట సర్పంచి మండంగి రమణ పాల్గొన్నారు.

కురుపాంలో...

కురుపాం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకొని ప్రధాని మోదీ ఆశయాన్ని నెరవేర్చాలని స్థానిక వైరిచర్ల కిశోర్‌చంద్రదేవ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తిరుపతిరావు అన్నారు. గురువారం స్వచ్ఛభారత్ ర్యాలీని విద్యార్థులతో నిర్వహించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



రావివలసలో ర్యాలీలో పాల్గొన్న సర్పంచి బలరాం, విద్యార్థులు, ఉపాధ్యాయులు



కొమరాడలో ర్యాలీ చేస్తున్న గిరిజన సంక్షేమ గురుకుల విద్యార్థులు

గరుగుబిల్లిలో..

రావివలస(గరుగుబిల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని రావివలసను సంపూర్ణ ఆరుబయట మలవిసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచి ఎం.బలరాంనాయుడు అన్నారు. గురువారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ ఆధ్వర్యంలో విద్యార్థులు స్వచ్ఛభారత్‌పై చైతన్య ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సీహెచ్.దామోదరనాయుడు, ఉపాధ్యాయులు గుంట్రెడ్డి సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

కురుపాం

విద్యార్థులకు అభినందనలు

నాగూరు(గరుగుబిల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్‌లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తల్లిదండ్రులు, లబ్ధిదారులకు చైతన్య పరిచిన ముగ్గురు విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులకు ఎంపికైనట్లు గురువారం ఎంఈవో నాగభూషణరావు తెలిపారు. మండలంలో 80 మంది విద్యార్థులను గుర్తించగా వీరిలో లాటరీ విధానంలో కొత్తపల్లి ఎంపీయూపీ పాఠశాలకు చెందిన పి.శివశంకర్ మొదటి స్థానం(సైకిల్), నాగూరు ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.దిలీప్ రెండోస్థానం (సీలింగు ఫ్యాను), ఉద్దవోలు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి జి.భార్గవ్‌కు మూడో బహుమతి (పుస్తకాల బ్యాగు) సాధించినట్లు తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. విజేతలకు ఆయా జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా బహుమతుల ఇస్తామని ఎంఈవో తెలిపారు.

గ్యాస్ సమాచారం

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పార్వతీపురం హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ వాహనం గురువారం కొమరాడ మండలం శివిని, విక్రాంపురం, అర్తాం, గంగరేగువలస, గుమడ, కూనేరు వరకు నడుస్తుందని నిర్వాహకులు పి.సాయికిరణ్ తెలిపారు. గ్యాస్ బుకింగు కోసం 96660 23456, 94937 23456 నంబర్లకు వినియోగదారులు చరవాణి నుంచి సమాచారం అందించాలన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మాదలింగిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ శత్రుచర్ల

కొమరాడ, న్యూస్‌టుడే: ప్రజలకు ప్రభుత్వ పథకాలు నేరుగా చేరేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు పేర్కొన్నారు. గురువారం మాదలింగిలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోపాలు తలెత్తకుండా అధికారులు పథకాలు అమలు చేయాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. గుణదతీలేసు పంచాయతీ కొరిశిలలో జరిగిన కార్యక్రమంలో కురుపాం మాజీ ఎమ్మెల్యే థాట్రాజ్ పాల్గొని సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు భాస్కరరావు, సత్యనారాయణ, తహసీల్దారు రాజకుమారి, ఎంపీడీవో రామారావు, జడ్పీటీసీ సభ్యులు శనపతి పావని, సర్పంచి శ్యామలదేవి తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వన్నాంలో అధికారులపై ఫిర్యాదులు

వన్నాం గ్రామసభలో అధికారులను ప్రజలు నిలదీశారు. గృహ విద్యుత్తు సరఫరా విషయంలో రూ.5 వేలు లంచం అడిగారని వినియోగదారుడు సభలో చెప్పడంతో కొంత గందరగోళం నెలకొంది. దీనిపై విద్యుత్తు ఉన్నతాధికారులు వివరణ ఇవ్వాలని ప్రత్యేకాధికారి ఆదేశించారు. అలాగే గ్రామంలో ఉపాధ్యాయుని విషయంలో ఎంఈవోను ప్రశ్నించారు. ఉపాధి క్షేత్ర సహాయకునిపై ఈదులవలస గ్రామానికి చెందిన కొందరు ఫిర్యాదు చేశారు.

మరుగుదొడ్ల నిర్మాణం అభినందనీయం

రస్తాకుంటుబాయి(కురుపాం), న్యూస్‌టుడే: వందశాతం మరుగుదొడ్ల నిర్మాణంతోపాటు వినియోగంలోకి తీసుకురావడం అభినందనీయమని ఐటీడీఏ పీవో లక్ష్మీశ అన్నారు. గురువారం రస్తాకుంటుబాయిలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పంచాయతీలోని ప్రభుత్వం నిర్దేశించిన మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయడం శుభసూచికమన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కోలా రంజిత్‌కుమార్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు అంధవరపు కోటీశ్వరరావు, మాజీ ఎంపీపీ జీవీ. రమణమూర్తి, మండల ప్రత్యేకాధికారి రమణమూర్తి, ఎంపీడీవో పైడితల్లి, తహసీల్దారు సూర్యకళ పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ: కురుపాం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతీదేవి విగ్రహాన్ని ఐటీడీఏ పీవో లక్ష్మీశ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాలయాల్లో చదువులతల్లి సరస్వతి విగ్రహాన్ని విధిగా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సభలకు స్పందన

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: మండలంలో జన్మభూమి కార్యక్రమాలకు స్పందన బాగుందని ప్రతిచోటా ప్రజలు స్వచ్ఛందంగా గ్రామసభల్లో పాల్గొని సమస్యలను వివరించి పరిష్కారం కోరుతున్నారని ఉప ఎంపీపీ డి.ధనుంజయరావు అన్నారు. గురువారం మరుపెంటలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన ఉన్నప్పుడే ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రణాళికలు చేస్తుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు జాబ్ కార్డులు, సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఉరిటి రామారావు, తహసీల్దారు సీహెచ్. .రాధాకృష్ణ ఉపాధి ఏపీవో రామకృష్ణనాయుడు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు ప్రాధాన్యమివ్వాలి

ఉద్దవోలు(గరుగుబిల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలో స్వచ్ఛతకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీపీ ఉషా సరస్వతి అన్నారు. గురువారం ఉద్దవోలులో జన్మభూమి గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనం అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా చైతన్యం కావాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన రేషన్ కార్డులు, సంక్రాంతి కానుకలు ఉప ఎంపీపీ ధనుంజయరావు, ప్రత్యేకాధికారి పాండురంగతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పార్వతి, రెవెన్యూ పరిశీలకులు శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు భూలక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.



రస్తాకుంటుబాయిలో మాట్లాడుతున్న పీవో లక్ష్మీశ



మరుపెంటలో జాబ్‌కార్డులను పంపిణీ చేస్తున్న ఉప ఎంపీపీ ధనుంజయరావు

గుమ్మలక్ష్మీపురంలో రసాభాస...

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఒరిగేదేమీ లేదని గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి కె.అవినాష్ అన్నారు. మండలంలోని ఇరిడి గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో గిరిజనులు పలు అంశాలపై అధికారులను నిలదీశారు. గత నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో గిరిజనులు సాగుకు పట్టాలు ఇవ్వాలని, ఇరిడి, తోలుఖర్జలో నూతన ప్రాథమిక పాఠశాల భవనాలు నిర్మించాలని కోరినా ఫలితం లేదన్నారు. భూ పట్టాలు ఇవ్వకపోవడంతో దరఖాస్తులను తగులబెట్టేందుకు యత్నించగా అధికారులు కలుగజేసుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం ఇరిడిలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరి, ఇతర శాఖలు అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలే లక్ష్యం

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ దత్తి కామేశ్వరి అన్నారు. గురువారం మండలంలోని కుందర తిరువాడ, ఇటిక, గెడ్డతిరువాడ, అంకవరం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుందరతిరువాడలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మండల స్థాయి అధికారులంతా పర్యటించి స్థానిక సమస్యలను గుర్తించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. అనంతరం రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు డొంకాడ మంగమ్మ, కురుపాం ఏఎంసీ మాజీ అధ్యక్షులు డొంకాడ రామకృష్ణ, ప్రత్యేకాధికారి సాల్మన్‌రాజు, ఉప డీఎంహెచ్‌వో నారాయణ, ఎంపీడీవో శ్యామ్‌సుందర్, తహసీల్దారు కేవీఎస్ భాస్కరరావు పాల్గొన్నారు.



ఇరిడిలో సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు భాస్కరరావు



ఉద్దవోలులో రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఉషాసరస్వతి తదితరులు



అంకవరంలో ప్రసంగిస్తున్న తహసీల్దారు భాస్కరరావు



శవయాత్రలో విద్యార్థులు

ముంతకు...మూడింది...

స్వచ్ఛభారత్‌లో చెంబుకు శవయాత్రలు

బీజేపురం(జియ్యమ్మవలస), న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జన అనర్థం, అనారోగ్యమని అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరుతూ గురువారం మండలంలోని బీజేపురం జడ్పీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వచ్ఛభారత్ ర్యాలీని నిర్వహించారు. ఈ మేరకు ముంతకు మూడిందంటూ.. చెంబుకు శవయాత్ర నిర్వహించారు. చెంబును మనిషిలా తయారు చేసి దానికి వెదురు కర్రలతో పాడిగా కట్టి విద్యార్థులు మోసుకెళ్తూ బీజేపురం, బొమ్మిక గ్రామాల్లో ఊరేగించారు. ఆరుబయట మలవిసర్జన పనికి రాదంటూ గ్రామాల్లో నినాదాలు ఇస్తూ డబ్బు వాయిద్యాలు మధ్య ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని అనంతరం చెంబుకు దహన సంస్కారాలు చేశారు.



చెంబును దహనం చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చుక్కల మందుకు ఏర్పాట్లు

సీతానగరం, న్యూస్‌టుడే: ఈనెల 20న నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి కిశోర్ కుమార్ అన్నారు. మండలంలో నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు కార్యక్రమాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2.5లక్షల మంది చిన్నారులను లక్ష్యంగా నిర్ణయించామన్నారు. గ్రామాలతో పాటు సంచార జాతులు నివసించే ఆవాసాల వద్ద పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. తొలిరోజు ఎవరికైనా చుక్కల మందు వేయలేకపోతే ఇంటింటా సర్వేలో గుర్తించి వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పెదంకలాం పీహెచ్‌సీ వైద్యాధికారి మల్లికార్జునరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆంగ్ల ప్రావీణ్యంపై పోటీలు

జోగింపేట(సీతానగరం), న్యూస్‌టుడే: గిరిజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకులాల విద్యార్థుల్లో ఆంగ్ల ప్రావీణ్యం పెంచేందుకు 'స్పెల్ బీ' జిల్లా స్థాయి పోటీలను గురువారం జోగింపేట ప్రతిభా పాఠశాలలో నిర్వహించారు. జిల్లాలోని ఆరు గురుకులాల నుంచి 58 మంది విద్యార్థులకు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరిల్లో పోటీలను నిర్వహించినట్లు జోనల్ అధికారి ఈదుబిల్లి లక్షుంనాయుడు తెలిపారు.

నెల్లిమర్ల

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

భోగాపురం, న్యూస్‌టుడే: మండలంలోని సవరవిల్లి సమీపంలో గురువారం సాయంత్రం పేకాట శిబిరంపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. అక్కడ జూదం ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులో తీసుకుని వారి నుంచి రూ.1,70,440 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే ప్రజలు సమాచారం అందివ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన చెప్పారు.

రామతీర్థంలో పూజలు

రామతీర్థం(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: ఉదయం 5.00 గంటలకు సుప్రభాత సేవ, 6.30 నుంచి 7.00 బాలభోగం, 7.00 నుంచి 11.30 సుందరకాండ హవనం, సర్వదర్శనాలు, నిత్యకల్యాణం, 11.30 నుంచి 12.15 మహానివేదన, రాజభోగం, మధ్యాహ్నం 12.15 నుంచి రాత్రి 7.00 గంటల వరకు సర్వదర్శనాలు, రాత్రి 7.00 గంటల నుంచి 8.00 గంటల వరకు బాలభోగం, 8.00 తర్వాత స్వామివారికి పవళింపుసేవ.

తెరపై ఈనాడు

నెల్లిమర్ల- సాయిసుభద్ర: ఎంసీఏ, శ్రీనివాస: 2 కంట్రీస్ ● **పూసపాటిరేగ-** సాయికృష్ణ: 2 కంట్రీస్ ● **భోగాపురం-** గోపాలకృష్ణ: ఎంసీఏ

గ్యాస్ సమాచారం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్లలోని గాయిత్రి గ్యాస్ ఏజెన్సీలో ముందురోజు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వినియోగదారులకు మరుసటి రోజు సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. గృహ వినియోగ సిలిండర్ ధర రూ.746, వాణిజ్యపరమైన సిలెండర్ ధర రూ.1316 మాత్రమే వినియోగదారులు చెల్లించాలని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు.

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: పూసపాటిరేగలోని గాయత్రీ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శుక్రవారం కోనాడ, నడిపల్లి, కొప్పెర్ల, మచ్చవానిపాలెం, గొల్లపేట, పేరాపురం, వెంపడాం, తాళ్లపేట, పసుపాం, పాలంకి, మర్రిపేట, కొల్లాయవలస, పులిగెడ్డపాలెం, తమ్మయ్యపాలెం, రాయిడుపేట, పతివాడ, గోవిందపురం, రోలుచొప్పిడి, కృష్ణాపురం, కొణతాలపాలెం, చౌడువాడ, కోనాయపాలెం, చింతపల్లి గ్రామాలకు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయనున్నట్లు ఏజెన్సీ ప్రతినిధి తెలిపారు.

డెంకాడ, న్యూస్‌టుడే: విజయనగరంలోని స్వామి గ్యాస్ ఏజెన్సీలో నమోదు చేసుకున్న గంట్లాం, గొలగాం, అమకాం, అక్కివరం, భోగాపురం గ్రామాల వినియోగదారులకు శనివారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు ఏజెన్సీ ప్రతినిధి తెలిపారు.

భోగాపురం, న్యూస్‌టుడే: విజయనగరంలోని సీతారామ ఇండియన్ గ్యాస్ ఏజన్సీ ద్వారా పోలిపల్లి, రావాడ, భోగాపురం ప్రాంతాలకు శుక్రవారం సిలెండర్లు సరఫరా చేయనున్నారు.

తాగునీటి సరఫరా వేళలు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలో తాగునీటి సరఫరా వేళలు ఇలా ఉన్నాయి. ఉదయం 6.30 గంటల నుంచి 7.30 వరకు 1, 17, 18, 19, 20వ వార్డులు, జరజాపుపేటలో, ఉదయం 8.00 నుంచి 10.00 గంటల వరకు పద్మశాలివీధి, చిక్కాలవీధి, రెల్లివీధి, మొయిద కూడలి, 10, 11, 3, 4వ వార్డుల్లో, ఉదయం 6.00 నుంచి 8.00 గంటల వరకు థామస్‌పేట, కాలేజీ కాలనీ, సెగిడివీధి 13, 14, 15, 16వ వార్డుల్లో, ఉదయం 7.00 నుంచి 9.00 గంటల వరకు కొండపేట, 3, 2వ వార్డుల్లో తాగునీరు సరఫరా జరుగుతుందని నగర పంచాయతీ కమిషనర్ టి.జయరాం తెలిపారు.

డెంకాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన డెంకాడ పంచాయతీలో ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు, సాయంత్రం 5గంటల నుంచి 5.30 గంటల వరకు తాగునీరు సరఫరా జరుగుతుందని పంచాయతీ అధికారులు తెలిపారు.

భోగాపురం, న్యూస్‌టుడే: మండంలోని గుడివాడ, రావాడ, ముక్కాం గ్రామాల్లో ఉదయం 6గంటలకు తాగునీరు విడుదల చేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.

నేడు విద్యుత్తు బిల్లుల స్వీకరణ

భోగాపురం: భోగాపురం, గుడివాడ, రావాడ, ముంజేరు ప్రాంతాల్లో ఉన్న మీసేవ కేంద్రాల్లో శుక్రవారం విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చని విద్యుత్తుశాఖ అధికారులు తెలిపారు.

నియోజకవర్గస్థాయి అధికారుల ఫోను నంబర్లు

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ: 8886332430 ఆర్అండ్‌బి డీఈ: 9440818242 పశుసంవర్ధకశాఖ ఏడీ: 8985878949 సర్కిల్ ఇన్స్‌పెక్టర్: 9440795925 ఎక్సైజ్ ఎస్సై: 8106584028 గృహనిర్మాణశాఖ డీఈ: 7093930279 మత్స్యశాఖ ఏడీ: 9440814722 -న్యూస్‌టుడే, భోగాపురం

అగ్నిమాపక కేంద్రాల సమాచారం

చిట్టివలస: 08933-201377 విజయనగరం: 08922-276101

–న్యూస్‌టుడే, భోగాపురం

నిబంధనలు.. తూచ్.!

అంగడిలో ప్లాస్టిక్ సీసాలతో యథేచ్ఛగా పెట్రోలు అమ్మకాలు

న్యూస్‌టుడే, భోగాపురం

ప్రమాదాలు జరిగితే గాని కనువిప్పు కలగదు. భోగాపురం మండలంలోని పలు ప్రాంతాల్లో అంగడి సరకుల్లా పెట్రోలు అమ్మకాలు సాగుతున్నాయి. ఏమాత్రం నిప్పు అంటుకుంటే ముంచుకొచ్చే ముప్పును ఊహిస్తేనే ఒళ్లు గగుర్పాటుకు గురవుతుంది. అత్యవసర పరిస్థితుల్లో తప్ప పెట్రో ఇంధనాన్ని ప్లాస్టిక్ డబ్బాల్లో వేసి నిల్వ ఉంచకూడదు. చిన్నపాటి నిప్పురవ్వ పడినా మంటలు చెలరేగి ఆస్తి, ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంటుంది. ప్రమాదమని తెలిసినా.. ప్లాస్టిక్ సీసాల్లో పెట్రోలు వ్యాపారం ఇష్టానుసారంగా సాగుతోంది. ముంజేరు, సవరవిల్లి, ముక్కాం తదితర ప్రాంతాల్లో రహదారి పక్కనే బహిరంగంగానే దొరకుతోంది. నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తుండడంతో ఇంధనానికి మంచి గిరాకీ ఉంటోంది. దీంతో ఇక్కడ యథేచ్ఛగా అమ్మకం జరుగుతోంది. పెట్రోల్ బంకులు కాస్త దూరంగా ఉండడంతో ఎంచక్కా రహదారి పక్కన దొరికే ఆయిల్ వైపే వాహనచోదకులు మొగ్గు చూపిస్తున్నారు. ఇవన్నీ నిబంధనలకు వ్యతిరేకమే అయినా.. అధికారులు ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. గతంలో రావాడ గ్రామం వద్ద డబ్బాల్లో ఉన్న పెట్రోల్ అంటుకున్న సంఘటనలో ప్రాణనష్టం వాటిల్లింది. ఎక్కడైనా ప్రమాదం జరిగితేనే అధికారులు హడావుడి చేయడం తప్పా ముందస్తు నివారణ చర్యలు చేపట్టక పోవడం విమర్శలకు తావిస్తోంది.



ముంజేరు గ్రామంలో రహదారి పక్కనే సీసాలతో పెట్రోల్ అమ్మకాలు



సవరవిల్లి రహదారి పక్కనే సీసాలతో సిద్ధంగా ఉన్న పెట్రోల్, డీజిల్

వేగ నియంత్రణ.. ప్రమాదాల నివారణ

ఈ చిత్రం చూశారా.. ఇదేంటి రహదారిపై టైర్లు నిలబెట్టి ప్రదర్శన ఇస్తున్నారనుకుంటున్నారా.. మీరు చూస్తున్నది నిజమే. కానీ జాతీయ రహదారిలో వాహనాల వేగ నియంత్రణ కోసం పోలీసులు పాడైన టైర్లకు రేడియం స్టిక్కర్లు అతికించి ఇదిగో ఇలా ప్రధాన కూడళ్ల వద్ద స్టాపర్లుగా పెట్టారు. రాత్రిపూట కూడా ఇవి సిగ్నల్స్ మాదిరిగానూ పనిచేస్తున్నాయి. .పోలీసులు కాస్త వినూత్నంగా ఆలోచించి వాహనాల వేగ నియంత్రణకు కళ్లెం వేస్తున్నారు .డెంకాడ మండలంలో నాతవలస కూడలి వద్ద జాతీయ రహదారిపై కన్పించిన దృశ్యమిది.

–న్యూస్‌టుడే, డెంకాడ



విద్యార్థినులకు రంగవల్లుల పోటీలు

ముంజేరు(భోగాపురం), న్యూస్‌టుడే: మండలంలో ముంజేరు ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థినులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో బాలికలు ఉత్సాహంగా పాల్గొని రంగవల్లులను తీర్చిదిద్దారు. ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ సాధించిన విజేతలకు బహుమతులను జన్మభూమి సభలో అందజేస్తామని ఉపాధ్యాయులు తెలిపారు.

తెదేపా ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి

రీసుపేట(పూసపాటిరేగ), న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వ హయాంలోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతోందని జడ్పీటీసీ సభ్యుడు ఆకిరి ప్రసాదరావు అన్నారు. మండలంలోని రీసుపేట గ్రామంలో పంచాయతి నిధులు రూ.1.20లక్షల వ్యయంతో నిర్మించిన బస్సు షెల్టరును ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. పేదలను అన్ని విధాలా ఆదుకుంటోందని చెప్పారు. గ్రామ సర్పంచి పసుపులేటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నారాయణరావు, ఇంజినీరింగ్ అధికారులు మురళీమోహన్, శ్రీనివాసరావు, తెదేపా నాయకులు ఎం.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



రీసుపేటలో బస్సు షెల్టరును ప్రారంభిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు ప్రసాదరావు

7న 5కె పరుగు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: జన్మభూమి.. మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 7న 5కె పరుగు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ప్రకాశరావు తెలిపారు. ఆ రోజున ఉదయం 6గంటల నుంచి 7గంటల వరకూ కుమిలి రహదారి కూడలి నుంచి చోడమ్మ అగ్రహారం జాతీయరహదారి కూడలి వరకూ 5కిలోమీటర్ల మేర పరుగు సాగుతుందన్నారు. . ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు వివిధ శాఖల అధికారులు, కళాశాలలు, ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని ఆయన చెప్పారు.

జన్మభూమి గ్రామసభల్లో స్వల్ప మార్పు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: మండలంలోని కుమిలి పంచాయతీలో నిర్వహించాల్సిన 'జన్మభూమి-మావూరు' కార్యక్రమాన్ని ఈనెల 7కు మార్పు చేసినట్లు ఎంపీడీవో నారాయణరావు తెలిపారు. ఆరోజున నడిపల్లి, చల్లవానితోట పంచాయతీల్లో గ్రామసభలు జరగాల్సి ఉందన్నారు. ఈనెల 7న జన్మభూమి కార్యక్రమానికి మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు వస్తున్నందున కుమిలిలో గ్రామసభ నిర్వహిస్తున్నామన్నారు. నడిపల్లి, చల్లవానితోట పంచాయతీల్లో ఈనెల 9న గ్రామసభలు జరుగుతాయని చెప్పారు.

ఆర్టీసీ బస్సుల వేళలు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: మండలంలో వివిధ గ్రామాలకు వెళ్లే ఆర్టీసీ బస్సుల వేళలు ఇలా ఉన్నాయి. నెల్లిమర్ల- సారిపల్లి, కుమిలి మీదుగా హెచ్‌బీఎల్ కంపెనీకి ఉదయం 5.00 గంటలకు, మధ్యాహ్నం 12.00, రాత్రి 8.30 గంటలకు, రణస్థలం- రామతీర్థం, సతివాడ, బొప్పడాం మీదుగా ఉదయం 8.30 గంటలకు, సాయంత్రం 5.00 గంటలకు, బొప్పడాం- నెల్లిమర్ల, సతివాడ, బొప్పడాం, కోనూరు మీదుగా ఉదయం 11.40 గంటలకు, సాయంత్రం 4 గంటలకు, రాత్రి 10.00 గంటలకు(బొప్పడాం వరకు మాత్రమే), అలుగోలు- వల్లాపురం, గుషిణి, మణ్యపురిపేట మీదుగా ఉదయం 7 గంటలకు, సాయంత్రం 6.30 గంటలకు బస్సులు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

భోగాపురం, న్యూస్‌టుడే: భోగాపురం నుంచి విశాఖపట్నం రైల్వేస్టేషన్‌కు ప్రతీ అరగంటకు ఆర్టీసీ సర్వీసు అందుబాటులో ఉంటుంది. ● విశాఖపట్నం రైల్వేస్టేషన్ నుంచి రావాడ గ్రామానికి వచ్చే బస్సు వేళలు ఉదయం: 6:00, 10:00, మధ్యాహ్నం 2:00, సాయంత్రం 6:00, రాత్రి 9:30 ఈ సర్వీసు తిరిగి విశాఖ రైల్వే స్టేషన్‌కు వెళ్తుంది. ● విజయనగరం నుంచి భోగాపురం వచ్చే ఆర్టీసీ పల్లెవెలుగు ఉదయం 7గంటలకు అందుబాటులో ఉంటుంది.

రైళ్ల రాకపోకల సమాచారం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల రైల్వేస్టేషన్ నుంచి ఇటు విశాఖపట్నం, అటు పలాస వైపు వెళ్లే ప్యాసింజరు రైళ్ల రాకపోకల వేళలు ఇలా ఉన్నాయి. పలాస నుంచి విశాఖపట్నం వైపు ఉదయం 07.31 గంటలకు, 11.41 గంటలకు, మధ్యాహ్నం 03.19 గంటలకు, విశాఖపట్నం నుంచి పలాస వైపు ఉదయం 09.32 గంటలకు, మధ్యాహ్నం 01.32 గంటలకు, రాత్రి 08.13 గంటలకు స్టేషన్లో రైళ్లు బయలుదేరుతాయని రైల్వే అధికారులు తెలిపారు.

ఎమ్మెల్యే డైరీ

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు శుక్రవారం నియోజకవర్గంలో జరగనున్న జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారు.

కూరగాయల ధరలు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: పూసపాటిరేగ మార్కెట్‌లో గురువారం కూరగాయల ధరలిలా ఉన్నాయి. (కిలో రూ.ల్లో): వంగ 24, టమోట 28, పొడవు చిక్కుడు 20, పొట్టి చిక్కుడు 25, దొండ 22, బీర 25, ముల్లంగి 30, క్యాబేజి 15, ఆనపకాయ 15, కాకర 40, క్యారెట్ 60, ఉల్లి 35, బంగాళాదుంపలు 14, పచ్చిమిర్చి 70, బెండ 28, క్యాప్సికం 32.

సేవాభావాన్ని అలవర్చుకోవాలి

విజయనగరం గంటస్తంభం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని జీవితబీమా సంస్థ విజయనగరం బ్రాంచి మేనేజర్ జి.సాయి ప్రసాద్ కోరారు. ఎల్ఐసీ క్లాస్-1 ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పెద్ద సత్యయ్యశెట్టి చెవిటి, మూగ పాఠశాల విద్యార్థులకు గురువారం పండ్లు పంపిణీ చేశారు.

నెల్లిమర్ల

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి: ఎమ్మెల్యే



నెల్లిమర్ల కొండపేట వార్డుసభలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే పతివాడ తదితరులు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు అన్నారు. ఐదో విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం నెల్లిమర్లలోని కొండపేట ప్రాంతంలో వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలకు చంద్రన్న సంక్రాంతి కానుకలను ఇస్తున్నారన్నారు. పండగను పేదలు సంతోషంగా జరుపుకోవాలని ఉచితంగా సరకులను అందజేస్తున్నారన్నారు. అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులను అందజేస్తున్నారని చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జన్మభూమి కమిటీ సభ్యులు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, నగర పంచాయతీ జన్మభూమి కమిటీ సభ్యులు లెంక అప్పలనాయుడు, బైరెడ్డి నాగేశ్వరరావు, తెలుగుమహిళ అధ్యక్షురాలు బైరెడ్డి లీలావతి, తెదేపా నాయకులు ఆల్తి శ్రీనివాసరావు, నడిపేన నారాయణరావు, కమిషనర్ టి.జయరాం, టీఎంసీ ఇన్‌ఛార్జి గేదెల రాము తదితరులు పాల్గొన్నారు.

గంట్లాం/చింతలవలస (డెంకాడ), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కంది చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని గంట్లాం, అమకాం, చింతలవలస, రఘుమండల్లో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం జరిగింది. గంట్లాం గ్రామసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ మాట్లాడుతూ పేదప్రజలకు రాయితీ రుణాలు, పక్కా గృహాలను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సామాజిక భరోసా పింఛన్లు అందజేసి వారికి అండగా నిలుస్తోందన్నారు. రుణమాఫీ, వివిధ పథకాలతో రైతులను అన్ని విధాలా ఆదుకుంటోందని చెప్పారు. ఈ సందర్భంగా రైతులకు మంజూరైన పట్టాదారు పాసుపుస్తకాలను, లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఆతర్వాత గ్రామంలో చెత్త శుద్ధి కేంద్రానికి ఆయన శంకుస్థాపన చేశారు. చింతలవలస, అమకాం గ్రామసభలకు జడ్పీటీసీ సభ్యుడు పతివాడ అప్పలనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నెరవేరుస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పింఛన్లు, రేషన్‌కార్డులు కావాలంటూ గ్రామస్థులు అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నిర్మలాదేవి, తహసీల్దారు పి.రామకృష్ణ, ఉపతహసీల్దారు సుభాష్, ఈవోపీఆర్డీ సాయి నాథ్‌కుమార్, ఆర్ఐ జోగారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెదేపా హయాంలోనే అభివృద్ధి

చాకివలస(భోగాపురం), న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని ఎంపీపీ కర్రోతుబంగారురాజు అన్నారు. గురువారం మండలంలోని చాకివలస, నందిగాం, దల్లిపేట, పోలిపల్లి గ్రామాల్లో జన్మభూమి-మావూరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామసభల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధితెదేపా ప్రభుత్వానికే సాధ్యమన్నారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్త రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. చాకివలస గ్రామసభలో మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ కనకరాజు మాట్లాడుతూ ప్రధానంగా ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలన్నారు. ప్రతీ మనిషికి చదువు ఎంత అవసరమో ఇది అంతేనని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రామనర్సి, జడ్పీటీసీ సభ్యురాలి ప్రతినిధి పడాలశ్రీనివాసరావు, ఎంపీడీవో పద్మజ, ఉపతహసీల్దారు సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ తిరుపతినాయుడు, ఇతర శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



దల్లిపేట గ్రామసభలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ బంగారురాజు, నాయకులు

రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలి

(దల్లిపేట)భోగాపురం, న్యూస్‌టుడే: భోగాపురం మండలంలో విమానాశ్రయం కోసం వేల ఎకరాల్లో భూములు తీసుకున్నారని, ఇందులో 2700 ఎకరాల మినహా మిగిలిన కేటాయించిన భూములకు రిజిస్ట్రేషన్లు జరిగేలా ఉత్తర్వులు జారీచేయాలని దల్లిపేట గ్రామ నాయకులు తహసీల్దారు శ్రీకాంత్‌ను కోరారు. గురువారం ఆ గ్రామంలో జన్మభూమి-మావూరు కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా గ్రామసభకు హాజరైన ఎంపీపీ బంగారురాజు మాట్లాడుతూ గతంలో రైతుల నుంచి తీసుకున్న భూముల్లో విమానాశ్రయానికి కేటాయించని వాటిని వెంటనే తిరిగి వారి ఆధీనంలోకి వచ్చేలా చూడాలని కోరారు. ఆ భూములకు రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల కోసమే ప్రభుత్వం ఉందన్నారు. అర్హులైనవారందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రస్తుత ప్రధాన సమస్య గురించి పలుమార్లు కలెక్టరుకు విన్నవించామన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తానని గ్రామస్థులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు బైరెడ్డి ప్రభాకరరెడ్డి, మాజీ సర్పంచి దల్లిశ్రీను తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



గంట్లాంలో పట్టాదారు పాసుపుస్తకం అందజేస్తున్న ఎంపీపీ చంద్రశేఖర్



రామతీర్థంలో రంగవల్లులను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

ప్రతిఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

కొండవెలగాడ, మొయిద(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన విడనాడాలని ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు అన్నారు. గురువారం నెల్లిమర్ల మండలంలోని కొండవెలగాడ, మొయిద గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభల్లో ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవం కాపాడేందుకు ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందజేస్తున్న రూ. 15 వేల ఆర్థికసాయాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం మరుగుదొడ్ల ఆవశ్యకతలపై గ్రామంలో అవగాహన ర్యాలీ, మహిళలకు రంగవల్లుల పోటీలను నిర్వహించారు. పంచాయతీ కార్యాలయాల వద్ద లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.చిన్నారావు, ఈవోపీఆర్డీ భానోజీరావు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, జన్మభూమి సభ్యుడు మొయిద సీతంనాయుడు, సర్పంచి గదల బంగారమ్మ, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలి..

గుషిణి, జోగిరాజుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: అన్ని గ్రామాల్లో ఆత్మగౌరవం కాపాడుకోవడానికి వ్యక్తిగత మరుగుదొడ్లను తప్పనిసరిగా నిర్మించుకోవాలని మండల జన్మభూమి అధ్యక్షురాలు, ఎంపీపీ సువ్వాడ వనజాక్షి అన్నారు. గురువారం గుషిణి, జోగిరాజుపేటల్లో జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. గుషిణి గ్రామంలో మరుగుదొడ్ల ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తూ చెంబులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలంతా బహిరంగ మలవిసర్జనకు స్వస్తి పలకాలని సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొని వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.రాజ్‌కుమార్, ఉప తహసీల్దార్ షేక్ ఇబ్రహీం, సతివాడ పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జమ్ము సత్యరామ్మూర్తి, లెప్రో సొసైటీ ప్రతినిధి లెంక రమణ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రామతీర్థం(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ స్వచ్ఛంధ్రప్రదేశ్‌లో భాగస్వాములు కావాలని సర్పంచి కోటపాటి పద్మలత అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం రామతీర్థం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కొల్లి తవిటినాయుడు ఆధ్వర్యంలో విద్యార్థినులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి పద్మలత మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా అధికారులు చూడాలని కోరారు. అనంతరం బాలికలు తీర్చిదిద్దిన రంగవల్లులను న్యాయనిర్ణేతలైన ఉపాధ్యాయులు పరిశీలించారు. ఈ పోటీల్లో పి.జానకి ప్రథమ, శైలజ ద్వితీయ, ఆర్. దీక్షిత, జి. దేవిక ద్వితీయ బహుమతులు సాధించారు. డైట్ ఉపన్యాసకులు ఎస్. పురుషోత్తం, ఉపాధ్యాయులు సుధారాణి, సునంద, విమల, భాగ్యలక్ష్మి, శైలజ, కోళ్ల వెంకటలక్ష్మి, సీఆర్పీ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గుషిణిలో చెంబులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీపీ వనజాక్షి తదితరులు

మత్స్యశాఖ తీరుపై గరం.. గరం

చింతపల్లి/గోవిందపురం(పూసపాటిరేగ), న్యూస్‌టుడే: తమకు రావలసి రాయితీలు అందడం లేదంటూ మత్స్యశాఖ తీరుపై లబ్ధిదారులు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తంచేశారు. మండలంలోని చింతపల్లి, లంకలపల్లిపాలెం, గోవిందపురం, చౌడువాడ పంచాయతీల్లో గురువారం 'జన్మభూమి-మావూరు' కార్యక్రమం జరిగింది. చింతపల్లి గ్రామసభలో మత్స్యశాఖ అభివృద్ధి అధికారి సయ్యద్‌ను స్థానికులు నిలదీశారు. ప్రభుత్వం మత్స్యకారులకు రాయితీలు వస్తున్నా వాటిని అందించేందుకు శ్రద్ధ తీసుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. స్తున్నారని సముద్రంపై వేట సాగిస్తూ జీవిస్తున్నామని, ఇప్పటివరకూ బోట్లకు డీజిల్ రాయితీ రాలేదని చెప్పారు. గత ఏడాది వేటవిరామ సమయంలో అందించాల్సిన పారితోషికం కూడా అందలేదని, ఇందుకు మత్స్యశాఖ అధికారులు చొరవ తీసుకోకపోవడమే కారణమని వాపోయారు. అంతకు ముందు సీపీఎస్‌ను రద్దు చేయాలని పాఠశాల ఉపాధ్యాయులు అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. చౌడువాడ గ్రామసభలో రెవెన్యూ భూములకు సంబంధించి 1బీ అడంగళ్ వంటి సమస్యలు ఉన్నాయని, గత జన్మభూమి సభలో వినతులు ఇచ్చినా పరిష్కారం కాలేదని గ్రామస్థులు రెవెన్యూ శాఖ తీరును తప్పుబట్టారు. గోవిందపురం గ్రామసభలో కొంతమందికి స్థలాలు ఉన్నాయని, వాటికి పట్టాలను మంజూరు చేసి వారిని ఆదుకోవాలని రెవెన్యూ అధికారులకు మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు మైలపల్లి తాత, తెదేపా రాష్ట్ర ప్రచార కార్యదర్శి విక్రం జగన్నాథం విన్నవించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ప్రసాదరావు, ఎంపీడీవో నారాయణరావు, సర్పంచులు మైలపల్లి అప్పయ్యమ్మ, పసుపులేటి శ్రీనివాసరావు, బూర నర్సింగరావు, ఎంపీటీసీ సభ్యురాలు విక్రం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



గోవిందపురంలో విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు ప్రసాదరావు, అధికారులు

కేజీబీవీలో రాష్ట్రబృందం తనిఖీలు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నగర పంచాయతీ నెల్లిమర్లలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాన్ని గురువారం రాష్ట్ర అధికారుల బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. విద్యాలయంలో దస్త్రాలను, వంటగదిని పరిశీలించింది. విద్యార్థినుల్లో అభ్యసన సామర్థ్యాలను పరీక్షించింది. పాఠశాలలో కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకుంది. ప్రభుత్వం ఆత్మరక్షణకు ప్రవేశపెట్టిన తైక్వాండో శిక్షణను, పాఠశాల పనితీరుపై బృంద సభ్యులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో రాష్ట్ర సహాయ జీసీడీవో మురళీధర్, ప్రతినిధులు గీత, సత్యన్నారాయణమూర్తి, పాఠశాల ప్రత్యేకాధికారిణి సుజాతకుమారి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



కేజీబీవీలో బాలికలకు తైక్వాండో శిక్షణను పరిశీలిస్తున్న రాష్ట్ర బృందం సభ్యులు

కంటివైద్య శిబిరానికి స్పందన

కొత్తపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపేట గ్రామంలో నెల్లిమర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా గురువారం కంటివైద్య శిబిరం ఏర్పాటైంది. దీనికి మంచి స్పందన వచ్చింది. కొత్తపేట, సువ్వానిపేట గ్రామాల నుంచి వచ్చి 110 మంది రోగులకు కంటి పరీక్షలను వైద్యుడు కృష్ణారావు నిర్వహించారు. కంటి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలను ఆయన సూచించారు. రోగులకు మందులను అందజేశారు. ఈ శిబిరం నిర్వహణలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు చంద్రశేఖర్‌రావు, ఆర్‌కే.నిక్కి, వలంటీర్లు సహాయ సహకారాలు అందించారు.

పార్వతీపురం

ముఖ్యమంత్రి సభకు సన్నాహాలు

సీతానగరం, న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరు గ్రామసభకు శుక్రవారం బొబ్బిలి వస్తున్న సందర్భంగా సీతానగరం మండలం నుంచి భారీగా జన సమీకరణ చేసేందుకు అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు సన్నాహాలు చేస్తున్నారు. గురువారం వేర్వేరుగా సమావేశాలు నిర్వహించి జనాన్ని తరలింపు గ్రామాల వారీగా లక్ష్యాలను నిర్దేశించారు. ఆయా గ్రామాలకు ప్రత్యేక వాహనాలు వస్తున్నందున గ్రామస్థాయిలో అంతా సిద్ధం చేయాలని వారు సూచించారు.

లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు

వైకేఎంనగర్(పార్వతీపురం గ్రామీణం), న్యూస్‌టుడే: పట్టణ సమీపంలోని వైకేఎం నగర్ హనుమాన్ కూడలి వద్ద రోడ్డుమలుపు తిరుగుతున్న విశ్రాంత ఉపాధ్యాయుడు చొక్కాపు గంగునాయుడును ఎదురుగా వస్తున్న ఓ లారీ ఢీకొంది. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన గంగునాయుడును ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

తెరపై ఈనాడు

సౌందర్య: **హలో**, పద్మశ్రీ: **ఆక్సిజన్**, వేంకటేశ్వర కళామందిర్: **ఎంసీఏ(మిడిల్‌క్లాస్ అబ్బాయి)**

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

నేడు విద్యుత్తు బిల్లులు వసూలు చేసే గ్రామాలివే

బలిజిపేట: పలగరసీతానగరం: అప్పయ్యపేట సబ్‌స్టేషన్. పార్వతీపురం గ్రామీణం: చినబొండపల్లి.

– న్యూస్‌టుడే, బలిజిపేట

కూరగాయల ధరలు

పార్వతీపురం రైతు బజారులో గురువారం సాయంత్రానికి కూరగాయల ధరలు(కిలో రూ.ల్లో) టమోట-12, వంకాయలు-15, బెండకాయలు-34 దొండకాయలు-24, బీరకాయలు-25, చిక్కుడు కాయలు-30, అల్లం-37, పచ్చిమిర్చి-27, బంగాళదుంపలు-12, ఉల్లి-34, కాకర-26, వెల్లుల్లి-36, క్యారెట్-45, బీట్‌రూటు-44, అరటికాయ-5(ఒక్కటి), బుట్ట-28, ఆనపకాయ-12 – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

గ్యాస్ సమాచారం

బలిజిపేట: వంతరాం, గంగాడ, గళావల్లి, చిలకలపల్లి, అరసాడ, పదమాయవలస, నారాయణపురం, నూకలవాడ, అంపావల్లి, భైరిపురం, వంజరంపేట. **సీతానగరం:** లచ్చయ్యపేట, అంటిపేట, కాశయ్యపేట, చినభోగిల, అప్పయ్యపేట, నిడగల్లు, గుచ్చిమి, మరిపివలస, రెడ్డివానివలస, ఆర్.వెంకంపేట, రామవరం **పార్వతీపురం గ్రామీణం:** నర్సిపురం, బందలుప్పి, సంగంవలస, కృష్ణపల్లి **బెలగాం:** పట్టణంలోని బెలగాం ప్రాంతంలో శుక్రవారం 456 గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తారు. – **న్యూస్‌టుడే, బలిజిపేట**

చుక్కల మందుకు ఏర్పాట్లు

సీతానగరం, న్యూస్‌టుడే: ఈనెల 20న నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి కిశోర్ కుమార్ అన్నారు. మండలంలో నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు కార్యక్రమాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2.5లక్షల మంది చిన్నారులను లక్ష్యంగా నిర్ణయించామన్నారు. గ్రామాలతో పాటు సంచార జాతులు నివసించే ఆవాసాల వద్ద పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. తొలిరోజు ఎవరికైనా చుక్కల మందు వేయలేకపోతే ఇంటింటా సర్వేలో గుర్తించి వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పెదంకలాం పీహెచ్‌సీ వైద్యాధికారి మల్లికార్జునరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సంచిని చూసేదెవరు... అదేమని అడిగేదెవరు..?



● యథేచ్ఛగా అలోహ సంచుల వ్యాపారం

● పేరుకే నిషేధం, దాడులు చేసినా నామమాత్రపు కేసులతో సరి

● ఇలా అయితే స్వచ్ఛసర్వేక్షణ్ ఎలా సాధ్యం

అలోహ వస్తు వినియోగం... పర్యావరణానికి పెనుముప్పు... అయినప్పటికీ పార్వతీపురం పురపాలక సంఘంలో కనీసస్థాయిలో వీటి నిషేధం అమలు కావడం లేదు. సమావేశాల్లో స్వచ్ఛందగా అలోహ నిషేధాన్ని పాటించాలని ప్రజా ప్రతినిధులు, అధికారులు సూచిస్తున్నప్పటికీ అమలులో అడుగులు తడబడుతూనే ఉన్నాయి. అధికారుల దిశానిర్దేశం లేని విధానాల కారణంగానే ఎక్కడపడితే అక్కడ వినియోగం పెరిగిపోతోంది.

– న్యూస్‌టుడే, బెలగాం

జిల్లాలో రెండో పెద్ద వ్యాపార కేంద్రమైన పార్వతీపురం పట్టణంలో అలోహ సంచుల విక్రయాలు, వినియోగం యథావిధిగా సాగిపోతున్నాయి. అడపాదడపా దాడులు తప్ప పూర్తిస్థాయిలో నిర్మూలించలేని పరిస్థితి. పక్కనే ఉన్న మరో పట్టణం బొబ్బిలి పురపాలక సంఘంలో నిబద్ధతతో ఈ విధానం అమలు చేస్తున్నప్పటికీ ఇక్కడ యంత్రాంగం మాత్రం ముందడుగు వేయలేకపోతోంది. స్వచ్ఛసర్వేక్షణ్- 18 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పురపాలక సంఘానికి గుర్తింపు తీసుకొచ్చేందుకు యంత్రాంగం కష్టపడుతున్నప్పటికీ అలోహ నిషేధంలో శ్రద్ధ తీసుకోవడం లేదు. ప్రతినెలా లక్ష్యాల మేరకు తనిఖీలు నిర్వహించి అపరాధ రుసుం వసూలు చేయడమే కనిపిస్తోంది తప్ప నిషేధాన్ని అమలు చేయలేకపోతున్నారు. పట్టణంలో పలు దుకాణాల్లో అలోహ వస్తువుల అమ్మకాలు సాగిపోతూనే ఉన్నా అధికారులు, సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

● ఎందుకు చర్యలు తీసుకోలేపోతున్నారు?

అలోహ నిషేధంలో పూర్తి సహకారాన్ని అందిస్తామని పాలకవర్గం హామీ ఇచ్చినప్పటికీ పురపాలక సంఘం ఈ విషయంలో వెనుకబడుతోంది. పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడం వల్ల పర్యవేక్షణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రజలు స్వచ్ఛందంగా సహకరిస్తే ఏ పనినైనా చేయగలం తప్ప అధికారులే అన్నీ చేయాలంటే సాధ్యం కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఎవరికి వారే అనే విధంగా వ్యవహరించడంతో నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు.

● ఏం చేయాలి..

పర్యావరణానికి పెను సవాలుగా తయారవుతున్న అలోహ వినియోగాన్ని నిరోధించే చర్యలు తీసుకోవాలి. ఇందుకు పూర్తిస్థాయిలో సంస్కరణలు తీసుకురావాలి. వాటిని అమలు చేయడంలో ఇబ్బందులు ఎదురైన నిషేధాన్ని అమలు చేయాలి. ఇందుకు వ్యాపార సంస్థలతో పాటు, ప్రజల్లోని అవగాహన తీసుకురావాలి. ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో నిషేధాన్ని సాధ్యం చేయాలి. ఇటువంటి వస్తువులు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే పురపాలిక సంబంధిత వ్యాపారి అనుమతులు రద్దుచేసేందుకు వెనుకాడకూడదు. విక్రయదారులే కాక వినియోగదారుల్లో మార్పు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలి.

● అన్నింటా వినియోగం..

పట్టణంలో పూలు, పండ్లు, ఆహారం వంటివి బండ్లపై సుమారు 300 మంది వరకు వ్యాపారాలు సాగిస్తున్నారు. సుమారు 50 చిన్నాపెద్ద హోటళ్లు నడుస్తున్నాయి. ఔషధ, కిరణా, ఇతర దుకాణాలు 1000 పైగా వ్యాపారాలు జరుగుతున్నాయి. వీరంతా నిబంధనలకు విరుద్ధంగా సంచులను వినియోగిస్తున్నారు. ఇటువంటి వ్యాపారుల నుంచి అప్పుడప్పుడు పురపాలిక అధికారులు దాడులు నిర్వహించి ఏడాదికి సగటున రూ.60 నుంచి 80 వేల అపరాధ రుసుం వసూలు చేస్తున్నారు. కానీ విక్రయాలు, వినియోగం మాత్రం టన్నుల్లో సాగిపోతూనే ఉంది.

● సమష్టి సహకారంతో నిర్మూలన

ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో అలోహ నిషేధాన్ని అమలు చేస్తాం. సంపూర్ణ నిషేధాన్ని సాధించాలనే ప్రయత్నంతో ముందుకు వెళుతున్నాం. అయితే ఇందుకు పాలకవర్గం, వ్యాపారులు, ప్రజలు సహకరించాలి. దీని వినియోగం వల్ల ఎంతనష్టం జరుగుతుందో అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళతాం. సిబ్బంది, అవగాహన లేమి వంటి కారణాల వల్ల అవరోధాలు కలుగుతున్నాయి.

- ఎస్.శ్రీనివాసరావు, పురపాలిక కమిషనరు, పార్వతీపురం

గర్భిణుల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి: ఎంపీపీ



చినబొండపల్లిలో గర్భిణులకు మిఠాయిలు అందిస్తున్న ఎంపీపీ

చినబొండపల్లి(పార్వతీపురం గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతల ఆరోగ్యానికి వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీపీ హరిప్రియా ధాత్రాజ్ కోరారు. గురువారం చినబొండపల్లిలో ఐసీడీఎస్ అధికారులు నిర్వహించిన సీమంతం కార్యక్రమంలో గర్భిణులకు మిఠాయిలు, వాయినాలు అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు గౌరీశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆందోళన

అంటిపేట(సీతానగరం), న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను విడుదల చేయాలని కోరుతూ గురువారం మండలంలోని అంటిపేటలో దీక్ష చేపట్టారు. జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు కె.చిన్నారావు ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం భవనం ముందు దీక్షలు చేపట్టారు. మాదిగ రిజర్వేషన్‌కు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కట్టుబడి ఉండాలని ఆయన కోరారు. రిజర్వేషన్ అమలుచేసే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనరు చంటిబాబు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



అంటిపేటలో దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు



ఆంగ్ల పదజాలంపై పోటీలు నిర్వహిస్తున్న న్యాయనిర్ణేతలు

ఆంగ్ల ప్రావీణ్యంపై పోటీలు

జోగింపేట(సీతానగరం), న్యూస్‌టుడే: గిరిజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకులాల విద్యార్థుల్లో ఆంగ్ల ప్రావీణ్యం పెంచేందుకు 'స్పెల్ బీ' జిల్లా స్థాయి పోటీలను గురువారం జోగింపేట ప్రతిభా పాఠశాలలో నిర్వహించారు. జిల్లాలోని ఆరు గురుకులాల నుంచి 58 మంది విద్యార్థులకు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరిల్లో పోటీలను నిర్వహించినట్లు జోనల్ అధికారి ఈదుబిల్లి లక్షునాయుడు తెలిపారు. 3నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారిని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. వీరు ఈనెల 31న విశాఖలో నిర్వహించే జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మారుమూల పల్లెలకు రూ.30 కోట్లతో పక్కా రహదారులు: ఎమ్మెల్సీ

పెదమరికి(పార్వతీపురం గ్రామీణం), న్యూస్‌టుడే: పార్వతీపురం నియోజకవర్గంలోని ప్రతిపల్లెకు రూ.30 కోట్ల వ్యయంతో పక్కారోడ్లు వేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని ఆపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎమ్మెల్సీ డి.జగదీష్ పేర్కొన్నారు గురువారం మండలంలోని పెదమరికి ఆర్అండ్‌బీ నుంచి చినమరికి మీదుగా గంగమాంబాపురం కోవెల వరకు మూడు కిలోమీటర్ల తారురోడ్డు పనులను ఎమ్మెల్యే చిరంజీవులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీష్ భూమి పూజచేసి, ప్రొక్లెయినరుతో పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గానికి ఏసీడీపీ, ఉప ప్రణాళికా నిధుల కోసం తీవ్రంగా కృషిచేసి నిధులు వెచ్చించామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రియ, జడ్పీటీసీ సభ్యురాలు గౌరీశ్వరి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటనాయుడు, ప్రాంతీయ ఆసుపత్రి ఛైర్మన్ మోహనరావు, మాజీ ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసరావు, మండల కన్వీనర్ రామ్మూర్తి, మాజీ సర్పంచి సోమశేఖరం, ఇతర నాయకులు పాల్గొన్నారు.



రహదారి పనులను ప్రొక్లెయినరుతో ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ జగదీష్, ఎమ్మెల్యే చిరంజీవులు

పార్వతీపురం

బలిజిపేటలో రైతు రథాల పంపిణీ



బలిజిపేటలో రైతు రథాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరంజీవులు

బలిజిపేట, న్యూస్‌టుడే: ప్రత్యేక అభివృద్ధి నిధులతో బలిజిపేట మండలానికి 20 రైతు రథాలను ప్రభుత్వం మంజూరు చేసింది. వాటిలో తొలివిడతగా 16 మంది రైతులకు మంజూరైన రైతు రథాలను ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు గురువారం సాయంత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా లెక్కచేయకుండా ఎన్నో కోట్లు వెచ్చిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెంకి పార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు మండల రాధ, తెదేపా మండల అధ్యక్షుడు పి.సత్యనారాయణరాజు, మాజీ ఎంపీపీ శంబాన సత్యంనాయుడు, ప్రధాన కార్యదర్శి వెలిది సాయిరాం, పెదంకలాం ప్రాజెక్టు ఛైర్మన్ మండల పెదపాపినాయుడు, తహసీల్దారు బీవీ లక్ష్మి, ఎంపీడీవో కె.ఎస్తేరురాణి ఇతర అధికారులు పాల్గొన్నారు.

పథకాల అమలు తీరు పరిశీలనకే గ్రామసభలు



పార్వతీపురం పట్టణం నాలుగోవార్డు సభలో మాట్లాడుతున్న జగదీష్

బెలగాం, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమం మనం సాధించే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరు తెలుసుకునేందుకేనని ఎమ్మెల్సీ డి.జగదీష్, ఎమ్మెల్యే బి.చిరంజీవులు పేర్కొన్నారు. గురువారం పార్వతీపురం పట్టణం నాలుగో వార్డులోని వార్డు కౌన్సిలరు మజ్జి సునీత అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడానికి అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న సంస్కరణలు ఫలితాలనిస్తున్నాయన్నారు. అయిదో వార్డు కౌన్సిలరు సీహెచ్.వెంకటరావు అధ్యక్షతన జరిగిన వార్డు సభల్లో పురపాలక అధ్యక్షురాలు డి.శ్రీదేవి పాల్గొని మాట్లాడారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు జరిపారు. ఆరోవార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలను అధికారులు వివరించారు. సభల్లో కమిషనరు ఎస్.శ్రీనివాసరావు, కౌన్సిలర్లు బి.సీతారాం, ఆర్.రవికుమార్, కె.వెంకటరావు, తెదేపా నాయకులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

పణుకువలస (బలిజిపేట గ్రామీణం), న్యూస్‌టుడే: అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని మండల ప్రత్యేకాధికారి రాజు పేర్కొన్నారు. పణుకువలస గ్రామంలో తహసీల్దారు బి.వి.లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమానికి రాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇళ్లు, పింఛన్లు, బ్యాంకు రుణాలు ఇతర పథకాలన్నీ అర్హులకు ఇస్తామన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు, 1బీలు, జాబ్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి మద్రాపు లక్ష్మి, గ్రామపెద్దలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అరసాడలో ఎంపీడీవో ఎస్తేరురాణి ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభకు ప్రత్యేకాధికారి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు అలజింగి జోగారావు వివిధ సమస్యలపై అధికారులను నిలదీశారు. ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతులకు చెందిన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని అధికారులను ప్రశ్నించారు. సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెంకి పార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు మండల రాధ, సర్పంచి గుల్ల రాములమ్మ, ఎంపీపీటీ సభ్యురాలు కెంగువ అప్పలనరసమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జోనల్ అధికారి సాంబశివరావు

పారదర్శకతకు పెద్దపీట: జోనల్ అధికారి

ఇప్పలవలస(సీతానగరం), న్యూస్‌టుడే: సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేస్తుందని పార్వతీపురం, కురుపాం నియోజకవర్గాల జోనల్ అధికారి కె.సాంబశివరావు అన్నారు. గురువారం ఇప్పలవలస గ్రామ సర్పంచి వి.సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి మాఊరు గ్రామసభకు ఆయన పరిశీలకుడిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలో గుర్తించిన ప్రతి సమస్యను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పార్వతీశ్వరరావు, ఏవో ఉమామహేశ్వరనాయుడు, జన్మభూమి కమిటీ సభ్యులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

మహిళల ఆత్మగౌరవం కాపాడాలి

వెంకంపేట(పార్వతీపురం గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో ప్రతిమహిళా ఆత్మగౌరవాన్ని కాపాడుకునేలా వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించాలని మండల ప్రత్యేకాధికారిణి టి.గాయత్రిదేవి కోరారు. గురువారం సాయంత్రం వెంకంపేట సర్పంచి తీళ్ల సుభద్రమ్మ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె మరుగుదొడ్ల ప్రోత్సాహకాలు, వినియోగాలపై మాట్లాడారు. సదస్సులో జడ్పీటీసీ సభ్యురాలు గౌరీశ్వరి, ఎంపీటీసీ సభ్యుడు అసిరయ్య, తెదేపా యువజన నాయకుడు రవికుమార్ పాల్గొన్నారు.

ఆకస్మిక పరిశీలన

ఎమ్మార్‌నగరం(పార్వతీపురం గ్రామీణం), న్యూసటుడే: మండలంలోని ఎమ్మార్‌నగరంలో సర్పంచి ఆర్.తిరుపతిరావు అధ్యక్షతన తహసీల్దారు అజురఫీజాన్ నిర్వహించిన గ్రామసభలను పార్వతీపురం, కురుపాం జన్మభూమి పరిశీలకుడు కె.సాంబశివ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలు అర్హులందరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సదస్సులో సర్పంచిని ముందుగా పిలవకపోవడంతో కొంత రభస జరిగినా, తరువాత అధికారుల చొరవతో సదస్సు జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రియా థాట్రాజ్, జడ్పీటీసీ సభ్యురాలు గౌరీశ్వరి, ఎంపీటీసీ సభ్యులు రామారావు, ఆత్మ ఛైర్మన్ త్రినాథరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అరసాడలో అర్హుల జాబితాను ప్రత్యేకాధికారి రాజు అందజేస్తున్న వైకాపా నాయకులు జోగారావు, తదితరులు



వెంకంపేటలో ప్రసంగిస్తున్న ప్రత్యేకాధికారిణి గాయత్రీదేవి



ఎమ్మార్‌నగరంలో మాట్లాడుతున్న జన్మభూమి పరిశీలకుడు

మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన



సీతానగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సీతానగరం, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా సీతానగరం జడ్పీ పాఠశాల విద్యార్థులు గురువారం మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రధానవీధిలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్ల వినియోగం, ఆవశ్యకతపై వారు నినదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తవిటినాయుడు, జగన్మోహనరావు విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మాణానికి శంకుస్థాపన

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణానికి అధికారులు, ప్రజాప్రతినిధులు గురువారం శ్రీకారం చుట్టారు. ఈ పోలీస్‌స్టేషన్ ఆవరణలో స్వచ్ఛభారత్ నిధులతో మరుగుదొడ్డి నిర్మించేందుకు ఎంపీపీ పెంకి పార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు మండల రాధ, ఎస్ఐ వై.సింహాచలం, ఎంపీడీవో కె.ఎస్తేరురాణి, ఏపీవో ఈశ్వరమ్మ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. 04పిపి-42: ఎమ్మార్‌నగరంలో స్వచ్ఛ ర్యాలీ

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో..

ఎమ్మార్‌నగరం(పార్వతీపురం గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ఎమ్మార్‌నగరం వీధుల్లో స్వచ్ఛభారత్‌కి సహకరించాలంటూ పార్వతీపురం జూనియర్ కళాశాల విద్యార్థులు నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచి ఆర్.తిరుపతిరావు అధ్యక్షతన ఆత్మ ఛైర్మన్ వి.త్రినాథరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తవిటినాయుడు, గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. నర్సిపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు, హెచ్ఎం హరిమురళీధర్, సిబ్బంది పాఠశాల మార్గం శుభ్రం చేశారు.

చెంబు దహనం



నర్సిపురంలో పాడెపై చెంబుతో ప్రజలు, వెనుక ప్రచారరథం

మండలంలోని నర్సిపురంలో చెంబును సీసాలను పాడెపై గ్రామస్థులు ఊరేగించి, చెంబు దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప సర్పంచి కాపారపు సత్యనారాయణ ఆధ్వర్యంలో వీఆర్వోలు సింహాచలం నాయుడు, అప్పారావు, పంచాయతీ కార్యదర్శి మధు, గ్రామపెద్దలు బడే శ్రీరాములు, పంచాయతీ సభ్యులు పాడియాత్రలో పాల్గొన్నారు. – న్యూస్‌టుడే,పార్వతీపురం గ్రామీణం.

ప్రత్యేక సేవా శిబిరాలు ప్రారంభం

పదమాయవలస/పి.చాకరాపల్లి(బలిజిపేట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలో పదమాయవలస, పి.చాకరాపల్లి గ్రామాల్లో బలిజిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో ప్రిన్సిపల్ బి.మురళీధరరావు ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వారంరోజుల పాటు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపడతామని ప్రిన్సిపల్ తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజలు విద్యార్థులకు సహకరించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి తట్టికోట నాగమణి, ఎంపీటీసీ సభ్యుడు తట్టికోట తవిట్నాయుడు, ఎన్ఎస్ఎస్ పీవో పి.వి.గోపీకృష్ణ, పి.ప్రకాశం పాల్గొన్నారు.



పదమాయవలసలో విద్యార్థుల ర్యాలీ

స్వచ్ఛ భారత్ సాధిద్దాం

బెలగాం, న్యూస్‌టుడే: బహిరంగ మలమూత్ర విసర్జనను నిర్మూలించి స్వచ్ఛభారత్‌ను సాధిద్దామంటూ ఎస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థులు నినదించారు. గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ చలపతిరావు ఆధ్వర్యంలో విద్యార్థులు నవిరి, గిజబ కాలనీల్లో బహిరంగ మలమూత్ర విసర్జనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పురపాలక అధ్యక్షురాలు డి.శ్రీదేవి, తెదేపా కౌన్సిలర్లు, ఎన్‌సీసీ పీవో గుప్తా, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రదర్శన నిర్వహిస్తున్న ఎస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థులు

అందరూ అక్షరాలు నేర్చుకోవాలి



వెంగాపురంలో అక్షరాస్యత ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, గ్రామపెద్దలు

వెంగాపురం, అంపావల్లి, గళావల్లి(బలిజిపేట), న్యూస్‌టుడే: వెంగాపురం, అంపావల్లి, గళావల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు గురువారం పురవీధుల్లో అక్షరాస్యత ర్యాలీలు నిర్వహించారు. అందరూ చదువుకోవాలి, అందరూ ఎదగాలంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.

గ్యాస్ సమాచారం

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు శ్రీనివాసగ్యాస్ ఏజెన్సీలో గతనెల 29 వరకు గ్యాస్ నెంబరు నమోదు చేయించుకున్న సాలూరు పట్టణ, పాచిపెంట మండలం పాంచాలి, మోసూరు, గురువునాయుడుపేట, మాతుమూరు తదితర గ్రామాల వినియోగదారులకు శుక్రవారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయనున్నట్లుగా గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు. ☛ ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగ్‌కోసం 9848824365 నెంబరుకు ఫోన్ చేయాలని, గ్యాస్ సమాచారం కోసం ఏజెన్సీ ఫోను నెంబరు 08964 242280 లో సంప్రదించాలని సూచించారు.

సాలూరు

ఎమ్మెల్సీ/ ఎమ్మెల్యే డైరీ

☛ శాసన మండలి సభ్యురాలు సంధ్యారాణి జన్మభూమి కార్యక్రమానికి రాజాం నియోజకవర్గంలో పాల్గొంటున్నారు. శుక్రవారం సాలూరులో ప్రజలకు అందుబాటులో ఉండరు. ☛ ఎమ్మెల్యే రాజన్నదొర శుక్రవారం సాలూరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు.

తెరపై ఈనాడు

శ్రీరామ: ఎంసీపీఏ, లక్ష్మి: ఒక్క క్షణం, శ్రీలక్ష్మి: 2 కంట్రీస్, వెంకటేశ్వర డీలక్స్: హలో

స్థలం కేటాయించి ఏడాది...
పనులు ఎప్పటికి జరిగేది...?

☛ నిధులు లేక రైతుబజారు ఏర్పాటులో జాప్యం ☛ కాయగూరలు లభ్యమయ్యే చోటే ధరల అలజడి



సాలూరు పట్టణం ప్రధాన వీధులకు దూరంగా దుకాణాలు

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పట్టణంలో రైతుబజారు ఏర్పాటుకోసం స్థలం కేటాయించి ఏడాది పూర్తయ్యింది. కానీ రైతుబజారు ఏర్పాటులో జాప్యం కొనసాగుతోంది. సాలూరులో వినియోగదారుల మండలి గతంలో కలెక్టర్ నాయక్‌కు విన్నవించిన మేరకు రైతుబజారుకు స్థలం చూడాలని కలెక్టర్ ఆదేశించారు. దండిగాం రోడ్డులో ప్రభుత్వ స్థలం గుర్తించారు. ప్రస్తుత కలెక్టర్ వివేక్ యాదవ్ ఈమేరకు 33సెంట్లు భూమి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రైతు బజారు ఏర్పాటు పనులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చేయాల్సి ఉంది. ఈమేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులకు ఈస్థలం అప్పగించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు కేటాయించిన స్థలం పరిశీలించి రూ.60లక్షలతో వివిధ షెడ్ల నిర్మాణం పనులు, ఇతర సౌకర్యాలు కల్పనకు రూ.60 లక్షలు అవసరమని అంచనాలు వేసి పంపించారు. ఈమేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు పనుల్ని ప్రారంభిస్తామంటూ చెప్పారు. అయితే రైతుబజారుకు కేటాయించిన నిధులు మంజూరు కాకపోవడంతో పనులు ప్రారంభించడం లేదన్న విషయం తర్వాత చెప్పారు. ప్రస్తుతం నిధులకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నారు.

● **అధిక ధరలపై నియంత్రణ ఏదీ?:** సాలూరు పరిసర మండలాల్లో కూరగాయలు సాగు విస్తారంగా కొనసాగుతోంది. ఈప్రాంతంలో కూరగాయలు సాగు చేస్తున్న వినియోగదారులు అధిక ధరలను పెట్టి వాటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. ప్రధానంగా విజయనగరం, విశాఖ నగరాల్లో కంటే అధిక ధరలు ఎక్కువగా సాలూరులో ఉన్నాయి. వాస్తవానికి పండించిన రైతుకు కాకుండా, కొనుగోలు చేసిన వినియోగదారులు కాకుండా మధ్య దళారీలు, వ్యాపారులు లాభాలార్జిస్తున్నారు. గిట్టుబాటు ధరలేక రైతు, గిట్టుబాటు ధరకు కాయగూరలు రాక వినియోగదారుడు నష్టపోతున్నారు. రైతు బజారు ఏర్పాటు చేస్తే ఇటు రైతులకు అటు జనాలకు గిట్టుబాటు ధర వస్తుంది. వినియోగదారులకు అందుబాటు ధరలో కూరగాయలు లభిస్తాయి. సాలూరు పట్టణంలో దండిగాం రోడ్డులో రైతు బజారు ఏర్పాటుచేస్తే బాగుంటుదని, పట్టణవాసులు సక్రమంగా వినియోగించుకుంటారని పలు వర్గాలు వారు చెబుతున్నారు. ఒడిశా ప్రాంతం నుంచి పలువురు గిరిజనులు కూరగాయలు తెచ్చి జాతీయ రహదారిపక్కన పురపాలకసంఘ కార్యాలయం సమీపంలో విక్రయాలు నిర్వహించేవారు. ట్రాఫిక్ సమస్య ఉందని పోలీసులు వారిని కాస్తా దూరంగా ఫిలడెల్ఫియా ఆసుపత్రి సమీపానికి తరలింపజేశారు. పట్టణంలో ప్రధాన వీధుల వారికి దూరంగా ఉంటూ గిరిజనులు కూరగాయలు విక్రయాలు మెరుగ్గా సాగిస్తున్నారు. రైతు బజారు ఏర్పాటు చేస్తే కూరగాయలు పండించిన రైతులే కూరగాయలు నేరుగా వినియోగదారులకు విక్రయించడం ద్వారా లబ్ధి పొందుతారు. సాలూరులో రైతు బజారు ఏర్పాటుచేస్తే సాలూరు మండలంలోని కూర్మరాజుపేట, దుగ్ధసాగరం, పెదబోరబంద, చినబోరబంద, పెదపథం రైతులు, పాచిపెంట మండలంలో పాచిపెంట, పాంచాలి, మోసూరు రైతులు, రామభద్రపురం మండలంలో రామభద్రపురంనకు చెందిన రైతులకు ఉపకరిస్తుంది. రైతుబజారు లేకపోవడంతో పలుసందర్భాలలో ఉల్లిపాయలు, చింతపండు, బియ్యం వంటివి ప్రభుత్వం తక్కువధరకు విక్రయించే వాటిని సాలూరు వాసులు పొందలేక పోయారు. రైతు బజారు వస్తే కూరగాయల ధరల నియంత్రణతోపాటు, అప్పుడప్పుడు ప్రభుత్వం విక్రయించే వస్తువులు పొందేవీలుంది.

● **నిధులు రప్పించి త్వరితగతిన రైతు బజారు ఏర్పాటు చేస్తాం:** రైతుబజారు స్థలం ఉన్నప్పటికి నిధులు వెనక్కి వెళ్లిపోవడంతో పనులు చేపట్టలేదు. రైతుబజారు ఏర్పాటుకు నిధులు రప్పించి త్వరితగతిన రైతు బజారు ఏర్పాటు చేయిస్తాం. రైతు బజారు ఏర్పాటుపైనే ప్రాధాన్యతనిస్తు ముందుకు వెళ్తున్నాం.
– పిన్నింటి ఈశ్వరరావు, ఏఎంసీ, ఛైర్మన్, సాలూరు.



ముగ్గులు వేస్తున్న బాలికలు

ముగ్గుల పోటీలు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కరాసువలస కేజీబీవీ పాఠశాల ఆవరణలో విద్యార్థినులకు రంగవల్లుల పోటీలను గురువారం నిర్వహించారు. కేజీబీవీ ప్రత్యేకాధికారిణి నాగదుర్గశిరీష ఆధ్వర్యంలో సుమారు 100 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విద్యారినులు ఆవరణలో తమ ప్రతిభాపాటవాలు ప్రదర్శిస్తూ రంగవల్లులను తీర్చిదిద్దారు. కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయునులు పాల్గొన్నారు. విజేతలకు ఎస్ఓ నాగదుర్గశిరీష బహుమతులు అందించారు. గురువారం గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో కేజీబీవీ విద్యార్థినులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

వినియోగదారులకు అందుబాటులో....

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లులు స్వీకరించే బిల్లు కలెక్టర్ శుక్రవారం టీఎస్‌వలస, కందుల పదం గ్రామాల్లో విద్యుత్తు వినియోగదారులకు అందుబాటులో ఉంటారు.

నువ్వెంతంటే నువ్వెంత

స్వపక్షమే ప్రతిపక్షమై వాదులాట

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నువ్వెంత అంటే.. నువ్వెంత.. నువ్వేం చేయగలవంటే. నువ్వేం చేస్తావు ఇవీ మండలాధ్యక్షురాలు బోను ఈశ్వరమ్మ, మామిడిపల్లి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు డొంక అన్నపూర్ణమ్మల మధ్య వాద...ప్రతివాదనలు. జన్మభూమి వేదికగా గురువారం మామిడిపల్లిలో స్వపక్షమే, విపక్షమై నిలదీయగా, వాదులాటలతో సభ ముగిసింది. గ్రామసభ ప్రారంభమైన తర్వాత ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు డొంక అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ ఇటీవలే గ్రామానికి ఎన్టీఆర్ సుజలస్రవంతి పథకం మంజూరయిందని, దీన్ని గ్రామంలో ఎక్కడ నిర్మించేందుకు ప్రతిపాదించారో చెప్పాలని ప్రశ్నించారు. ఎంపీపీ బోను ఈశ్వరమ్మ మాట్లాడే సమయంలో ఆ ప్రశ్నకు సమాధానమిచ్చారు. బూర్జ వీధిలో నిర్మాణానికి ప్రతిపాదించినట్టు చెప్పడంతో అన్నపూర్ణమ్మ ఆవేశంతో 'అక్కడెలా పెడతారు.. డొంక వీధిలో పెట్టాలి' అని అడిగారు. దీనికి ఎంపీపీ సమాధానమిస్తూ కనీసం డొంకవీధిలో ఇప్పటికే నీరు వస్తుందని, బూర్జ వీధిలో అసలు నీరందడం లేదని అందుకే ప్రతిపాదించామని చెప్పడంతో ఇరువర్గాల మధ్య ఉన్న పాత వివాదాల కారణంగా గొడవ పెరిగింది. పాత విషయాలను కూడా ప్రస్తావిస్తూ ఒకరిపై ఒకరు కేకలు వేసుకున్నారు. వ్యక్తిగత దూషణలకు దిగారు. నువ్వెంత అంటే అసలు నువ్వేం చేస్తావని వాదులాడుకున్నారు. అధికారులు, గ్రామపెద్దలు సముదాయించేందుకు ప్రయత్నించారు. పారిశుద్ధ్యంపై సర్పంచి కోడికాళ్ల శాంతమ్మను అన్నపూర్ణమ్మ వర్గం వారు నిలదీశారు. ఈ సమయంలో ఇరు వర్గాల వారి మధ్య మరోమారు వాదులాట జరిగింది. ఒకానొక సమయంలో అన్నపూర్ణమ్మ వేదిక నుంచి వెళ్లిపోయేందుకు ప్రయత్నించడంతో గ్రామపెద్దలు సువ్వాడ రమణ నిలువరించారు. గృహ రుణాల విషయంలోనూ పక్షపాత వైఖరి ఉందంటూ స్థానికులు ప్రశ్నించారు. దీంతో చాలా సేపు సభ రసాబాసగా మారింది. అనంతరం తహసీల్దార్ పేడాడ జనార్దన్‌రావు చొరవ చూపి, గ్రామసభను ఎప్పటిలా జరిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ సాల్మన్‌రాజు, స్థానిక నాయకులు సువ్వాడ తవుడు, కోడికాళ్ల ఎరకయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీతో వాదులాడుతున్న అన్నపూర్ణమ్మ

కరాసువలసలో..: కరాసువలసలో సర్పంచి సురేశ్ అధ్యక్షతన జరిగిన జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని తహసీల్దార్ పేడాడ జనార్దన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమైంది. అనంతరం పలువురు అధికారులు తమ తమశాఖ అభివృద్ధిని వివరించారు. ఎంపీటీసీ సభ్యులు తులసమ్మ, జన్మభూమి కమిటీసభ్యులు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

బోరబందలో..: బోరబందలో సర్పంచి గరుగుబిల్లి రాములమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి ఎంపీడీఓ శివరామప్ప నేతృత్వంలో జరిగింది. పలువురు తమతమ సమస్యలను అధికారులకు విన్నవించారు. ఎంపీటీసీ సభ్యులు బోనెల సీతమ్మ, ఏఎంసీ ఉపాధ్యక్షులు చొక్కాపు త్రినాథ, నాయకులు నడిమింటి రామకృష్ణ, చోడవరపు గోవిందు, గోర్జు వెంకటరమణ, వెంకటనాయుడు, తవిటినాయుడు, కళ్లేపల్లి త్రినాథ తదితరులు పాల్గొన్నారు.



వేదిక నుంచి వెళ్లిపోతున్న అన్నపూర్ణమ్మను నిలువరిస్తున్న సువ్వాడ రమణ

వేడుకగా ముడుపుల సేవ

మెంటాడ, న్యూస్‌టుడే: మండలం మెంటాడలోని శ్రీ కల్యాణ వెంకటేశ్వర ఆలయంలో గురువారం ఉదయం జరిగిన ముడుపుల సేవ కన్నులపండువగా నిర్వహించారు. ఈ ముడుపుల సేవలో మెంటాడ, గజపతినగరంతో పాటు సమీప మండలాలైన బొండపల్లి, దత్తిరాజేరు ప్రాంతాల్లోని పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పాల్గొన్నారు. ఆలయ అర్చకులు పీసపాటి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఈ ముడుపుల సేవ నిర్వహించారు.



శ్రీ కల్యాణ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన ముడుపుల సేవలో పాల్గొన్న భక్తులు

ఇళ్లులేని వారందరికీ గృహ కల్పనే ధ్యేయం

సాలూరు, న్యూస్‌టుడే: ఇళ్లులేని పేదలు ప్రతి ఒక్కరికీ గృహకల్పనే ప్రభుత్వ లక్ష్యమని సాలూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ఆర్.పి.భంజ్‌దేవ్ అన్నారు. గురువారం సాలూరు పట్టణంలో 7, 8 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమంలో వచ్చిన ప్రజా సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు లోను, సుపరిపాలన అందివ్వడంలోను ముందున్నారని అన్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తారన్నారు. పురపాలక సంఘ అధ్యక్షురాలు విజయకుమారి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు తమ పరిసర ప్రాంతాలు రహదారులు, పరిశుభ్రంగా ఉంచాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురుకు రేషన్ కార్డులు, సంక్రాంతి కానుకలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరు రవణమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు గొర్లె మాధవరావు, నిమ్మాది తిరుపతిరావు, కమిషనర్ ఎం.ఎం.నాయుడు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాలూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి భంజ్‌దేవ్

విద్యుత్తు బిల్లుల స్వీకరణ

మక్కువ, న్యూస్‌టుడే: మక్కువ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మక్కువలో శుక్రవారం బిల్లులు వసూలు చేసే సిబ్బంది ఉంటారు.

మెంటాడ, న్యూస్‌టుడే: ఇద్దనవలస విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని గ్రామాల్లో విద్యుత్తు బిల్లులు వసూలు చేసే బిల్లు కలెక్టరు శుక్రవారం గజపతినగరం విద్యుత్తు ఉపకేంద్రంలో అందుబాటులో ఉంటారు.

ఖాతాదారుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు జైపూర్‌రోడ్డు స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలో ఖాతా ఉన్న నీలాద్రి రమణ మృతి చెందడంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీవిత బీమా ఆర్థికసాయం రూ.6 లక్షలు మొత్తాన్ని నామినీ మంగమ్మకు బ్యాంకు ప్రబంధకుడు కోటేశ్వరరావు గురువారం అందజేశారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ నీలాద్రి రమణ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారన్నారు. ఆయన మృతి చెందడంతో బీమా పథకం కింద నామినీ మంగమ్మకు అందజేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది గాయిత్రి, యు.ఎస్.నాయుడు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

సాలూరు

బహిరంగ మలవిసర్జన నిర్మూలనపై ర్యాలీలు

పి.కోనవలస/పాచిపెంట, న్యూస్‌టుడే: మండలంలోని పాచిపెంట, పి.కోనవలస గిరిజన గురుకుల బాలికలు గురువారం బహిరంగ మలవిసర్జన నిర్మూలనపై గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. రాష్ట్ర గురుకులాల యాజమాన్యం ఆదేశాల మేరకు ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు పి.కోనవలస బాలికల కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వి.ఉమాదేవి, పాచిపెంట బాలికల మినీ గురుకులం ప్రత్యేక అధికారిణి డి.మేరీ తెలిపారు. గ్రామాల్లో బహిరంగ మలవిసర్జనను నిర్మూలిద్దాం, స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుదామని నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో ఆయా గురుకులాల బాలికలు, అధ్యాపకులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.


పి.కోనవలసలో ర్యాలీ చేస్తున్న గురుకుల కళాశాల బాలికలు

నేడు గ్రామ సభలు: మండలంలో శుక్రవారం మాతుమూరు, గరిసిగుడ్డి, తంగలాం పంచాయతీల్లో జన్మభూమి మాఊరు గ్రామ సభలు నిర్వహిస్తామని తహసీల్దారు ఎంపీకె ఎస్.రవి, ఎంపీడీవో పి.ఎస్.శ్రీనువాసరావు తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


బుచ్చిరాజుపేటలో మాట్లాడుతున్న తహసీల్దారు ఎర్రినాయుడు

బుచ్చిరాజు పేట/ ఉద్దంగి/చింతలవలస/కైలాం (మెంటాడ), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తహసీల్దారు ఆర్.వి.ఎర్రినాయుడు, మండల పత్యేకాధికారి ఆర్.వి.నాగరాణి, ఎంపీడీవో గంటా వెంకటరావు, ఉప ఎంపీపీలు చలుమూరి వెంకటరావులు అన్నారు. గురువారం మండలంలోని బుచ్చిరాజు పేట, ఉద్దంగి, చింతలవలస, కైలాం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పై గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో గ్రామస్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలైన సామాజిక భద్రతా పింఛన్లు, చంద్రన్న బీమా, రైతు రుణ ఉపశమనం, డ్వాక్రా మహిళలకు అందిస్తున్న చేయూత, ఎన్టీఆర్‌వైద్యసేవ, నిరంతర విద్యుత్తు వంటి పలు పథకాలపై వివరించారు. ఆయా గ్రామాల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, అంగన్ వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. జన్మభూమి-మాఊరులో భాగంగా ఆయా గ్రామాల్లో ఉచిత వైద్య, పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ, ముఖ్యమంత్రి సందేశాలను చదివి వినిపించారు. ఆయా గ్రామ సర్పంచులు గేదెల సత్యవతి, కె.సత్యవతి, సత్యమ్మ, శ్రీదేవిల అధ్యక్షతన గ్రామసభలు జరుగగా, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పద్దు అమలతో పాటు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

జయతి(మెంటాడ), న్యూస్‌టుడే: మండలంలోని జయతి గ్రామంలో జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల విద్యార్థుల గ్రామంలో ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లెంక నారాయణ రావు, చప్ప సన్యాసులు ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించుకుందాం, ఆరుబయట మలమూత్ర విసర్జన మానుకుందాం, స్వచ్ఛ భారత్ పాటిద్దాం - పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం, ప్రైవేటు పాఠశాల వద్దు - ప్రభుత్వ పాఠశాల ముద్దు అని పలు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల సహోపాధ్యాయులు పాల్గొన్నారు.

యర్రసామంతవలస(మక్కువ), న్యూస్‌టుడే: విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి అన్నారు. గురువారం మక్కువ మండలం యర్రసామంతవలస గ్రామంలోని ఏకలవ్య పాఠశాల ప్రారంభోత్సవానికి వచ్చారు. ముందుగా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భవనాన్ని ప్రారంభించి పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో మూడు ఏకలవ్య పాఠశాలలు మంజూరు కాగా నియోజకవర్గంలో పాచిపెంట, మక్కువ మండలాల్లో మంజూరైనట్లు తెలిపారు. సుమారు రూ.12 కోట్లతో నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం జరుగుతాయని అన్నారు. విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. అంతకుముందు విద్యార్థులతో ఏర్పాటు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డీడీ నారాయణుడు, సర్పంచి రత్నాల పార్వతి, జెడ్పీటీసీ సభ్యుడు సింగనాపురి తిరుపతి, వెంకటభైరిపురం సర్పంచి దాకేటి దేవకీపరమహంస, ప్రధానోపాధ్యాయులు టి.కృష్ణ, దాకేటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరించలేని గ్రామ సభలు ఎందుకు?

పద్మాపురం(పాచిపెంట), న్యూస్‌టుడే: ప్రజాసమస్యలు పరిష్కరించని జన్మభూమి మాఊరు గ్రామసభలు ఎందుకని ఎమ్మెల్యే పి.రాజన్నదొర ప్రశ్నించారు. మండలంలోని పద్మాపురంలో గురువారం సర్పంచి పి.వీరన్నాయుడు అధ్యక్షతన తహసీల్దారు ఎంపీకెఎస్.రవి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ నాలుగు విడతలుగా జన్మభూమి కార్యక్రమం నిర్వహించినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని ఆరోపించారు. ఆధార్ అనుసంధానంతో రాష్ట్రంలో 8 లక్షల రేషన్‌కార్డులు రద్దు అయ్యాయని ఆరోపించారు. వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో 36 లక్షల ఇళ్ల పూర్తైనట్లు తెలిపారు. మాలమామిడి, కొత్తూరు, పులిగంటివలస తదితర గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామస్థులు కోరినట్లు తెలుపుతూ ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని అధికారులకు ఆదేశించారు. అంతకు ముందు సర్పంచి పి.వీరన్నాయుడు మాట్లాడుతూ పద్మాపురం రెవెన్యూను ఇనామీ సమస్య దశాబ్దాలుగా వెంటాడుతుందని, రెవెన్యూ అధికారులు 1బి జారీ చేయకపోవడం పట్ల అధికారులను ప్రశ్నించారు. ఇదే విషయమై పలువురు రైతులు అధికారులను నిలదీశారు. ఇళ్ల బిల్లుల చెల్లింపులపై గృహనిర్మాణ శాఖ అధికారులను నిలదీశారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణకు నియమించిన నిర్వాహకుల గౌరవవేతనం చెల్లింపులపై ఆటవీశాఖ అధికారులను మహిళలు నిలదీశారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి దోలబాబ్జీ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఎస్.అప్పలనాయుడు, వైకాపా నాయకులు బిటి.ప్రసాద్ గ్రామస్థులు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.


కొయ్యానపేటలో ర్యాలీ చేస్తున్న ఎంపీడీవో తదితరులు

సమస్యలు పరిష్కరించేందుకు కృషి

కొయ్యానపేట, తోటవలస(మక్కువ), న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపీడీవో జి.రామారావు, తహసీల్దారు కె.వి.రామారావు అన్నారు. గురువారం మక్కువ మండలంలోని కొయ్యానపేట, తోటవలస గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు జి.జోగమ్మ, గాడి సత్యంనాయుడు అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లో స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో నిర్మించిన మరుగుదొడ్లు పరిశీలించి ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు వాడుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయా శాఖల అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలకు తెలిపారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో ఉమాభారతి, ఏపీవో కె.శ్రీనివాసరావు, ఉపతహసీల్దారు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.


ఉపాధి పథకం జాబ్‌కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజన్నదొర


సమావేశంలో మాట్లాడుతున్న సంధ్యారాణి



జన్మభూమి-మాఊరు సందర్భంగా జయతిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సాలూరులో వెంకటేశ్వర వైభవోత్సవాలు


వెంకటేశ్వరస్వామి వైభవోత్సవాలపై గోడపత్రిక ఆవిష్కరిస్తున్న పురపాలక సంఘ అధ్యక్షురాలు విజయకుమారి తదితరులు

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో వెంకటేశ్వరస్వామి వైభవోత్సవాలు ఫిబ్రవరి 18న నిర్వహిస్తున్నట్లుగా ఆలయ కమిటీ అధ్యక్షురాలు వాడాడ శోభారాణి తెలిపారు. గురువారం గోడపత్రికను పురపాలక సంఘ అధ్యక్షురాలు గొర్లె విజయకుమారి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. చిన జీయారు స్వామి వారి సూచన మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుమలలో వెంకటేశ్వరస్వామికి నిత్యం నిర్వహించే సేవలన్నీ ఈ వైభవోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. వార్డుకౌన్సిలర్లు వంగపండు అప్పలనాయుడు, అల్లు అప్పయమ్మ, పెదకోమటిపేట రామాలయకమిటీ ప్రతినిధులు వుల్లి రాజేష్, బలబద్రుని శ్రీనివాసరావు, జన్మభూమి కమిటీ ప్రతినిధులు నిమ్మాది తిరుపతిరావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు

గ్యాస్ సమాచారం

మెంటాడ, న్యూస్‌టుడే: మెంటాడ గ్రామస్థులకు మెంటాడ లక్ష్మీనారాయణ హెచ్‌పీ గ్యాస్ గ్రామీణ వితరక్ ద్వారా సోమవారం గ్యాస్ సిలెండర్లు సరఫరా చేస్తారు. ఈ గ్యాస్ ఏజెన్సీ నుంచి ఏదైనా సమాచారం, గ్యాస్ బుకింగ్ తదితర విషయాలకు ఫోన్ నంబర్ల 08965 286866, 7286916108ను సంప్రదించగలరు. ఈ నెల రెండు నుంచి నాలుగు వరకూ గ్యాస్ కోసం ఆన్‌లైన్లో పేర్లు నమోదు చేసుకున్న మండలంలోని పిట్టాడ, ఆగూరు, చింతలవలస, జి.టి.పేట, గుర్ల, వాణిజ, పణుకువానివలస, జగన్నాథపురం, రావివలస, కొత్తపిట్టాడ, వంకసోమిద, ఆంద్ర, లోతుగెడ్డ తదితర గ్రామాల వారికి గజపతినగరం శ్రీ శ్రీనివాసా గ్యాస్ ఏజెన్సీ ద్వారా శుక్రవారం గ్యాస్ సిలెండర్లు సరఫరా చేస్తారు.

నియోజకవర్గానికి రెండు ఏకలవ్య పాఠశాలలు మంజూరు గర్వకారణం

ఎమ్మెల్సీ సంధ్యారాణి

సరాయివలస(పాచిపెంట), న్యూస్‌టుడే: సాలూరు నియోజకవర్గంలో పాచిపెంట మండలంలోని సరాయివలస, మక్కువ మండలం అనసభద్రలో రెండు ఏకలవ్య పాఠశాలలు మంజూరు కావడం నియోజకవర్గానికి గర్వకారణమని ఎమ్మెల్సీ జి.సంధ్యారాణి అన్నారు. మండలంలోని సరాయివలసలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కేటాయించిన గిరిజన బాలికల ఏకలవ్య పాఠశాల బ్లాక్‌ను గురువారం ఎమ్మెల్యే పి.రాజన్నదొరతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ డీడీ వి.నారాయణుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ త్వరలో గురివినాయుడుపేట గ్రామ సమీపంలో 15 ఎకరాల్లో బాలికల ఏకలవ్య పాఠశాల నిర్వహణకు రూ.12 కోట్లతో భవన నిర్మాణ సముదాయం నిర్మించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పది ఏకలవ్య పాఠశాలలు మంజూరయ్యాయని తెలిపారు. కురుపాం ఏకలవ్య పాఠశాల మంజూరైనట్లు తెలిపారు. ఇక్కడ ప్రారంభించిన పాఠశాల నిర్వహణకు ఈ ఏడాది రూ.25 లక్షలు విడుదలైనట్లు తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే పి.రాజన్నదొర మాట్లాడుతూ 2014లో అప్పటి కేంద్రమంత్రి కిశోర్ దేవ్ ఏకలవ్య పాఠశాలల మంజూరుకు కృషి చేసినట్లు గుర్తు చేశారు. వచ్చే ఏడాదిలో వీటిల్లో 70 శాతం ఎస్టీ, 20శాతం ఎస్సీ, పది శాతం బీసీ లకు సీట్లు కేటాయించే విధంగా ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించారు. గిరిజన బాలికలు విద్యపై ఆసక్తి పెంపొందించుకుని చక్కగా చదువుకోవాలని కోరారు. అంతకు ముందు నియోజవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ఆర్పీ.భంజ్‌దేవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో ఈ పాఠశాలలు మంజూరైనట్లు తెలిపారు. గిరిజన విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. సరాయివలస, మామిడిపల్లి, కొత్తవలస, ఒలిపిరి, కురుకూటి తదితర ఆశ్రమ పాఠశాలలకు చెందిన 67 బాలికలను వీటిల్లో ప్రస్తుతం చేర్పించినట్లు డీడీ నారాయణుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీడబ్ల్యూ బి.విద్యారాణి, సర్పంచి చింత సీతయ్య, తెదేపా మండల అధ్యక్షుడు పి.ప్రసాద్‌బాబు, వైకాపా మండల అధ్యక్షుడు జి.ముత్యాలు నాయుడు, ఇరుపార్టీల నాయకులు, ఎస్‌వి సన్యాసినాయుడు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు త్రినాథరావు, మెట్రిన్ పి.జోజమ్మ పాల్గొన్నారు.


ఏకలవ్యపాఠశాలకు కేటాయించిన బ్లాక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ సంధ్యారాణి, ఎమ్మెల్యే రాజన్నదొర, భంజ్‌దేవ్

విజయనగరం

తెరపై ఈనాడు

● ఎన్సీఎస్: మెంటల్ మదిలో, ● శ్రీకృష్ణ: జ్యూమంజి వెల్కమ్ టు ద జంగిల్, ● లీలామహల్: మిడిల్ క్లాస్ అబ్బాయి, ● హిమగిరి: ఒక్క క్షణం, ● సప్తగిరి: 2 కంట్రీస్, ● న్యూపూర్ణ: హలో!, ● ఆదిత్య: జవాన్.

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

పురపాలికలో 62 శాతం సామాజిక పింఛన్ల పంపిణీ

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో గురువారం నాటికి 62 శాతం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం పూర్తయిందని టీపీ ఆర్వో ఎన్.సరోజని తెలిపారు. ప్రతీ నెల 5వ తేది వరకు ఇవ్వాల్సి ఉండగా, తేదిని 10 వరకు పొడిగిస్తున్నారని తెలిపారు. పట్టణ పరిధిలో ఆన్‌లైన్ సమస్యలు లేవని పేర్కొన్నారు.

గ్యాస్ సమాచారం

● సాయిగ్యాస్, ఎన్.వి.ఆర్ గ్యాస్, ఎన్.సి.ఎస్ గ్యాస్, సీతారాం గ్యాస్, శ్రీరామ మారుతీ గ్యాస్ ఏజెన్సీల్లో 04వ తేదీలో బుకింగ్ చేసిన వారికి శుక్రవారం సరఫరా చేస్తారు. ● బిల్లుపై ఉన్న ధరకు అధికంగా చెల్లించరాదని గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు వినియోగదారులకు సూచిస్తున్నారు. ● ఇంటికి వినియోగించే గ్యాస్ సిలిండర్ ధర రూ.740.50, కమర్షియల్ సిలిండర్ ధర రూ.1308.50లు.

– న్యూస్‌టుడే, విజయనగరం ఉడాకాలనీ

కూరగాయల ధరలు

గురువారం కూరగాయల వివరాలు (కిలో రూ.లలో).

● వంకాయలు: (రవివంగ): 25, ● వంకాయలు: (తెల్లవి): 25, ● టమోటా: (దేశవాళి): 11, ● బెండ: 36, ● కాకర: 26, ● బీర: 38, ● క్యాబేజీ: 20, ● పొడవుచిక్కుడు: 30, ● క్యారెట్: 35, ● దొండ: 26, ● బీట్‌రూట్: 30, ● ఉల్లి: 41, ● బంగాళదుంపలు: 8, ● అల్లం: 35, ● పచ్చిమిర్చి: 38, ● వెల్లుల్లి: 36, ● గోరుచిక్కుడు: 22, ● క్యాప్సికమ్: 40, ● పొటల్స్: 50..

– న్యూస్‌టుడే, విజయనగరం ఉడాకాలనీ

పైడితల్లి దర్శనం

● ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ ● 5.45 గంటలకు శాశ్వత నిత్య పూజలు ● ఉదయం 6 గంటలకు విశిష్ట కుంకుమార్చన పూజలు ● 7 గంటల నుంచి అంతరాలయ దర్శనం, గోత్రనామార్చన సేవలు ● ఉదయం 8 గంటల నుంచి శ్రీచక్రపూజలు ● ఉదయం నుంచి రాత్రి వరకు(వనంగుడిలో) అద్దాల మండపం దర్శనం ● ప్రతి రోజూ రాత్రి 7 గంటలకు పంచ హారతులు.

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

బస్సుల వేళలు

● హైదరాబాద్ - 16.15, ● విజయవాడ - 6.15, 7.15, 8.30, 9.00, 10.15, 11.15, 17.00, 18.00, 19.15, 19.50, 20.45, 22.00, 24.00. ● రాజమండ్రి - 11.50, ● రామచంద్రాపురం - 12.30 ● జైపూర్ - 6.45, 8.30, 2.30 ● నవరంగపూర్ - 5.00, 6.00 ● ఇంద్రావతి - 10.15, 21.30 ● సునాబెడ - 7.45 ● రాయగడ - 9.00, 16.45 ● బైలడిల్లా - 19.00 ● గుణుపూర్ - ఉదయం 5.30 ● భీమవరం (వయా పాలకొల్లు) - రాత్రి 7.00.

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

చంద్రబాబు పాలనలోనే గ్రామాల అభివృద్ధి


పశుగ్రాసం అందిస్తున్న ఎమ్మెల్యే గీత

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలంతా సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే మీసాల గీత తెలిపారు. గురువారం విజయనగరం మండలం ద్వారపూడిలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వం నిరంతరం పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. గ్రామసభల్లో వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పశుగ్రాస క్షేత్రాల పథకంలో భాగంగా కిలో గడ్డిని రూ.1కు ఆమె అందించారు. ఎంపీడీఓ ఎమ్.శ్రీరామ్మూర్తి, ఎంపీపీ కెంగువ ధనలక్ష్మి, సర్పంచ్ వెన్ని శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు తుంపిల్లి రమణ, మండల తెదేపా అధ్యక్షుడు బొద్దల నర్సింగరావు, స్థానిక నాయకులు ఆల్తినరిసింహులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పురపాలక సంఘ అధ్యక్షుడు ప్రసాదుల రామకృష్ణ అన్నారు. గురువారం 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆయన 14, 25, 6, 26 వ వార్డుల్లో నిర్వహించిన సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పారిశుద్ధ్యంపైన ప్రజలు దృష్టిసారించాలని కోరారు. ఇంటింటా చెత్త సేకరణకు సహకరించాలన్నారు. పేదలకు రూ.200లకే తాగునీటి కుళాయిలను మంజూరు చేస్తున్నామని, ఇలా 15 వేలు మంజూరు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బీసీ రుణాలు లబ్ధిదారులకు అందజేశారు. చంద్రన్నబీమా బాండ్లు పంపిణీ చేశారు. రేషన్ కార్డులను అందజేశారు. వార్డు కౌన్సిలర్లు సుంకరి విజయలక్ష్మి, గంటా చినతల్లి, రౌతు పద్మ, బొబ్బాది త్రినాధరావు, గాడు అప్పారావు జన్మభూమి కమిటీ సభ్యులు కరణం విజయకుమారి, పడగల రాము తదితరులు పాల్గొన్నారు.

నేడు వార్డు సభలు..

జన్మభూమి-మా ఊరు వార్డు సభలు శుక్రవారం ఉదయం 10 గంట నుంచి మధ్యాహ్నం 12.30 వరకు 7, 17, 27, 37, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు 8, 8, 28, 38 వార్డుల్లో జరగనున్నాయి.

సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారుల నిలదీత

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని 5వ వార్డు బూడివీధి రామమందిరం వద్ద గురువారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం కౌన్సిలరు పనస భీమారావు ఆధ్వర్యంలో బృంద నాయకుడు డీఈఈ మత్స్యరాజు అధ్యక్షతన వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులను నిలదీశారు. స్థానిక కాంగ్రెస్, వైకాపా, భాజపా నాయకులు వినతి పత్రం అందించారు. స్థానిక 35వ వార్డు అమ్మాలమ్మ మఠంలో జరిగిన కార్యక్రమంలో పుర ఉపాధ్యక్షులు కనకల మురళీమోహన్, కమిషనరు వి.రవీంద్ర పాల్గొన్నారు. బృంద నాయకుడు హరిదాసు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. రేషన్ కార్డులు మంజూరు చేయాలని పలువురు కోరారు. 25వ వార్డులో బృంద లీడరు కె.కనకమహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహిళా ప్రాంగణం రహదారి, పైపులైను, పింఛన్లు రేషన్ కార్డుల కోసం అడిగారు. 6వ వార్డులో జరిగిన కార్యక్రమంలో ఇళ్ల కోసం, రేషన్ ఇవ్వాలని కోరారు.



జన్మభూమి- మా ఊరు ప్రతిజ్ఞ చేస్తున్న ఛైర్మన్, కౌన్సిలరు అధికారులు


5వ వార్డు కార్యక్రమంలో సమస్యలపై కౌన్సిలరు, అధికారులను అడుగుతున్న స్థానికులు

సంక్షేమ పథకాలపై అవగాహన అవసరం: ఆర్డీఓ

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలందరూ అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ వెంకటమురళి చెప్పారు. గురువారం సాయంత్రం విజయనగరం మండలం గుంకలాం జన్మభూమి మా ఊరు గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు అధికారులు ఉన్నారని, సమస్యలను వారి దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను అందించారు. తహసీల్దార్ తాడ్డి గోవింద్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో జడ్పీటీసీ సభ్యుడు తుంపిల్లిరమణ, ఎంపీడీఓ ఎమ్.శ్రీరామ్మూర్తి, సర్పంచి రమణమ్మ, కెంగువ శ్రీను తదితరులు పాల్గొన్నారు.


పాసు పుస్తకాలను అందిస్తున్న ఆర్డీఓ మురళి

ఓడీఎఫ్‌పై డిగ్రీ విద్యార్థుల చైతన్యర్యాలీ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలో అయ్యన్నపేట ఎస్.కె.డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ, జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో విద్యార్థులు ఆరుబయట మలవిసర్జన మానుకోవాలని అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అయ్యన్నపేట కూడలి నుంచి ఉద్యోగుల కాలనీ వరకు ర్యాలీ సాగింది. ఇంటింటికీ వెళ్లి మరుగుదొడ్ల ఆవశ్యకతను వివరించారు. మరుగుదొడ్లు లేనివారి వివరాలను సేకరించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు ఎస్.అప్పలనాయుడు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ అధికారులు వి.సన్యాసినాయుడు, జి.అప్పారావు పాల్గొన్నారు.



ఓడీఎఫ్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

అంధుల జీవితాల్లో వెలుగులు నింపారు


అంధ బాలలకు కేకు తినిపిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ ఆశాజ్యోతి

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: అంధులకు ప్రత్యేకమైన లిపిని రూపొందించడం ద్వారా లూయిస్ బ్రెయిలీ అంధుల జీవితాల్లో వెలుగును ప్రసాదించారని ద్వారకామయి అంధుల పాఠశాల వ్యవస్థాపకులు మాచేపల్లి ఆశాజ్యోతి పేర్కొన్నారు. బ్రెయిలీ జన్మదినోత్సవం గురువారం పట్టణంలోని కుసుమ హరనాధ క్షేత్రంలోని అంధ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేకు కోసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు మాచేపల్లి రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సేవాభావాన్ని అలవర్చుకోవాలి



పండ్లు పంపిణీ చేస్తున్న ఎల్ఐసీ ఉద్యోగులు

విజయనగరం గంటస్తంభం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని జీవితబీమా సంస్థ విజయనగరం బ్రాంచి మేనేజర్ జి.సాయిప్రసాద్ కోరారు. ఎల్ఐసీ క్లాస్-1 ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పేర్ల సత్తయ్యశెట్టి చెవిటి, మూగ పాఠశాల విద్యార్థులకు గురువారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పట్ల సేవాతత్పరత కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జీవితబీమా సంస్థ ఉద్యోగులు చిట్టిబాబు, భాస్కరరావు, అచ్యుతవల్లి, సిద్ధార్థ పాల్గొన్నారు.


దస్త్రాలను పరిశీలిస్తున్న న్యాయమూర్తి శ్రీహరి

బాధిత మహిళల్లో మనోధైర్యాన్ని నింపాలి

విజయనగరం గంటస్తంభం, న్యూస్‌టుడే: సహాయం కోసం కేంద్రానికి వచ్చిన, కష్టాల్లో ఉన్న బాధిత మహిళలు, బాలికల్లో మనోధైర్యాన్ని నింపాలని డీఎల్ఎస్ఏ జడ్జి ఎం.శ్రీహరి సూచించారు. జిల్లా కేంద్రాస్పత్రిలో ఉన్న వన్ స్టాప్(సఖి) కేంద్రాన్ని ఆయన గురువారం సందర్శించారు. కేంద్రంలోని దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేసుల వివరాలను సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సాయివిజయలక్ష్మి ఆయనకు వివరించారు. అనంతరం శ్రీహరి మాట్లాడుతూ ఇక్కడికి వస్తే అన్ని విధాలా న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్ని బాధితుల్లో కల్పించాలని సూచించారు. సఖి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఆయన వెంట కేంద్రాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సీతారామరాజు, ఓఎస్‌సీ సిబ్బంది ఉన్నారు.

విజయనగరం

సంస్కృత కళాశాలలో స్వచ్ఛభారత్

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: మహారాజ ప్రభుత్వ సంస్కృత కళాశాలలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేశారు. పనికిరాని మొక్కలు తొలగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పెన్నేటి స్వప్నహైందవి, పట్టణానికి చెందిన సత్తి అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి



ఎరుకులపేటలో అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జన ఆరోగ్యానికి హానికరమని, ఆత్మగౌరవ నిలయాల నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని పట్టణంలో గాజులరేగ నారాయణ పాఠశాల విద్యార్థులు పిలుపునిచ్చారు. గురువారం పాఠశాలలో ఆత్మగౌరవ నిలయాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఓడీఎఫ్ జిల్లాగా మార్చేందుకు తోడ్పడతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు మొయిద నారాయణ రావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలో తోటపాలెం గాయత్రి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు మరుగుదొడ్ల వాడకంపై అవగాహన కల్పించారు. తోటపాలెం నుంచి ఎత్తువంతెన వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల సంచాలకులు అల్లు ఆది నారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని మహారాజా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ -1,2 ప్రోగ్రామింగ్ అధికారిణి శాంతిప్రియ తెలిపారు. పట్టణంలో ఎరుకులపేట, జొన్నగుడ్డి ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రెండోరోజు వయోజన విద్య అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికి వెళ్లి చదువు ఆవశ్యకతను వివరించారు. సంతకాలు నేర్పించారు. కార్యక్రమంలో పీఓ పి.ఉదయకుమారి, కౌన్సిలరు మీనాకుమారి, వలంటీర్లు పాల్గొన్నారు. అదే ప్రాంతంలో రెల్లివీధిలో మహారాజా డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్-3 పీఓ సీతారత్నం ఆధ్వర్యంలో ఓడీఎఫ్‌పై అవగాహన కల్పించారు. స్వచ్ఛభారత్ ప్రాముఖ్యతను వివరించారు. మహారాజా స్వయంప్రతిపత్తి కళాశాలకు ఎన్ఎస్ఎస్ యూనిట్-3 ఆధ్వర్యంలో ధర్మపురిలో ఓడీఎఫ్‌పై అవగాహన శిబిరం నిర్వహించారు. పీఓ విజయభారతి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వలంటీర్లు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల వినియోగంపై ప్రచారం

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: పట్టణంలో 39వ వార్డు శాంతినగర్ ప్రభుత్వ ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం మరుగుదొడ్ల వినియోగంపై నగరంలో విస్తృత ప్రచారం చేశారు. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయిని విజయ తెలిపారు. పాఠశాలకు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నాని, అధికారులు స్పందించాలని కోరారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

పరిసరాలు మెరుగ్గా ఉంటేనే ఆరోగ్యం

విజయనగరం కోట, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత ప్రక్రియ ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని మహారాజ కళాశాల సహాయ ప్రిన్సిపల్ పి.ఎ.ఎన్. రాజు అభిప్రాయపడ్డారు. గురువారం విజయనగరం మండలం పినవేమలి గ్రామంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వమే మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు ఇస్తున్నందున వినియోగించుకోవాలని సూచించారు. సర్పంచి సైలాడ రాధికారాణి, ఎన్ఎస్ఎస్ అధికారి పి.నూకరాజు, తెదేపా నాయకుడు సైలాడ గోవింద్, పంచాయతీ కార్యదర్శి కె. భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

22వ వార్డులో అవగాహన ర్యాలీ

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని 22వ వార్డులో గురువారం మధ్యాహ్నం విద్యార్థులతో మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కౌన్సిలరు కరణం విజయకుమారి, ఉపాధ్యాయులు, తెదేపా వార్డు నాయకులు కండువా ప్రకాశరావు, రేవళ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న తోటపాలెం గాయత్రి కళాశాల విద్యార్థులు



మరుగుదొడ్ల వినియోగంపై ప్రచారం చేస్తున్న ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు



తోటపాలెంలో మరుగుదొడ్లపై విద్యార్థుల ర్యాలీ

ప్రమాద బాధితునికి ఆర్థికసాయం



కుటుంబ సభ్యులకు నగదును అందిస్తున్న ప్రధానాచార్యులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ కళాశాల ఉద్యోగి దాసరి మధుకు ఎం.ఎస్.ఎన్. జూనియర్ కళాశాల యాజమాన్యం రూ. 30 వేల ఆర్థికసాయం అందజేసింది. యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తమవంతుగా సేకరించిన మొత్తాన్ని గురువారం మధు కుటుంబసభ్యులకు కళాశాల ప్రధానాచార్యులు ఎన్.వి.డి.ప్రసాద్ అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ అప్పలనాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పిల్లల్లో నైతిక విలువలు పెంపొందాలి

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించాలని మహారాజ ప్రభుత్వ సంస్కృత కళాశాల అధ్యక్షులు డాక్టర్ పి.స్వప్నహైందవి తెలిపారు. గురువారం కళాజగతి సంస్థ నిర్వహించిన సమావేశంలో ఆమె ఈనెల 7న జరిగే భగవద్గీత పఠన పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెడత్రోవపడుతున్న సమాజాన్ని సన్మార్గంలో పెట్టాలంటే పిల్లల్లో భగవద్గీత, రామాయణ, మహా భారతాల్లోని నీతిని వివరించాలని అవసరం ఉందన్నారు. సమావేశంలో సంస్థ ప్రతినిధులు సూర్యలక్ష్మి, పేర్ల కుమార్, అచ్చిరెడ్డి, ఇమంది నర్సింగరావు, బసవమూర్తి, సిహెచ్ త్రినాధరావు, ప్రసాద్, సంతోష్, దీప్తి, మంజుల, సునీత పట్నాయిక్ తదితరులు పాల్గొన్నారు.

‘ప్రభుత్వాల తీరు బాధాకరం’

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: కులాల మధ్య ఘర్షణలు సృష్టించి, హింసాత్మక ఘటనలు రెచ్చగొట్టేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించడం బాధాకరమని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గోక రమేష్‌బాబు తెలిపారు. గురువారం విజయనగరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆర్ఎస్ఎస్, భాజపాల పాసిస్టు దృష్టికి మహారాష్ట్రలోని ఘటనలే నిదర్శనమని ఆరోపించారు. కారేగావ్ దళితులపై దాడి చేసి మృతికి కారణమైన అగ్రకుల మనువాదులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

స్వచ్ఛతలో మంచి ర్యాంకు సాధించాలి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్-2018 సర్వేలో పురపాలక సంఘం మంచి ర్యాంకును సాధించాలని పురపాలక సంఘ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అభిలషించారు. గురువారం కోట కూడలి వద్ద స్వచ్ఛతపై చర్చాగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో పురపాలక సంఘం భారతదేశంలో 126వ ర్యాంకు, రాష్ట్రంలో 20వ ర్యాంకులో గతేడాది నిలిచిందన్నారు. కౌన్సిలర్లు మైలపల్లి పైడిరాజు, కోండ్రు శ్రీనివాసరావు, కమిషనరు వి.రవీంధ్ర, ప్రజారోగ్య అధికారి శివ కుమార్, డీఈఈవంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మలుపులు తిరుగుతున్న టెండర్ల ప్రక్రియ



ఇలాంటి గతుకుల దారుల్లో రహదారులు వేయాల్సి ఉంది..

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో అభివృద్ధి పనులు వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నా కొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయి. ఇప్పటికే పనుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటుందనే విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు టెండర్ల పిలుపుతో కొత్త కథ మొదలైంది. ఇటీవల పట్టణంలో పురపాలక సంఘ అధ్యక్షులు ప్రసాదుల రామకృష్ణ వార్డు పర్యటనల సందర్భంగా స్థానిక ప్రజలు, కౌన్సిలర్లు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వాటికి అంచనాలు తయారు చేసి టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో రూ.11.10 కోట్ల విలువైన 139 పనులకు ప్యాకేజీ రూపంలో టెండర్లు పిలిచారు. పరిపాలనా ఆమోదం ఏ మేరకు తీసుకుంటే అలాగే పనులకు టెండర్లు పిలవాలనే నిబంధన ఉందని వాటిని అధికారులు రద్దు చేశారు. ఆయా అభివృద్ధి పనులకు మూడు విడతలుగా టెండర్లు పిలిచి తొలి విడత గడువు పూర్తయినా టెండర్లు పడినప్పటికీ రద్దు చేశారు. తదుపరి పనుల వారీగా టెండర్లు పిలిచారు. ఇలా చేస్తే ఎక్కువ మంది గుత్తేదారులు టెండరు ప్రక్రియలో పాల్గొంటారని, పనులు వేగవంతమవుతాయని అధికారుల భావన. గత నెల 18న తొలి విడత రూ.290.71 లక్షల విలువైన 36 పనులకు టెండర్లు పిలిచారు. రూ.1.50 కోట్ల విలువైన పనులకు 19 టెండర్లు పడ్డాయి. మూడు టెండర్లు అర్హతలు లేక రద్దు చేశారు. 14 పనులకు టెండర్లు పడలేదు. ఇలా తొలి విడత టెండర్లు పడని 17 పనులకు తిరిగి రెండోసారి పిలవాల్సి ఉంది. ఇందులో స్థానిక గుత్తేదారులు ఎవరూ టెండర్లు వేయలేదని సమాచారం. రెండో విడత రూ.371.4 లక్షల విలువ చేసే 53 పనులకు టెండర్లు పిలిచారు. వాటిని గత నెల 27న తెరిచారు. వాటిలో 46 పనులకు టెండర్లు వేశారు. ఏడింటికి రాలేదు. ఇలా రూ.3.20 కోట్ల విలువైన పనులకు టెండర్లు పడ్డాయి. ఈసారి కూడా స్థానిక గుత్తేదారులు టెండర్లు వేయలేదు. మూడో విడతలో రూ.447.54 లక్షల విలువ చేసే 50 పనులకు టెండర్లు పిలిచారు. వీటిని గురువారం తెరించారు. పది పనులకు మాత్రమే టెండర్లు వచ్చాయి.

ఇదీ గుత్తేదారుల వాదన..

ప్యాకేజీ రూపంలో కాకుండా పనుల వారీగా పిలిచిన టెండర్ల ప్రక్రియలో గుత్తేదారులు పాల్గొనక పోవడానికి అనేక కారణాలు చెబుతున్నారు. ఇసుక లభ్యం కావడం లేదని గుత్తేదారులు అంటున్నారు. పురపాలక సంఘం ఇసుక ధర క్యూబిక్ మీటరుకు రూ.600 ఇస్తుంటే, ట్రాక్టర్ ఇసుక రూ.3 వేలకు తక్కువ గాకుండా బహిరంగ మార్కెట్‌లో దొరుకుతుందని పేర్కొంటున్నారు. పనులకు సంబంధించిన క్యూబిక్ మీటరుకు ఎం30 డిజైన్‌కు పురపాలక సంఘంలో రూ.5,435, రూ.5,130 ఇస్తుంటే ఇతర శాఖలు ఇదే పనికి రూ.6వేలు ఇస్తున్నారని దీని వల్ల నష్టం వస్తుందంటున్నారు. అభివృద్ధి పనుల బిల్లులకు పర్సెంటేజీ శాతం పెంచేశారనే ఆరోపణ మరొకటి చేస్తున్నారు. స్థానిక గుత్తేదారులకు సమస్యలు తెలుసుకాబట్టి పనులను ఏదోలా పూర్తి చేసే పరిస్థితి ఉంటుందనే వాదన వినిపిస్తున్నారు. ఇంకా పనులు జరగక ముందే పర్సంటేజీల కోసం ఆరోపణలు అర్థరహితమని అధికారుల నుంచి వినిపిస్తోంది. ముందుగా మిగిలిపోయిన పనులకు రెండో పర్యాయం టెండర్లు పిలుస్తామని అధికారులు అంటున్నారు.

నిబంధనల ప్రకారమే పిలిచాం

ఇటీవల పురపాలక సాధారణ నిధులు రూ.11.10 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిబంధనల ప్రకారం ఈ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో టెండర్లు పిలిచాం. గతంలో ప్యాకేజీ విధానంలో పిలిచిన టెండర్లు రద్దు చేశాం. కొన్నింటికి టెండర్లు పడలేదు. రెండో పర్యాయం పిలుస్తాం. ఇంకా పనులు ప్రారంభం కాకుండానే పర్సంటేజీలు అడుగుతున్నారని అనడం సరికాదు. గుత్తేదారులకు ఏవైనా సమస్యలు ఉంటే యంత్రాంగానికి తెలియజేయాలి. అభివృద్ధి పనులను వేగవంతం చేస్తాం.

– రాజేంద్ర కృష్ణ, మున్సిపల్ ఇంజినీరు